ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
28-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 178, పేజీలు : 10+4 వెల : 6.50

ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక 2లో

సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ

# పొంగుతున్న వాగులు, నదులు



అయితవరం వద్ద జాతీయరహదారిపై వరద ప్రవాహం

## జనజీవనం అస్తవ్యస్తం

ఇంద్రకీలాద్రి వద్ద రోడ్డుపైకి జారిపడ్డ కొండచరియలు

దారులన్నీ యేరులే

నందిగామ 65వ జాతీయ రహదారిపైకి పొంగి ప్రవహిస్తున్న మున్నేరు, స్తంభించిన రవాణా

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తునే ఉన్నాయి.పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, నదులుపొంగి ప్రవహిస్తున్నాయి.వరద నీరు రోడ్లపై వచ్చి చేరడంతో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రాక పోకలు నిలిచిపోయాయి.వరి నారు మళ్లు నీటి మునిగాయి,లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు భారీగా చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు ఇళ్ళలోకి చేరింది.కొన్ని చోట్లు చెట్లు నెలకులాయి.ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ప్రభుత్వం వర్షప్రభావం తీవ్రంగా ఉన్న జిల్లాల్లో పాఠశాలలకు,కళాశాలకు గురు, శుక్రవారాలు సెలవులు ప్రకటించారు. రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం అధికంగా ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆ శాఖ తెలిపినట్లు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అల్లూరు సీతారామరాజు, పశ్చిమ గోదావరి తీర ప్రాంత పశ్చిమ గోదావరి,బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.తూర్పుగోదావరి,కాకినాడ,అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అనకాపల్లి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి. వైఎస్సార్ కడప జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి.ఇదే సందర్భంలో గంటలకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎగువ పశ్చిమగోదావరి జిల్లా రేపు కుడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

దక్షిణ ఒడిశా- ఉత్తరాంధ్రను అనుకుని స్థిరంగా తీవ్ర అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. నెమ్మదిగా కదులుతున్నందన రోజంతా భారీ వర్షాలకు అవకాశం ఉంది. ఈ సమయంలో తీరం వెంబడి గాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ శాఖ వివరించింది. సముద్రం అల్లకల్లోల స్థితిలో ఉంటుందని వాతావరణ శాఖ వివరించింది.భారీ వాన విజయవాడ నగరాన్ని ముంచేత్తింది. దాదాపుగా నగరంలోని అన్ని ప్రధాన దారులన్ని వాననీటితో జలమయంగా మారాయి.వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. విశాఖ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, రాజమహేంద్రవరం, భీమవరం, మచిలీపట్టణం తదితర నగరాలపై వాన ప్రభావం కన్పించింది.వాన ప్రభావంతో రాష్ట్ర మంతటా జనజీవనం స్థంభించిందనే చెప్పాలి.రోజు వారి కూలీలు, సామాన్య వ్యాపారులు వానలు కారణంగా ఉపాధి దెబ్బతిని ఇబ్బంది పడ్డారు. వానలు వలన లోతట్టు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎక్కడిక్కడ అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇక రాష్ట్రంలో వర్షాల ప్రభావం ≫2



ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మకు భారీ వరద

# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

● విద్యాదీవెన కింద 357 మంది విద్యార్థులకు రూ. 45.53 కోట్లు ● బటన్ నొక్కి జమ చేసిన సిఎం జగన్ ● ప్రపంచంలోని 50 ప్రముఖ వర్సిటీల్లో పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం



కంప్యూటర్ బటన్‌నొక్కి లబ్దిదారుల ఖాతాలకు నిధులను జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకునిరావడంద్వారా పేదవర్గాలకు చెందిన విద్యార్థులను ఉన్నత స్థాయి వ్యక్తులుగా,నాయకులుగా తీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. సామాన్య, మధ్యతరగతివర్గాలకు చెందినవిద్యార్థులకు ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యాలయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 357 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో రూ.45.53కోట్లు జమ చేసారు.దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి కుడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ,ఆ స్థోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్ని రకాలుగా తోడ్పాటు నిస్తుందన్నారు.వారికి ఒక భరోసా ఇస్తుందన్నారు.విదేశాల్లో ఉన్నత విద్య కోసం అటువంటి మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 367 మంది పిల్లలకు ఫీజులు కింద రూ.45.53 కోట్లు ఇవాళ పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. ఈ పథకాన్ని అత్యంతపారదర్శకంగా ఎక్కడా వివక్ష,లంచాలకుతావులేకుండా అమలు చేస్తున్నామన్నారు. ఒక్కరికైనా క్యూఎస్‌లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలిచిన టాప్-50 విద్యాసంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చునన్నారు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా, అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు ఎస్టీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు రూ.1.25 కోట్లు వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నామన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు, వారి విమాన చార్జీలు,వీసా చార్జీలు దగ్గర నుంచి మొదలు పెట్టి ప్రతి అడుగులోను వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నామన్నారు.చికాగో విశ్వవిద్యాలయం బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబిఏ రూ.1.32 ≫2

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం




జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్‌కు స్వాగతం చెబుతున్న సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,జులై27,ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ఆయనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మా నియమించారు. ఆయన విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేస్తారు. ఆయనతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఈకార్యక్రమానికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవు ≫2




# రియాల్టీ షో 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

**విజయవాడ, జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** స్టార్ మా టీవీ రియాల్టీ బిగ్‌బాస్‌కు హైకోర్టు షాకిచ్చింది. ఈ షో విషయంలో చాలా ఘాటైన వ్యాఖ్యలు చేసింది.ఈ రియాల్టీ షోకి ప్రసారం చేసే ముందు సెన్సార్‌షిప్ చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది.ఎందుకు ఈ ప్రసారాన్ని ముందు సెన్సార్ షిప్ చేయకపోతే ఎలాగని ప్రశ్నించింది.బిగ్‌బాస్ షో ప్రసారం అయ్యాక దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలయ్యే పిటిషన్లు పరిశీలించడం 'పోస్టుమార్టం' వంటిందని తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బిగ్‌బాస్ షో అశ్లీలతను ప్రోత్సహించేదిగా ఉందంటూ తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.పిటిషనర్ తరపున న్యాయవాది గండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు. సెన్సార్ లేకుండా షోను ప్రసారం చేస్తున్నారని కోర్టు దృష్టిని తీసుకుని వెళ్లారు.ఇటువంటి కార్యక్రమాలను రాత్రి 11గంట నుంచి తెల్లవారు జాము 5లోపు ప్రసారం చేయాలన్నారు. ఎండేమోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపున సీనియర్ న్యాయవాది ≫2



# పడకేసిన ప్రాజెక్టులు

**కోసాంధ్రలో టిడిపి హయాంలో ప్రాజెక్టులపై రూ.21,442 కోట్లు**

**నాలుగేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ,4,375 కోట్లే!**

**మీడియా సమావేశంలో చంద్రబాబునాయుడు**

**అమరావతి, జులై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి రంగానికి సిఎం జగన్ తీరని ద్రోహం చేశారని, అసమర్థ సిఎం కారణంగా సాగునీటి ప్రాజెక్టులు అన్నీ అటకెక్కాయని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శించారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి,.. ఇటు గోదావరి, కృష్ణా, పెన్నా నదులతోపాటు మొత్తం రాష్ట్రంలోని 69 నదులలను అనుసంధానం చేస్తే. ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. కోస్తాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాలో సమావేశంలో మాట్లాడారు.. ఉత్తరాంధ్రలోని నదుల అనుసంధాన ప్రక్రియే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అని చెప్పారు. వంశధార, నాగావళి కింద చంపావతి, గోస్తా, శారద, వరాహా, తాండవ, ఏలేరు వంటి అనేక ఉపనదులు ఉన్నాయని, వీటన్నింటిని అనుసంధానానికి టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు వేసిందన్నారు.

వంశధారనుంచి హీరమండలం అక్కడినుంచి నాగావళిని అనుసంధానించటం ఎక్కటైతే, వంశధార నుంచి నేరుగా వరద కాలువల ద్వారా మహేంద్ర తనయ, బాహుదా నదిని కలపటం, ఉత్తరాంధ్ర లోని అన్నినదుల అనుంసంధాన ప్రక్రియే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అన్నారు. తూర్పుగోదావరి నుంచి విశాఖ పట్నంకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొదలవుతుందన్నారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టులో భాగమైన పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పూర్తిచేసి ఏలేరుకు నీళ్లు తీసుకొచ్చామన్నారు. గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తీసుకెళితే, ఆ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు. నిన్న రాయల ≫2

# ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

## సముద్రంలోకి 12.32 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

**ధవళేశ్వరం,జులై 27, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉపనదులు శబరి, ఇంద్రావతి, పెన్‌గంగా పొంగిపోర్లు తుండటంతో బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి లంక వాసులను, పరివాహ ప్రాంతాల గ్రామాల వాసులను బెంబేలెత్తిస్తోంది. దాంతో గోదావరి కుడి ఎడమ ఏటిగట్ల వద్ద ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తమ సిబ్బందిని 24 గంటలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆదేశించారు. నదిలో పడవలు, మరబోట్లు, పర్యాటక లాంచీలు, పంటులు రాకపోకలను నిషేధించారు. గోదావరి ఎగువ ప్రాంతాలు గ్రామాల మధ్య వాగులు పొంగిపోర్లు తుండటంతో రహదారులు ఛిద్రమై రాకపోకలు స్తంభించి పోయాయి.

శ్రీరాంసాగర్, కడెం, సింగూరు, సీలేరు, తదితర ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో నిండి జలకళ సంతరించుకోగా మిగులు వరద జలాలను నదిలోనికి విడిచి పెడుతున్నారు. శ్రీరాంసాగర్‌లో ఒక లక్ష 30వేలు క్యూసెక్కులు, కిన్నెరసాని నుంచి 1,80,000 క్యూసెక్కులు గోదావరిలోకి ప్రవేశిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏడు ముంపు మండలాలలోని సుమారు 30 గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నిత్యవసర వస్తువులను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం గోదావరి నుంచి రోజుకు 85 టిఎంసిల నీరు వృదాగా సముద్రంలోకి నేరుగా కలుస్తోంది. ధవళేశ్వరం వద్ద గురువారం ఉదయం 7గంటలకు 10లక్షల 36వేల 130 క్యూసెక్కులు వరద ప్రవహిస్తూ సముద్రంలోకి చేరుతుంది. అప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి బుధవారం రాత్రి 9గంటల సమయంలో 11.75 అడుగులకు చేరుకుని రెండు గంటలకు ఒక పాయింట్ చొప్పున పెరుగుతూ వస్తుంది. ఎగువ భద్రాచలంలో బుధవారం రాత్రి 11గంటలకు 48 అడుగులకు చేరుకోగా డేంజర్ లెవిల్‌కు 53 అడుగులకు చేరుకోకుండానే నీటిమట్టం తగ్గడం ప్రారంభించింది.

అయితే ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ఉదయం పది లక్షల 36వేల 113 క్యూసెక్కులు, సాయంత్రం 13 లక్షల 50వేల క్యూసెక్కులకు పెరుగుతూ వస్తోంది. శుక్రవారం ఉదయానికి ఈ ఉధృతి స్థిరంగా ఉండి అనంతరం తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటిమట్టాలు స్థిరంగా కొనసాగుతున్నాయి.

# పడకేసిన ప్రాజెక్టులు

>> సీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడితే, చీఫ్ సెక్రటరీ హడావుడిగా సమీక్ష చేశారన్నారు. ముఖ్యమంత్రికి తీరికలేదు.. ఇరిగేషన్ మంత్రి ఆంబోతులా అరుస్తాడు తప్ప ఏమీ తెలియదని అన్నారు. ఈసంవత్సరాంతానికి 5 ప్రాజెక్టులు ప్రారంభిస్తామంటున్నారు. ఉత్తుత్తి సమీక్షలతో ఒరిగేదేంలేదన్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు.. తాను మొత్తం ప్రాజెక్టుల స్థితిగతులను పవర్‌పాయింట్ ద్వారా ఎపుడు ఎంతెంత పనులు జరిగాయో, ఎంత శాతం పూర్తయ్యాయో ప్రజల ముందు ఉంచానని అన్నారు. రాష్ట్ర సాగునీటి రంగం, ప్రాజెక్టుల నిర్మాణంపై సమాధానం చెప్పాలన్నారు. చెప్పలేకపోతే మీకు అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు.

కోస్తాంధ్ర ప్రాజెక్టులపై టిడిపి ప్రభుత్వంచేసిన ఖర్చు 2014-19 మధ్య రూ.21,442 కోట్లు ఖర్చు చేయగా, వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక 2019-23 మధ్య పెట్టిన ఖర్చు రూ.4,375 కోట్లు అన్నారు.. దీనిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ఈసందర్భంగా కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల స్థితిగతులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొత్తం ఆయకట్టు 8లక్షల ఎకరాలని, 30లక్షల మందికి తాగునీరు అందిస్తుందన్నారు.



భారీవర్షాలకు పొంగుతున్న వాగులు



పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో పొలాల్లోకి చేరిన వర్షపు నీరు

# పొంగుతున్న వాగులు, నదులు

>> మరో రెండు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద ఉరకలేస్తున్న కృష్ణమ్మ**

కృష్ణానది ఉరకలు వేస్తుంది..వరద ఉధృతి పెరగటం ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లును అవసరమైన మేరకు ఎత్తివేసి,దిగువకు నీరు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీబాబు ఆదేశించారు.ఇరిగేషన్ అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.మొత్తం 70గేట్లు కొంత మేరకు ఎత్తివేసారు.లభించిన సమాచారాన్ని అనుసరించి గురువారం సాయంత్రానికి 1.20లక్షల నుంచి 1.60లక్షల కూసెక్కుల వరకు నీరు బ్యారేజీ వద్దకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీకి ఎగువన ఉన్న పాలేరు నుంచి 10,403 కూసెక్కులు, మునేరు(కీసర) నుంచి 92,218 క్యూసెక్యులు,వెలగలేరు నుంచి 3,223 క్యూసెక్కులు బ్యారేజీకి నీరు చేరుతుంది.దీంతో 40 గేట్లును రెండు అడుగులు,30గేట్లును అడుగుమేర పైకి ఎత్తి 80,000 కూసెక్కుల నీటిని దిగువకు సముద్రంలో వదులుతున్నారు.ఎగువన వానలు కురుస్తున్నాయి.దీంతో ఎగువ ప్రాంతాలనుంచినీరు వచ్చిచేరడంతో నదికి నీటి వెల్లువ పెరిగింది.దీనికి తోడు కృష్ణకు ఉపనదులయిన మున్నేరు,కట్టలేరు,వైరాలకు వరద ఉధృతి బాగా వుంది.పెనుగంచిప్రోలు,నందిగామ,కీసరల వద్ద మున్నేరు కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంది.ఇప్పటికే ఏటిపట్టు గ్రామాల పోలాలు ముంపుకు గురయ్యాయి,వీరులపాడు దగ్గరలో కట్టలేరు క్యాజ్‌వేని దాటి ప్రవహించడంతో నందిగామ- వీరులపాడు మండలాల నడుమ,ఖమ్మం జిల్లా మధిర,వీరులపాడు మండలాల నడుమ రవాణా సదుపాయాలు బంద్ అయ్యాయి. ముక్త్యాల, వేదాద్రి, రామన్నపేట,ఏటూరు గ్రామాల హద్దులో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది.ఉపనదుల నీరు.కృష్ణమ్మకు ఎగువ నుంచి వస్తున్న నీరు వేగంగా విజయవాడ ప్రకాశం బ్యారేజీ ప్రాంతానికి చేరుకుంటుంది.

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం

>> తారు. ఇందుకోసం ఆయన ఉదయం9.45గంటలకు తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుంటారు. కళాక్షేత్రంలో జరిగే సిజె జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయనను అభినందిస్తారు. అనంతరం తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు.రేపు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించనున్న జస్టిస్ దీరజ్‌సింగ్ విజయవాడ చేరుకున్నారు.విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, జస్టిస్ దుర్గాప్రసాద్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, అదనపు డిజిపి ఎస్‌బి బాగ్చీ,కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు,జిల్లా ఎస్పీ జాషువా, రాష్ట్ర ప్రోటోకాల్ అధికారి బాల సుబ్రమ్మణ్యం, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.కాసేపు రిజర్వ్ లౌంజ్‌లో విశ్రాంతి తీసుకున్న అనంతరం ప్రధాన న్యాయమూర్తికి పోలీసులు గౌరవ వందనం చేసారు.స్వాగత కార్యక్రమంలో సహాయ ప్రోటోకాల్ అధికారి టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఏసీబీ వెంకటరత్నం,ఎడిషనల్ ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్,గుడివాడ ఆర్డీవో పద్మావతి,గన్నవరం డీఎస్పీ జయసూర్య,ఎస్పీఎఫ్ పోలీసు అధికారులు గుప్తా, గజపతి ఉన్నారు.

# వినుకొండలో టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల పరస్పర దాడులు

## గాల్లోకి పోలీసుల కాల్పులు

**వినుకొండ (పల్నాడుజిల్లా),జులై27,ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా వినుకొండ పట్టణంలో గురువారం టిడిపి, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వినుకొండ వైఎస్సార్సీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపిస్తూ అందుకు టిడిపి శ్రేణులు చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వివరాల్లోకి వెళితే అక్రమ మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా తెదేపా శ్రేణులు ఉదయం నుంచి ర్యాలీ నిర్వహించాయి.. ఈక్రమంలో ర్యాలీలో పాల్గొన్న పలువురు టిడిపి శ్రేణులపై పోలీసులు కేసులు నమోదుచేశారు.. తమపై అక్రమ కేసులు పెట్టారంటూ మరోసారి టిడిపి శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టాయి.. అదే సమయంలో టిడిపి శ్రేణులకు పోటీగా వైఎస్సార్సీ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది..ఒకరిపై మరొకరు కర్రలు, రాళ్లతోదాడిచేసుకున్నారు.. వైఎస్సార్సీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కారుపై రాళ్లు రువ్వారు.. ఇరువర్గాల దాడిలో 15 మంది గాయపడినట్టు తెలిసింది.. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం వినుకొండలో ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 3గంటల వరకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకరిపై మరొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈమేరకు 144 సెక్షన్ విధించారు.

# సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ

**విజయవాడ, జులై27, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బేటీ అయ్యారు.వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు అవినాష్‌రెడ్డి ఈ ఉదయం తాడేపల్లిలోని సీఎం జగన్ కార్యాలయానికి చేరుకున్నారు.ఆయన సీఎం జగన్‌తో బేటీ అయ్యారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సీబీఐ 8వ నిందితునిగా చేర్చింది.దీనిపై పలు మార్లు అవినాష్‌రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. ఇటీవల సీబీఐ కోర్టులో అవినాష్‌ను విచారించి, నిందితునిగా చేరుస్తూ చార్జీషీటులో దాఖలు చేసారు.ఆ తరువాత ఈ అంశంపై అవినాష్ సీబీఐ డైరెక్టర్‌కు సీబీఐ మాజీ విచారణాధికారి రాంసింగ్‌పై పలు ఆరోపణలు చేస్తూ లేఖరాసారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి బేటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.అయితే అవినాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు సమాచారం!



**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:27/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 679579
2nd Prize Rs.7000/- 09338
3rd Prize Rs.3500/-
04916 27887 43260 52055 63444
64974 74433 75112 78638 98051
4th Prize Rs.200/-
0564 1552 2219 3106 6896 7925 7988
8485 8741 8913
5th Prize Rs.100/-
0714 0741 2028 3366 4279 5789 6121
6132 7298 9541
6th Prize Rs.50/-
0207 1623 3202 4458 5843 7388 9031
0214 1772 3284 4638 5992 7757 9091
0237 2313 3328 4774 6164 7835 9482
0304 2481 3344 4867 6215 7920 9497
0457 2505 3402 4970 6225 8006 9514
0519 2606 3436 5101 6310 8177 9666
0526 2640 3534 5145 6365 8181 9697
0695 2860 3595 5176 6494 8303 9724
0710 2869 3655 5296 6679 8315 9795
0874 2926 3668 5359 6795 8414 9958
0904 2937 3789 5437 6903 8528
1063 2939 3839 5464 6921 8591
1150 2976 3876 5498 7061 8739
1250 3023 3949 5552 7133 8796
1320 3142 4072 5600 7169 8859

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 147992
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
07705 22239 25512 26076 38490
44377 57982 58555 67077 67431
4th Prize Rs.200/-
0692 3608 4524 4982 5387 7372 7512
8015 8082 9326
5th Prize Rs.100/-
1099 2909 4685 5242 6104 7281 7761
8267 9095 9491
6th Prize Rs.50/-
0056 1790 3896 5260 6582 7671 9010
0165 1854 3993 5267 6818 7748 9021
0367 2246 4024 5464 6839 7867 9037
0537 2295 4037 5493 6904 7919 9492
0768 2312 4256 5510 6928 8118 9547
0784 2480 4322 5584 6982 8259 9555
1113 2630 4351 5631 6994 8471 9612
1172 2847 4519 5796 7096 8479 9674
1238 3060 4694 5887 7112 8558 9772
1274 3104 4968 5939 7148 8638 9822
1275 3159 4976 6003 7179 8798
1339 3193 5081 6009 7272 8866
1502 3266 5178 6139 7367 8926
1578 3389 5196 6189 7461 8955
1689 3429 5228 6418 7610 9003

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:27/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 838741
2nd Prize Rs.7000/- 97405
3rd Prize Rs.3500/-
12537 19422 19500 36040 38536
49589 50560 53700 87932 93613
4th Prize Rs.200/-
1730 2219 3288 4776 6701 7463 8174
8456 9396 9764
5th Prize Rs.100/-
2398 3483 4423 4936 5740 6572 6945
7780 8726 9653
6th Prize Rs.50/-
0105 1564 2669 4518 5994 7081 8959
0120 1662 2690 4859 6082 7111 9041
0150 1688 2971 5096 6132 7174 9124
0185 1721 3020 5105 6212 7225 9389
0269 1817 3211 5173 6229 7511 9429
0325 1825 3216 5252 6265 7605 9636
0357 1850 3264 5345 6279 7810 9677
0427 1869 3266 5461 6328 7933 9718
0430 1898 3540 5575 6536 8290 9897
0489 1930 3547 5625 6679 8309 9907
0608 2060 3556 5717 6780 8388
0716 2309 3797 5839 6843 8442
0830 2321 4003 5869 6864 8487
1007 2497 4025 5897 6930 8555
1195 2547 4138 5990 6956 8641

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 516628
2nd Prize Rs.7000/- 84427
3rd Prize Rs.3500/-
08617 16245 17095 19267 71676
74370 78120 82598 97396 97939
4th Prize Rs.200/-
1896 2076 2425 4060 4134 5309 5876
6338 6589 7320
5th Prize Rs.100/-
0211 2218 3007 3187 5987 8001 8514
8863 8904 9125
6th Prize Rs.50/-
0081 1422 3093 4834 6206 7261 8837
0152 1623 3123 4954 6323 7266 8908
0194 1726 3129 5247 6378 7296 8952
0433 1789 3284 5268 6414 7404 9079
0516 1916 3371 5324 6463 7427 9092
0556 2051 3483 5414 6476 7468 9149
0594 2111 3651 5434 6601 7580 9184
0786 2367 3818 5566 6622 7587 9414
0801 2379 3979 5691 6644 7646 9609
0812 2413 4145 5754 6646 7671 9918
0869 2420 4190 5760 6672 8146
0892 2438 4405 5790 6750 8226
1100 2979 4514 5928 6890 8696
1151 2983 4623 6046 7058 8700
1366 3055 4641 6088 7243 8719

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:27/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 429263
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
11714 21185 23028 46085 48046
67795 71568 91353 93188 96779
4th Prize Rs.200/-
0184 0932 2211 2529 2640 4018 4490
6284 8569 8669
5th Prize Rs.100/-
2535 3601 4115 4155 4614 5494 5615
6005 7300 7610
6th Prize Rs.50/-
0050 1747 3522 4630 6145 7326 8715
0071 1772 3553 4678 6188 7432 8857
0166 1795 3650 4981 6267 7475 8865
0437 1916 3677 5050 6396 7589 9016
0691 2092 3749 5179 6437 7688 9032
0863 2100 3849 5191 6515 7744 9041
0946 2357 3919 5266 6692 7771 9132
0955 2874 3933 5282 6719 7828 9390
1190 2915 4011 5360 6773 7869 9875
1211 2924 4158 5446 6948 8081 9911
1288 3060 4222 5765 7076 8099
1319 3294 4233 5772 7166 8322
1461 3314 4282 5880 7213 8370
1502 3371 4392 5988 7216 8538
1574 3455 4462 5995 7262 8608

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 376485
2nd Prize Rs.7000/- 86199
3rd Prize Rs.3500/-
03820 08102 08331 11007 26725
47204 48274 58418 62783 96551
4th Prize Rs.200/-
0733 1168 1966 2951 4954 7194 7786
8413 8596 9365
5th Prize Rs.100/-
0887 2309 3172 4057 4547 4818 5774
6146 6777 7139
6th Prize Rs.50/-
0005 1908 3115 5340 6540 8205 9585
0029 1934 3179 5404 6664 8261 9613
0159 2033 3386 5704 6722 8359 9614
0458 2067 3705 5724 6784 8527 9680
0574 2076 4007 5852 6978 8614 9684
0708 2275 4167 5867 7159 8635 9787
0737 2490 4312 5869 7241 8789 9791
0786 2626 4653 5879 7348 8866 9858
0797 2681 4656 5942 7439 8909 9866
0850 2701 4906 6088 7584 8922 9875
0853 2842 4910 6106 7695 8996
0991 2857 4955 6129 7717 8997
1004 2873 4984 6246 7764 9041
1453 2877 5169 6348 7778 9100
1802 2908 5189 6526 7979 9368

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:27/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 684253
2nd Prize Rs.7000/- 96719
3rd Prize Rs.3500/-
18083 21274 25829 31474 38862
43141 45035 47428 65044 91246
4th Prize Rs.200/-
0003 1208 1849 2970 3075 3967 5022
7290 7863 9436
5th Prize Rs.100/-
1727 3433 3633 4018 6463 6952 7320
7962 9074 9660
6th Prize Rs.50/-
0077 1171 2945 5229 5869 7224 8870
0082 1413 2955 5280 5870 7277 8901
0191 1435 3093 5294 5891 7340 8927
0281 1491 3279 5331 6020 7529 8929
0355 1694 3294 5371 6058 7695 9030
0358 1996 3711 5401 6291 7851 9075
0461 2056 3718 5458 6341 8105 9126
0485 2161 3942 5469 6431 8124 9219
0757 2341 4093 5481 6564 8144 9574
0761 2359 4237 5608 6802 8150 9841
0870 2372 4252 5730 6811 8352
0906 2412 4500 5779 6835 8672
0922 2551 4711 5843 6894 8707
1093 2740 4839 5848 7172 8763
1120 2746 5110 5868 7198 8803

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 578860
2nd Prize Rs.7000/- 30666
3rd Prize Rs.3500/-
08334 21119 44331 47901 50460
91828 94245 96152 97621 98485
4th Prize Rs.200/-
0177 1606 3192 3216 3734 4026 4543
8386 8687 9682
5th Prize Rs.100/-
0763 0779 0930 1549 2860 3314 5822
8320 8376 9803
6th Prize Rs.50/-
0081 1197 2066 3707 5029 7149 9045
0107 1231 2078 3728 5218 7293 9099
0218 1286 2298 3755 5221 7401 9390
0221 1321 2478 3758 5313 7687 9455
0244 1376 2511 3787 5552 7926 9528
0295 1389 2615 3994 5581 8005 9572
0349 1521 2642 4199 5667 8129 9839
0525 1522 2791 4223 5930 8315 9895
0733 1584 2949 4354 6513 8349 9971
0857 1618 3205 4773 6575 8477 9997
0868 1689 3226 4775 6583 8542
1019 1865 3234 4788 6695 8608
1129 1980 3350 4836 6832 8628
1161 1987 3380 4872 7009 8778
1192 2052 3502 4956 7127 8876

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:27/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 333704
2nd Prize Rs.7000/- 57811
3rd Prize Rs.3500/-
37333 38714 49267 50589 55726
58402 73507 75613 84198 96969
4th Prize Rs.200/-
0385 5619 5894 6708 7220 7261 7346
7860 8267 8407
5th Prize Rs.100/-
2215 2569 4004 5399 5646 5908 7330
8740 8775 9671
6th Prize Rs.50/-
0062 1158 2796 4441 5657 7508 9496
0075 1190 2815 4476 5798 7644 9497
0175 1252 3047 4487 5892 8046 9542
0226 1278 3215 4561 5959 8053 9670
0314 1314 3240 4570 6052 8324 9673
0380 1492 3284 4707 6122 8381 9699
0415 1563 3299 4836 6337 8460 9807
0421 1680 3324 4891 6444 8498 9912
0430 1730 3400 5197 6676 8726 9914
0436 1768 3550 5241 6761 8851 9934
0465 1877 3866 5268 7227 9108
0518 2017 3926 5288 7262 9161
0598 2055 3984 5309 7284 9243
0764 2514 4087 5459 7370 9309
0934 2741 4177 5576 7502 9434

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234417
2nd Prize Rs.7000/- 67206
3rd Prize Rs.3500/-
05395 16233 35526 45517 47302
55180 67159 76650 89266 98542
4th Prize Rs.200/-
0084 0456 1912 2626 3539 3679 4617
8500 9854 9925
5th Prize Rs.100/-
0271 0722 1419 1995 2969 4870 6166
7463 8187 8255
6th Prize Rs.50/-
0075 2039 3323 5183 6504 7642 8965
0301 2203 3455 5190 6606 7650 9048
0339 2241 3617 5392 6609 7712 9153
0399 2262 3623 5503 6828 7899 9213
0464 2322 3692 5521 6958 7913 9561
0650 2456 3752 5573 7039 7969 9628
0783 2506 3876 5665 7045 8090 9647
0883 2569 4002 5711 7158 8092 9685
1042 2695 4032 5823 7241 8232 9802
1214 2832 4063 5931 7303 8443 9966
1326 2837 4127 5949 7375 8487
1375 2953 4370 5955 7402 8613
1470 3040 4747 6228 7481 8674
1553 3153 4774 6413 7530 8836
1836 3318 4989 6428 7542 8903

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:27/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 351210
2nd Prize Rs.7000/- 84840
3rd Prize Rs.3500/-
16274 27548 38410 38744 49323
51645 62827 73710 84549 95425
4th Prize Rs.200/-
1134 1756 3610 3918 6491 8462 8900
8947 9064 9769
5th Prize Rs.100/-
0636 1444 1746 1793 3857 4501 4538
5430 7712 8239
6th Prize Rs.50/-
0028 2042 3437 4708 6480 7584 8936
0036 2077 3616 4710 6515 7636 9143
0294 2097 3693 4813 6547 7680 9147
0475 2148 3728 5135 6695 7971 9461
0935 2243 3843 5435 6890 7992 9471
1024 2251 3866 5512 6903 8019 9507
1078 2449 3915 5616 6944 8181 9699
1305 2563 3923 5650 6974 8250 9760
1362 2584 4265 5675 7045 8299 9848
1393 2708 4269 5704 7228 8304 9945
1518 2978 4377 5782 7267 8403
1549 3001 4513 5793 7337 8506
1596 3268 4599 5872 7388 8748
1679 3335 4680 6374 7441 8763
1842 3336 4692 6419 7528 8832

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 672912
2nd Prize Rs.7000/- 94743
3rd Prize Rs.3500/-
15472 26487 37822 48457 48700
59232 59767 61729 72415 83660
4th Prize Rs.200/-
2756 3095 3733 5028 6999 7153 7434
7782 8423 9376
5th Prize Rs.100/-
0707 0987 3865 6379 6681 8129 8987
9007 9683 9724
6th Prize Rs.50/-
0018 1596 3141 4790 6815 8166 9282
0055 1605 3193 4796 6947 8201 9367
0190 1645 3207 4840 7146 8257 9394
0235 1649 3260 5086 7177 8321 9422
0274 1721 3322 5183 7180 8345 9482
0297 1733 3742 5577 7186 8404 9521
0335 1851 4060 5738 7221 8724 9786
0489 1874 4289 6102 7509 8896 9842
0495 1875 4293 6136 7560 8926 9853
0546 2192 4316 6141 7603 8958 9995
0878 2417 4504 6142 7621 9003
0913 2454 4606 6207 7714 9161
0962 2556 4628 6567 7867 9170
1204 2757 4667 6585 7893 9192
1312 2816 4759 6768 8061 9213

# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

>> కోట్లు, యూనివర్శిటీ ఆఫ్ మాంచెస్టర్‌లో ఎంఎస్ కింద రూ.1.02 కోట్లు, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోఎంఎస్ రూ.1.09 కోట్లు,ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్‌లో ఎంబీఏ రూ.88లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61లక్షల నుంచి రూ.2.06 కోట్లు వరకు ఫీజులు ఉన్నాయన్నారు.ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే. ఫీజులు ఏరకంగా ఉన్నాయన్నారు. ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు,పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా అనే అంశంపై ఈ ఉదాహరణ చెప్పానన్నారు,.ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా, సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదవడం సాధ్యమేనా? అన్నది మొట్టమెదట నేను ఈ పథకం గురించి అనుకున్నప్పుడు నాకు తట్టిన మొదటి ఆలోచన ఇది అన్నారు.ఇటువంటి కాలేజీల్లో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే.రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈవోలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుందన్నారు. పెద్ద స్థాయిలోకి వెళ్లే అవకాశం వస్తుందన్నారు. ఇటువంటి కాలేజీల్లో సీట్లు సాధించిన మన పిల్లలను మనం సపోర్టు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.అలా చేయకపోతే, ఏ రకంగా మన పిల్లలను, మన రాష్ట్రానికి లీడర్లుగా చూడగలుగుతున్నామన్నారు.అదే ఈ బృహత్తర కార్యానికి ప్రేరణ అన్నారు.పేద విద్యార్థులకు విదేశీ విద్య అంటూ గతంలో ప్రభుత్వం వారిని మోసగించిందన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారందరికి దొరికేది కాదన్నారు. సాచ్యురేషన్ విధానం లేదన్నారు. సిఫార్సులతోగాని ఇచ్చేవారు కాదన్నారు. గతంలో పరిస్దితి చూస్తే కేవలం రూ.10లక్షలు,ఎస్సీ.ఎస్టీలకు అయితే రూ.15లక్షలు మాత్రమే ఇచ్చేవారన్నారు.ఈ అమౌంట్ ఎక్కడ? మనమిస్తున్న రూ.1.02 కోటి,రూ.1,16కోట్లు, రూ.1.09 కోట్లు, రూ.87 లక్షలు, రూ.70లక్షలు, రూ.1.32 కోట్లు ఫీజులు ఎక్కడా ! అన్నారు. గతంలో ఇచ్చామంటే ఇచ్చామన్నట్లు ఇచ్చారన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు.

దరఖాస్తు చేసుకున్నవారందరికిదొరికేది కాదన్నారు. అది కుడా సక్రమంగా ఇవ్వకుండా 2016-17 నుంచి దాదాపు రూ.318కోట్లు బకాయిలు పెట్టి ఈ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేసారన్నారు.మన ప్రభుత్వంలో ఇందుకు భిన్నంగా ఆ పథకానికి పూర్తిగా మార్పుతీసుకుని వచ్చామన్నారు.గతంలో ఆదాయపరిమితి రూ.6లక్షలు ఉంటే దాన్ని రూ.8లక్షల వరకు పెంచి సాచ్యురేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటేచాలు, అర్హత ఉంటే రూపాయి లంచం ఇవ్వకుండా,వివక్షకు తావు ఇవ్వకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అత్యంత పారదర్శకంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత మన పిల్లలకు తోడుగా ఉండే గొప్ప అడుగులు వేస్తూ దేవుడి దయతో చేయగలిగామన్నారు. విదేశీ విద్యాదీవెన కింద విద్యార్థులకు నాలుగు విడుతలగా స్కాలర్ షిప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఇమ్మిగ్రేషన్ కార్డు పొందిన విద్యార్థులకు తొలి విడుత,ఫస్ట్ సెమిష్టర్ ఫలితాలు అనంతరం రెండో విడుత, రెండో సెమిష్టర్ టెర్మ్ ఫలితాలు విడుదైలనప్పుడు మూడో విడుత విజయవంతంగా నాలుగో సెమిస్టర్ పూర్తి చేసి, మార్క్స్ షీటు అప్‌లోడ్ చేసిన తరువాత చివరి విడుతగా నాలుగో వాయిదా కుడా పిల్లలకు ఇచ్చే విధంగా దీన్ని డిజైన్ చేసామన్నారు. అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ పిల్లలందరికి ఈ టాప్-50 కాలేజీలలో,21 ఫ్యాకల్టీల్లో ఎక్కడ సీటు వచ్చినా, దరఖాస్తు పెట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు.తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమం వల్ల మన పిల్లలకు ఇంకా మంచి జరగాలని, ఆ తల్లిదండ్రుల మీద ఎటువంటి భారం పడకూడదని అప్పులు పాలవుతా మనే భయం లేకుండా తల్లిదండ్రులు ఆ పిల్లలను గొప్ప చదువులకు పంపించాలన్నారు. పిల్లలకు కుడా తమ తల్లిదండ్రులు అప్పులు చేసి తమను పంపించారన్న బాధ ఎక్కడా ఉండకూడదనే ఈ పథకాన్ని రూపొందించామన్నారు. ఆ పిల్లలు అక్కడకు వెళ్ళి గొప్పగా చదివి మనరాష్ట్ర ఖ్యాతిని ఇంకా పెంచాలన్న మంచి సంకల్పంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి దేవుడే ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.

# 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

>> సి.రఘు వాదనలు విన్పించారు.ప్రస్తుతం బిగ్‌బాస్ షో ప్రసారం కావడం లేదన్నారు. ఈ దశలో పిటిషన్లుపై విచారణ అవసరం లేదన్నారు. ఇకముందు ప్రసారం అయ్యే కార్యక్రమంపై అభ్యంతరం ఉంటే తాజాగా పిల్ వేయడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. ఇంకా షో ప్రసారం కావడం లేదనే కారణంతో ఈ వ్యవహారంపై న్యాయస్ధానం కళ్లు మూసుకుని ఉండలేదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి తగిన సూచనలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించింది.పిల్లి మెడలో గంట కట్టేదెవరనేది ఇక్కడ ప్రధాన విషయమని వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలతో కౌంటరు వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మాటీవి, ఎన్‌డేమోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బ్రాడ్ కాస్టింగ్ కార్పోరేషన్, సిని హీరో అక్కినేని నాగార్జునలను ఆదేశించింది.

తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయిలతో కూడిన ధర్మా సనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.

## వారం - వర్జ్యం

**28-7-2023 శుక్రవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
దశమి ఉ.09-22; అనూరాధ రా.09-02
వర్జ్యం రా.02-30 ల 04-03
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. పనులు పూర్తవుతాయి.

**మిథునం:** రుణాలు మంజూరవుతాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**ధనుస్సు:** వృత్తి వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీనివాససేతు చివరిదశ పనుల్లో పర్యవేక్షణ లోపం

## రాత్రివేళ ఇద్దరు కార్మికులు దుర్మరణం

## ఆప్కాన్స్‌కు కార్మికశాఖ నోటీసులు

## రెండేళ్ల క్రిందట జారిపడిన సిమెంట్ దిమ్మెలు



2021లో శ్రీనివాససేతు నిర్మాణంలో కూలిన సిమెంట్‌దిమ్మెలు (ఫైల్)

**తిరుపతి,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి స్మార్ట్‌సిటీలో ఐదేళ్లుగా సాగుతున్న శ్రీనివాససేతు ఫ్లయిఓవర్ నిర్మాణ పనుల్లో చివరిదశ పనులు వేగవంతం చేసి పదిరోజుల్లో ప్రారంభించేందుకు పరుగులు తీయించడమే అర్ధరాత్రి వేళ ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందడానికి కారణంగా మారింది. రాత్రివేళ కూడా శ్రీనివాస సేతు నిర్మాణ పనులు తిరుపతి ఆర్టీసి బస్టాండ్ కూడలి నుంచి రామానుజవిగ్రహం కూడలి వరకువెళ్ళే మార్గంలో చివరి మూడు సిమెంట్ సిగ్మెంట్‌లను భారీ క్రేన్‌తో అమర్చేసమయంలో అటు క్రేన్ డ్రైవర్,ఇటు సిగ్మెంట్ అమర్చే కార్మికుల నిమగ్నమైన పనులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో 70టన్నుల సిమెంట్‌సిగ్మెంట్‌ను పైకితీసుకెళుతున్న సమయంలో ఇనుపవైర్‌తెగి క్రింద వున్న ఇద్దరు పశ్చిమబెంగాల్‌కు చెందిన అభిజిత్,బీహార్‌కు చెందిన బార్డోమండల్ కార్మికులు నుజ్జునుజ్జయ్యారు. మృతదేహాలను గుర్తించలేని విధంగా శరీరాలు ముక్కలయ్యాయి. బుధవారం రాత్రి 11.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో మృతదేహాలను వెలికితీసేందుకు దాదాపు ఐదు గంటలపైగా శ్రమించారంటే దారుణం ఏంటనేది తెలుస్తుంది. 700 టన్నుల సామర్థ్యం ఉన్న భారీక్రేన్‌కు ఉన్న వైర్‌తెగిపోవడంతోనే ఈ దుర్ఘటన జరిగిందనేది ఆప్కాన్స్ సంస్థ, స్మార్ట్‌సిటీప్రాజెక్టు అధికారుల వివరణ. చివరిదశ పనుల్లో ఈ విషాదం జరగడంతో అటు టిటిడి అధికారులు ఇటు తిరుపతి ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. 2018ఫిబ్రవరిలో మొదలైన శ్రీనివాససేతు (గరుఢవారధి)ఫ్లయి ఓవర్ పనులు నిర్ణీత గడువు 2020వ సంవత్సరంలోపు పూర్తికావాల్సి ఉంది. అయితే 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, 2019వ సంవత్సరం ఆఖరునుంచి రెండేళ్లు కరోనా వైరస్ తీవ్రరూపంతో పనులు ఆగిపోయాయి. ఆ తరువాత 2021వ సంవత్సరం జనవరిలో మొదటి దశ వారధి మొదలైన నిర్మాణం పనుల్లో 2021 జనవరి 25వతేదీ తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపంలోని టిటిడి శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంతంలో వారధిపై సిమెంట్‌దిమ్మెలు అమర్చుతుండగా ఉన్నఫళంగా దిమ్మెలు క్రిందపడిపోయిన ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అదృష్టవశాత్తు ఆ మార్గంలో వాహనాలు, పాదచారులను నిషేధించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ తరువాత గత ఏడాది లీలామహల్ కూడలి సమీపంలో శ్రీనివాససేతు పనుల్లో విద్యుత్‌షాక్‌తో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగింది. ఇలా ఈ రెండు ఘటనలు మినహా ఇప్పటివరకు శ్రీనివాససేతు నిర్మాణ పనుల్లో ఎక్కడా దారుణ సంఘటనలు జరగలేదు. తాజాగా బుధవారం రాత్రి శ్రీనివాససేతు చివరిదశ ఫ్లయి ఓవర్ పనుల్లో 70టన్నుల సిమెంట్ సిగ్మెంట్‌లను అమర్చేందుకు క్రేన్ సాయంతో పైకితెస్తుండగా సిగ్మెంట్‌లు పడి ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. మరోవారం రోజుల్లో శ్రీనివాససేతు పూర్తిస్థాయిలో వాహనదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్న తరుణంలో ఈ విషాద ఘటన జరగడంతో టిటిడి, స్మార్ట్‌సిటీప్రాజెక్టు అధికారుల్లో, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి ఒకింత కలతచెందారు.

ఇదిలా ఉండగా ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలకు అన్ని విధాలా బీమా సదుపాయం, ఆర్థికంగా ఆదుకునే విషయంపై పూర్తి వివరాలు వెల్లడించాలని తిరుపతి కార్మికశాఖ అధికారులు ఆప్కాన్స్‌సంస్థకు నోటీసులిచ్చారు. నిర్మాణ పనుల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు కావడంతో అధికారులు కూడా అవసరమైన సహాయం చేసేందుకు సిద్ధమయ్యారు. మొత్తంమీద రాత్రివేళ జరిగిన ఘటనపై తిరుపతి నగర ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

**శ్రీనివాససేతు చివరిదశ పనులు వేగవంతమే ప్రాణాలు తీసిందా!?:**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుండి నిత్యం వస్తున్న లక్షమందికిపైగా భక్తులు సాఫీగా కొండకు చేరుకునేందుకు వీలుగా దాదాపు 684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలో మీటర్లు పొడవున "శ్రీనివాససేతు" ఫ్లయిఓవర్ (సీతకోకచిలుక నమూనాలో) తిరుపతినగరంలో 2018లో ఆప్కాన్స్‌సంస్థ ఆధ్వర్యంలో పనులు మొదలయ్యాయి. ఈ పనులు మొదలైనప్పటినుండి జరిగీ జరగకుండా నత్తనడకన సాగాయి. ఈ ఫ్లయి ఓవర్ పనులు 18నెలల్లో పూర్తిచేయాలని అప్పట్లో ప్రతిపాదనలు. అయితే పలుకారణాలతో ఈ వారధి పనులు ఆలస్యమయ్యాయి. తిరుపతిలో శ్రీనివాసం యాత్రికుల వసతి సముదాయం నుంచి కపిలతీర్థం సమీపంవరకు మొదటిదశ పనులు పూర్తయి వాహనాలు విజయవంతంగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఆ తరువాత లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గంలో శ్రీనివాస పూర్‌హోమ్ ముందు వరకు ఈ సేతు వాహనదారులకు రెండవదశ అందుబాటులోకి వచ్చింది. చివరిదశ సేతు పనులు పూర్తికావస్తున్న తరుణంలో బుధవారం రాత్రి ఈ విషాదప్రమాదం జరగడంతో అలజడి రేకెత్తింది. జూన్ నెలాఖరుకు పనులు పూర్తికావలసి ఉన్నా ఆలస్యమయ్యాయి. దీంతో ఓ దశలో జులై 15వ తేదీకి సిద్ధంకావాలని ఆదేశించినా పనులు సాగుతూనే ఉన్నాయి. రాత్రివేళ అతిక్లిష్టమైన ఈ పనులు చేయడమే ప్రమాదం జరగడానికి కారణంగా ఇంజనీరింగ్ నిపుణులు వాదన.



# తిరుపతి జిల్లాలో వినూత్నంగా 'ఫిర్యాదుదారుడు దేవోభవ' పోలీసు సేవలు

## అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుపతి,జులై 27ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో ప్రజలకు పోలీసుల సేవలు మరింత అవసరమయ్యాయని, అందుకు తగ్గట్లు పోలీసులు కూడా సేవలందించాలని అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి పిలుపునిచ్చారు. పోలీసుశాఖలో వస్తున్న మార్పులతో ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ఇప్పటివరకు పెద్దలు ఆర్యోక్తిగా "అతిథి దేవోభవ"అంటున్నారని, ఇకపై పోలీసుశాఖ పరంగా ఫిర్యాదుదారుడు పోలీసుస్టేషన్‌కు వస్తే వారిపట్ల "ఫిర్యాదుదారుడు దేవోభవ"అనే నినాదంతో మనం ప్రజలకు సేవలందించాలని హితవు చేశారు. గురువారంతిరుపతిలోని పద్మావతి మహిళ వర్సిటీ అతిథిగృహంలో తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డితో కలసి అర్ధసంవత్సర నేరసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసుల సేవలు అందించాల్సిన విధానంపై స్పష్టమైన సూచనలు చేశారు. ఏదేని సమస్యతో తమ వద్దకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులపట్ల సానుకూలతను చూపించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ మనకు అయినవాళ్ళుగా భావించి వారికి సేవలందించాలన్నారు. పోలీసుస్టేషన్‌లలో రిసెప్షన్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే ఫిర్యాదుదారుల సమస్యలు సగభాగం అక్కడే పరిష్కారమవుతాయన్నారు. ప్రజలు,బాధితులు మనం ఉన్నామనే ఉద్దేశ్యంతో ఎవరికీ చెప్పుకోలేని బాధలను మనకు చెబుతారన్నారు. మనపోలీసు వ్యవస్థపై ఉన్న నమ్మకం ఇక్కడకువస్తే తప్పకుండామనకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయం ప్రజలకు కలిగించాలన్నారు. వారికి సరైన సమయంలో న్యాయం జరిగితే వాళ్ల దృష్టిలో మనం దేవుళ్లుగా గుర్తిస్తారన్నారు. చట్టప్రకారం, చట్టపరిధిలో మనమంతా పనిచేయాలని హితవు చేశారు. తిరుపతి జిల్లాలో గత ఆరునెలల్లో నేరాలు,రోడ్డుప్రమాదాలు బాగా తగ్గాయన్నారు. ఇంకా రాబోవు రోజుల్లో మెరుగైన పనితీరును కనబరచి మరిన్ని సత్ఫలితాలను సాధించాలని సూచించారు.

## స్విమ్స్‌లో ప్రాణదాన పథకానికి 91మంది పేదరోగుల ఎంపిక

**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11 ప్రాజెక్టుల్లో తిరుపతి స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రాణదానపథకం క్రింద 91మంది పేద రోగులు ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు. ఈ ప్రాణదానపథకంపై గురువారం మధ్యాహ్నం స్విమ్స్ ఆస్పత్రి సమావేశం మందిరంలో ప్రాణదాన కమిటీలోని స్విమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్ఎంఒ డాక్టర్ కోటిరెడ్డి, అదనపు ఎఫ్ఏసిఎఒ ఎస్.రవిప్రసాదు, టిటిడి సిఎంఒ డాక్టర్ మురళీధరరావు, బర్డ్‌ఆస్పత్రి ఆర్ఎంఒ డాక్టర్ కిషోర్, రుయా ఆస్పత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ ఇబి దేవితో కలసి టిటిడి జెఇఒ,స్విమ్స్ డైరెక్టర్ సదా భార్గవి సమీక్షించారు. రోగుల ఆరోగ్యస్థితిగతులు, బియ్యంకార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను ఎంపికచేశారు.

# పార్లమెంటు సాక్షిగా నిజాలు వెల్లడయ్యాయి: పవన్



**విజయవాడ, జులై27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు,బాలికల అదృశ్యంపై రాజ్యసభకు కేంద్ర హోం శాఖ ఇచ్చిన సమాచారంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. పార్లమెంట్ సాక్షిగా నిజాలు వెల్లడయ్యాయంటూ గణాంకాలను ట్విటర్‌లో ట్విట్ చేసారు. 2019 నుంచి 2022 వరకు మూడేళ్లలో ఏపీలో 7,928 మంది బాలికలు, 22,278 మహిళలు అదృశ్యమయ్యారని తెలిపారు. ఇటీవల వారాహి విజయ యాత్రలో భాగంగా ఏలూరులో నిర్వహించిన సభలో మహిళలు అదృశ్యంపై పవన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో వివాదాస్పదంగా మారాయి. ఈ క్రమంలో ఇంచుమించు పవన్ చెప్పిన విషయాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దీనిపై పవన్ స్పందిస్తూ మహిళలు, బాలికల అదృశ్యంపై జగన్ ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుందని ప్రశ్నించారు. ఇదే అంశంపై జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్ మిశ్రా మహిళలు, బాలికల అదృశ్యంపై రాజ్యసభ ఇచ్చిన సమాచారాన్ని పెద్దలు చదువుకో వాలన్నారు.

# వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టిటిడి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డి

**శ్రీకాళహస్తి,జులై 27 ప్రభాతవార్త:** వికలాంగుల సంక్షేమానికి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని టిటిడి ఛైర్మెన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. గురువారం తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని వైయస్ఆర్ కార్యాలయంలో విర్కోఫౌండేషన్ సారధ్యంలో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసిన వికలాంగులకు చేయూత కార్యక్రమాలకు వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. నిరుపేదలు,మహిళలు, ముస్లింలు, వికలాంగుల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్న స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గురువారం విర్కోఫౌండేషన్ సారధ్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రైసైకిళ్లు, కృత్రిక కాళ్లు, చేతులు, చెవిటి మిషన్లు, హ్యాండ్ స్టిక్‌ల పంపిణి కార్యక్రమాలను భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు టిటిడి చైరన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు.

**నిరుపేదల గుండెల్లో గూడు కట్టుకుంటున్న జగనన్న:**

ముఖ్యఅతిధిగా వచ్చిన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగనన్న ప్రజారంజక పాలన సాగిస్తున్నారు. నిరుపేదల గుండెల్లో గూడుకట్టుకున్న కనిపించని దేవుడు జగనన్న అన్నారు. భగవంతుడు వరాలు కోరితేనే ఇస్తాడు. కానీ జగనన్న నవరత్నాలతో పాటు ఎలాంటి వరం కోరని వారికికూడా ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రతి కుటుంబానికి ఆదుకుంటున్నారని వివరించారు. నాలుగుసంవత్సరాల్లో ప్రతి కుటుంబం జగనన్న సహాయాన్ని అందుకుంటున్నారన్నారు. ఆయన బాటలో స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నడుస్తున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 30 సంవత్సరాలు పరిపాలించిన కుటుంబం చేయని రీతిలో అబివృద్ధి చేస్తున్నారని ఆయనకు మరో పాతికేళ్లు తిరుగులేదనిజోస్యం చెప్పారు. వికలాంగులకు సంక్షేమ శాఖ ద్వారా చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. వికలాంగుల్లో ఆత్మస్తైర్యాన్ని పెంచుటకు కృషి చేస్తుందన్నారు. దివ్యాంగులకు భగవంతుడు ఏదో ఒక విద్యలో నైపుణ్యత ఇచ్చి ఉంటాడన్నారు. వాటిని కనుగొని వాటికనుగుణంగా జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో వైవిసుబ్బారెడ్డి, బియ్యపుమదుసూధనరెడ్డితో పాటు విర్కో ఫౌండేషన్ సిఇఒ ప్రవీణ,గురుదేవా చారిటబుల్ ట్రస్టు జగదీష్‌లు పాల్గొన్నారు.



వికలాంగులకు సహాయం అందిస్తున్న టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

# వెంకన్న భక్తులకు తిరుమలలో తాత్కాలిక వసతి !

## రూ.25 లక్షలతో సకల సదుపాయాలతో మొబైల్ కంటైనర్లు




**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే కలియుగవైకుంఠం తిరుమలలో ప్రతిరోజూ లక్షమందికిపైగా భక్తులుఉంటున్నారు. ఇక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, సెలవురోజుల్లో ఈరద్దీ మరింత విపరీతంగా పెరుగుతుంది. ప్రస్తుతం తిరుమలకొండపై 7,400గదులు భక్తులకు అందుబాటులో ఉన్నప్పటికీ 40వేలమందికి మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది. కొండపై నూతనంగా విశ్రాంతి గదులు, అతిధిగృహాల నిర్మాణానికి అనుమతిలేదు. ఈ నేపథ్యంలో భక్తుల సంఖ్య పెరిగినా అందుకు తగ్గట్లు తాత్కాలికంగా మొబైల్‌కంటైనర్లను ఏర్పాటుచేసి ఎయిర్‌కండిషన్‌తో 12 పడకలు, స్నానపుగదులు, మరుగుదొడ్లు సౌకర్యంతో విశాఖపట్నంకు చెందిన దాత మూర్తి 25లక్షల రూపాయలు విరాళంతో ఈ మొబైల్‌కంటైనర్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం ఉదయం తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలోని రవాణా విభాగం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి దాతతో కలసి ప్రారంభించారు. ఒక కంటైనర్‌ను రాంభగీచా అతిధి గృహాల -3సమీపంలో ఏర్పాటుచేశారు. వీటిని అవసరాల మేరకు భక్తులకు కేటాయించనున్నారు. అంతేకగా తిరుమలలో టిటిడి రవాణావిభాగంలో విధులు నిర్వహించే డ్రైవర్లుకొంతసమయం విశ్రాంతి తీసుకునేందుకు కేటాయించారు. ఇంకా తిరుమలలో పలుచోట్ల వినియోగంలో లేని విశ్రాంతి గృహాలను పునర్నిర్మాణం చేస్తున్నామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో తిరుమలలో ఇలాంటి మొబైల్‌కంటైనర్లు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసి భక్తులకు వసతి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ జానకిరామిరెడ్డి, సాంకేతిక అధికారిని లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

# డబుల్ హ్యాట్రిక్‌పై షార్ శాస్త్రవేత్తల దృష్టి

## పిఎస్ఎల్‌వి సి-56 ద్వారా ఏడు సింగపూర్ ఉపగ్రహాల ప్రయోగం

## 29న ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్



**శ్రీహరికోట (తడ), జులై 27 ప్రభాత వార్త:** అంతరిక్ష పరిశోధనలో అలవోకగా విజయాలు సాధిస్తున్న ఇస్రో డబుల్ హ్యాట్రిక్‌కు సిద్ధమైంది. శ్రీహరికోట నుంచి ఈ నెల 30న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగి స్తున్నారు. గత ఫిబ్రవరి నుంచి ఇప్పటిదాకా కేవలం ఆరు నెలల్లో షార్ శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్న 6వ రాకెట్‌ఇది. ఒక ఎల్‌విఎం3 ఎం3 రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ ఉపగ్రహాలను ప్రయోగించారు. మరో ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఒక జిఎస్ఎల్‌వి మార్క్2, ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి డి2) రాకెట్లను కూడా షార్ నుంచి ఈ ఏడాది విజయవంతంగా ప్రయోగించారు. ఆదివారం నింగికి ఎగరనున్న పిఎస్ఎల్‌వి సి-56కు ముందే పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌ను కూడా ప్రయోగించి ఉన్నారు. రాకెట్ ప్రయోగాలపరంగా ఒకే ఏడాది ఐదు ఘనవిజయాలు సొంతం చేసుకున్న ఇస్రో 6వ రాకెట్‌ను కమర్షియల్ లాభాల కోసం ప్రయోగిస్తోంది. మన స్వదేశీ ఉపగ్రహం లేకుండా కేవలం విదేశీ ఉపగ్రహాలను మాత్రమే ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అందులో ఒకే దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలు ఉన్నాయి. శ్రీహరికోటలో సింగపూర్ దేశానికి చెందిన వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలు గత కొన్నివారాలుగా ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి ముందు 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ నిర్వహిసారని తెలిసింది. ఈ లెక్కన ఈ నెల 29న ఉదయం 5గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభించి పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ద్రవ ఇంధన దశను నింపుతారు.

# భక్తులకు అదనపు వసతి

## తిరుమలలో కావేరీ విశ్రాంతి గృహం ప్రారంభం


**తిరుమల, జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతున్న తరుణంలో మరింతగా వసతి సదుపాయం కల్పించేందుకు పాత విశ్రాంతి భవనాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు దాతలను ఆహ్వానిస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇటీవల పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో నూతనంగా హైదరాబాద్‌కు చెందిన ఎల్ఎసి అధినేత భాస్కర్‌రావు పునర్నించిన కావేరీ విశ్రాంతి గృహాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఇందులోని 12 గదులను అత్యాధునికంగా. విశాలంగా నిర్మించడం జరిగింది. ఈ నూతన విశ్రాంతి గృహదాత భాస్కర్ రావును టిటిడి అధికారులు అభినందిం చారు.

## శ్రీవారిని దర్శించుకున్న మైసూరు మహారాణి ప్రమోదాదేవి



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వేంకటేశ్వరస్వామికి ఒకనాటి భక్తులైన మైసూరు మహారాజుకుటుంబానికి చెందిన మహారాణి ప్రమోదాదేవి గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్న ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దక్షిణామూర్తికి హోమాలు, భక్తుల సంబరాలు



**శ్రీకాళహస్తి,జులై 27 ప్రభాతవార్త:** దక్షిణ కాశిగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో దక్షిణాభిముఖుడై వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం విశేష హోమాలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో నిత్యం పరివార దేవతలకు సేవలతో భక్తులు తరిస్తున్నారు. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**క్షేత్రపాలకునికి విశేష హోమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయడెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# వెల్దుర్తిలో ఎడతెరపిలేని వర్షం

## మండలంలో కూలిన మట్టిమిద్దెలు

## రామళ్లకోటలో నీటమునిగిన పత్తి, మిరప పంటలు



వాననీటితో ప్రవహిస్తున్న వెల్దుర్తి వంక

**వెల్దుర్తి,జులై27,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి వాగులు,వంకలు పొంగి పొర్లాయి. వాన నీరు చెరువులకు వచ్చి చేరింది. మండలంలోని రామళ్లకోటలో-1.వెల్దుర్తిలో 3 మట్టిమిద్దెలు కూలిపోయాయి. వెల్దుర్తి పట్టణంలోని మాలవీధిలో నివాసముంటున్న మాల దాసరి కేశమ్మ, రంగస్వామి, 2వ వార్డులో కర్రెక్క సువర్ణమ్మల మట్టిమిద్దెలు కూలిపోగా,రామళ్లకోట గ్రామంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పూజారి దుగ్గిశాంతయ్య ఇళ్లు పై కప్పు సగభాగం కూలిపోయింది. అయితే ఇంట్లో ఆ సమయంలో అందరు బయట వైపున ఉండడంతో ఎవరికి ప్రాణనష్టం జరుగలేదు. కాని ఆస్తినష్టం జరిగింది. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. తిండిగింజలు సైతం మన్నుపాలు అయ్యాయి. అదేవిధంగా రామళ్లకోట గ్రామంలోని నంద్యాల రోడ్డులోగల తువ్వ పొలాల్లో వేసిన మిరప,ప్రత్తిపంటలు నీట మునిగాయి. మిరప,ప్రత్తిపంటలు నీట మునిగిన ఎలాంటి నష్టం జరగదని మండల వ్యవసాయఅధికారి అక్బర్‌బాష తెలిపారు. వెల్దుర్తి పట్టణ సమీపంలోని వంకలో వాననీరు ప్రవహించింది.

**వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి**

వర్షాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఏఇ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం ప్రమాదకరమన్నారు. తీగలు తెగినా, వేలాడుతున్నా, స్తంభాలు విరిగినా వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ పంపుసెట్ల వద్ద సర్వీసు నాణ్యమైనవి వినియోగించాలన్నారు.

పొలం రక్షణ కంచెకు విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలన్నారు. ఫ్యూజులు, స్టార్టర్ బోర్డులు పిల్లలకు అందకుండా నేలకు అడుగుల ఎత్తులో ఉండేలా ఏర్పాటు చేసుకో వాలన్నారు. ఫ్యూజులు కాలిపోతే నేరుగా కనెక్షన్లు ఇవ్వరాదని,మెయిన్ బంద్ చేసి కొత్త ఫ్యూజులు బిగించుకోవాలన్నారు. చిన్నారులు, వృద్ధులను విద్యుత్ స్థంబాలు, వేలాడుతున్న విద్యుత్‌తీగల వైపు వెళ్లనీయకుండా చూసుకోవాలన్నారు.

వార్త

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

-ఎడ్మండ్ బర్క్

# వణుకుతున్న జనం!

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహారిస్తున్న తీరు. అంతేకాదు రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పంతంబూని విరుచుకుపడుతున్నదేమోననిపిస్తున్నది. కనీవిని ఎరుగని రీతిలో వరుణదేవుడు ప్రతాపాన్ని చూపించడంతో తెలుగు రాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే పంటలు దెబ్బతిన్నాయి. గోదావరితోపాటు ఉపనదులు, వాగులు, వంకలు, పొంగిపొర్లడంతో వందలాది గ్రామాలు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో నిన్న,మొన్నటివరకు నీటి తడి ఎరుగక రాష్ట్రంలో బీటలు వారిన చెరువులు రాత్రికిరాత్రే నిండి పొంగిపొర్లి కాలనీలకు కాలనీలనే ముంచెత్తాయి. కోట్లాది రూపాయల విలువ చేసే రహదారులు కూడా దెబ్బతిన్నాయి. తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భూపాలపల్లి జిల్లాలో వర్షాలు ఒకేరోజు నలభై నుంచి అరవైరెండు సెంటిమీటర్లు పడినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో అరవైరెండు సెంటిమీటర్లు వర్షపాతం నమోదుకావడంతో గ్రామానికి గ్రామమే మునిగిపోయింది.చెట్లపైన,ఎత్తు ప్రదేశాల్లో ఉండి ప్రాణాలు కాపాడుకుంటున్న ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపైన చర్యలుచేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అటు డిజిపికి, ఇటు ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. సివిల్ హెలికాప్టర్లతో మోరంచపల్లి గ్రామస్తులను రక్షించడం కష్ట సాధ్యమవుతుందని అధికారులు వివరించడంతో సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌కు చెందిన మిలిటరీ అధికారులతో సంప్రదించి అక్కడికి రెండు సైనిక హెలికాప్టర్లను పంపారు.గ్రామంలో కొందరు వరదలో కొట్టుకపోయినట్లు ధృవీకరించని వార్తలు వెలువడుతున్నాయి. ఇక గోదావరికి వరద ఉధృతి బాగాపెరిగింది. ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మానేరు, ప్రాణహిత నుంచి వస్తున్న వరదలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృత రూపం దాల్చింది.నదినీటిమట్టం నలభైఎనిమిది అడుగు లకు చేరడంతో రెండో ప్రమాదహెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతవాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక కడెం ప్రాజెక్టు పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులు కాగా ప్రస్తుతం 699.5 అడుగులకు చేరుకున్నది. ఇన్‌ఫ్లో మూడు లక్షల ఎనభైవేల క్యూ సెక్కులకుపైగా ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగేట్లను ఎత్తి నీటిని బయటకు వదిలేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. రెండు గేట్లు సాంకేతిక కారణాలతో లేపలేకపోయారు. దీంతో రెండులక్షల యాభైవేల క్యూసెక్కులకు మించి నీరు వదల్లేకపోతున్నారు. ప్రమాదపు అంచుల్లో ప్రాజెక్టు ఉండడంతో ముంపునకు గురయ్యేప్రాంతాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాండవాపూర్ వద్ద వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్త చర్యలుగా మంచిర్యాల, నిర్మల ప్రాంతాలకు రాకపోకలను నిలిపి వేశారు. వాస్తవంగా కడెం ప్రాజెక్టుకు సంబంధించి గత యేడాది జూన్ రెండోవారంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.అప్పుడు రెండు గేట్లు మొరాయించాయి.ఇన్‌ఫ్లో ఆరులక్షల ఎనభైవేల క్యూసెక్కులు దాటి, పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులకు మించి ఐదారు అడగులుపెరిగింది.అదృష్టవశాత్తు గండంతప్పింది. వెంటనే మరమ్మతులు చేసేందుకు చేసినహడావుడి అంతా ఇంతాకాదు. కానీ ఈసారికూడా రెండు గేట్లు మొరాయించడం అధికారుల సామర్థ్యానికి, శ్రద్ధకు,నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని చెప్పొచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు నదులను తలపిస్తున్నాయి.కొన్ని చోట్ల ఆరోడ్లను దాటేందుకుప్రయత్నించి వరదలో కొట్టుకుపోయిన సంఘటనల గూర్చి సమాచారం అందుతుంది. భద్రాది కొత్తగూడెం జిల్లా మొలకపల్లి మండలం పాములేరువాగు దాటేక్రమంలో సీతమ్మ అనే మహిళ కొట్టుకపోగా ఆమె కుమార్తె చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలను కాపాడుకుంది.అదే జిల్లాలో దుప్పితోగు వాగు దాటేందుకు ప్రయత్నిస్తూ ఒక ఆటోడ్రైవర్ ఆటోతోసహా వరదలో కొట్టుకుపోయాడు. మొత్తంమీద బుధవారం ఆకాశం చిల్లులు పడినట్లుగా ఒక్కసారిగావర్షాలు విరుచుకుపడ్డాయి. అయితే ఈ వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి.ఒక జిల్లాలో కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని గ్రామాల్లో చిరుజల్లులకే పరిమితమవుతున్నాయి. ఇందుకు కారణాలు ఎల్‌నినో వల్లేనని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు వేడెక్కడం మూలంగా ఉద్భవించే ఎల్‌నినోతో ప్రపంచవ్యాప్తంగాఉష్ణోగ్రతలు, వర్షపాతాల తీరుతెన్నులు మారిపోతాయి. కొన్నిచోట్ల కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు కోరలు చాస్తాయి. ఇండియాలో 2001 నుంచి 2020 మధ్యకాలంలో తొమ్మిది ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొంటే వాటిలో నాలుగేళ్ల కరవులు కాగా మిగిలినవి అతివృష్టికి కేంద్రాలయ్యాయి. మరో రెండు రోజులపాటు ఈఅతివృష్టి కొనసాగే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు చేస్తున్న హెచ్చరికలు జనాన్ని వణి కిస్తున్నాయి. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు కుంభవృష్టి సంభవిస్తే ప్రాజెక్టుల పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అవసరమైన అన్ని చర్యలకు రాజకీయాలకు అతీతంగా నేతలు నడుంకట్టాలి. ఆ బాధ్యతను పాలకులపైనే వదలిపెట్టకుండా స్థానిక ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ముందుకువచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయసహకారాలు అందించాలి.



వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

సామ్ లెవన్‌సన్



తమకు సంబంధించిన విషయాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించే కళే రాజకీయాలు.

సాల్ వాలేరి

# ప్రకృతి సహజత్వాన్ని కాపాడలేమా?

ఎన్ని విపత్తులు సంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్య వసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమాన వాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి.



సుంకవల్లి సత్తిరాజు

శాస్త్రవేత్తలు ఇతర గ్రహాలపై ఎన్ని పరిశోధనలుచేసినా, ఆయా గ్రహాలపై జీవముందో లేదో భవిష్యత్తులో మానవాళి ఆవాసానికి ఇతర గ్రహాలు అనుకూలమో కాదో ఇంతవరకు సరైన నిర్ధారణకు రాలేకపోయారు.మానవ మనుగడకు ఆధారమైన భూగ్రహాన్ని కాదని,గాలి, నీరు లేని గ్రహాలపై పరిశోధనలకు ఇప్పటికే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అగ్రరాజ్యాలు ఎన్నో బిలియన్ల డాలర్లను ఖర్చుచేయడం జరిగింది. మానవ నివాసయోగ్యమైన భూమిని వదలిపెట్టి, జీవరాశుల ఉనికికి ప్రతికూలమైన ఇతర గ్రహాలపై, నిజమో కల్పితమో తెలియని గ్రహాంతర వాసుల గమనంపైన దృష్టి సారించడం హాస్యాస్పదమే కాగలదు. ఇంకా ఈ భూ ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆకలి, దరిద్రం, అనారోగ్యం వంటి సమస్యలతో అలమటిస్తున్నాయి. ఒకవైపు భూమి కలుషితాలతో నిండిపోతున్నది.భూవాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. గాలిలో నాణ్యత తగ్గిపోతున్నది. ప్రకృతిలో అనేక అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తున్నాయి. పర్యావరణం ఛిద్రమైపోతున్నది. మానవ ప్రేరిత తప్పిదాలతో భూగోళం భగభగమండుతున్నది. ఇలాంటి భయంకరమైన పరిస్థితులను చక్కదిద్దకుండా, అంతరిక్షంలో నివాసాలు ఏర్పటు చేసుకోవాలని ఆరాటపడడం, ఊహల్లో తేలియాడడం నేల విడిచి సాము చేయడమే. త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడటమే కాగలదు. భూగోళం మానవాళికే కాకుండా సకల జీవరాశులకు ఒక వరం. చుట్టూ కొండలు, కోనలు, సెలయేళ్లు, నదీ నదాలు, సముద్రాలు, అడవులు, గాలి, నీరు వీటిమధ్య వేలాది జీవరాశులు తమ మనుగడ సాగిస్తున్నాయి. ఈ భూమిపై అనేక వనరులున్నాయి. జీవించడానికి తగిన పరిస్థితులున్నాయి. ఈ భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన ఒక అద్భుతమైన ఏర్పాటు ఉంది. ఇది ప్రకృతిలో ఒక భాగం. మనం నివసిస్తున్న భూగోళం ఇతర గ్రహరాశుల కంటే విభిన్నమైనది. విశిష్టమైనది. ఇతర గ్రహాల్లో లేని వాతావరణ అనుకూలతలు భూమిపై ఉన్నాయి. జీవరాశుల మనుగడకు భూమి ఆధారం. కోటాను కోట్ల జీవులతో, అనేక భౌతిక, రసాయనిక పదార్థాలతో నిండు కుండలా అగుపించే ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం. అలాకాకుండా ప్రకృతిని విధ్వంసం చేసి, ఏదో సాధించాలని తపనపడితే అది ప్రళయానికి మూలకారణమవుతుంది. ఈ సువిశాలమైన ధరిత్రిపై కేవలం 0.01 శాతం మాత్రమే మానవ సమూహముంది. ఇంత స్వల్పస్థాయిలో ఉన్న మనం ప్రకృతిలో 90 శాతంపైగా ఇమిడి ఉన్న ఇతర జీవరాశులను, సహజ వనరులను వాటి మనుగడకు అవసరమైన పరిస్థితులను నాశనం చేస్తూ భూగోళంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. ప్రకృతిలో జీవవైవిధ్యం నాశనం చేయడం వలన అడవులను, నరికివేయడంవలన, మానవ అవసరాల కోసం ప్రకృతిలోని సహజ సిద్ధమైన రక్షణను విచ్ఛిన్నం చేయడం వలన భూతలం వేడెక్కి అనేక జీవరాశులు నశించిపోతున్నాయి. చెరువులను విధ్వంసం చేయడం, ఆకాశాన్నంటే భవనాలను నిర్మించడం వలన వివిధ రకాల కాంక్రీటు నిర్మాణాల వలన చినుకుపడితే చాలు నీరుపోయే మార్గం లేక మహానగరాలు మునిగిపోతున్నాయి. చెట్లను నరికేయడం, చెరువులను ధ్వంసం చేయడం, అవసరం లేకపోయినా ఆర్భాటం కోసం ఆకాశ హర్మ్యాలను నిర్మించడం, భూమిని క్రమక్షయానికి గురిచేయడం వంటి విధ్వంస చర్యలను నిలువరించకపోతే రాగల విపత్కర పరిణామాలు వర్ణనాతీతంగా ఉంటాయి. మానవ ఆధిక్యత, ఆధిపత్యం బయోడైవర్సిటీని నాశనం చేస్తున్నది. ప్రకృతి ప్రసాదించిన వనరులను విచ్చలవిడిగా వినియోగించడం, మానవ ఆవాసాలకు పచ్చని పుడమిని విధ్వంసం చేయడం అజ్ఞానం. ప్రకృతి ఒక అక్షయపాత్ర లాంటిది. బంగారు బాతు లాంటిది. ఎన్నో సహజ సంపదలను స్వార్థబుద్ధితో ఒకేసారి కబళించాలని యోచన చేయడం వినాశనానికి హేతువు. ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే మనతోపాటు అన్ని జీవరాశులు మనుగడ సాగించాలి. ఈ ప్రకృతిలో ప్రతీ




జీవరాశికి ఒక ప్రత్యేకత ఉంది. అయితే మానవ విధ్వంస కార్యకలాపాల వలన, కాలుష్య కారకాల వలన అనేక జీవరాశులు అంతర్థానమైపోయాయి. మరికొద్ది సంవత్సరాల్లో మిగిలిన జీవజాలం కూడా ఈ భూమిపై మనుగడ సాగించే పరిస్థితులుండవు. మనం నివసించే భూమి పర్యావరణ, వాతావరణ మార్పుల ఫలితంగా మానవ నివాసానికి ప్రతికూలంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిపై, పర్యావరణంపై, భూగ్రహ పరిరక్షణపై అవగాహన పెంపొందించి రాబోవు విపత్తును నిలువరించాలనే ఉద్దేశ్యంతో పలు అంతర్జాతీయ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం ప్రతి యేటా జులై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నాం. జీవ వైవిధ్యానికి, అటవీ సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ వంటి సంస్థలు ప్రకృతి పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి సంకల్పించడం హర్షదాయకం. దీనితోపాటు అన్నిదేశాల ప్రభుత్వాలు ప్రకృతి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందమైన ప్రకృతిలో మమేకమైన మనం ప్రకృతి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ పర్యావరణాన్ని కలుషితం చేయడం పచ్చదనాన్ని నిర్వీర్యంచేస్తూ, హానికారక రసాయనాల మధ్య అత్యంత సౌకర్యవంతంగా జీవిస్తున్నామనే భ్రమలో ఉన్నాం. కోట్ల సంఖ్యలో రోడ్లపై తిరిగే వాహనాలు బిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను వెదజల్లుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం మానవ జీవితాలకు మరణశాసనం లిఖిస్తున్నాయి. శాస్త్ర విజ్ఞానం వలన రూపొందించబడ్డ అనేక యంత్రాలు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, వ్యవసాయంలో, పరిశ్రమల్లో వినియోగించే రసాయనాలు అత్యంత హానికరమైన కాలుష్యాన్ని వెదజల్లుతూ, వాతావరణాన్ని కలుషితం చేస్తూ, పర్యావరణానికి, ప్రకృతికి చేటు తెస్తున్నాయి. ఆరోగ్యవంతమైన ప్రకృతిలో అనారోగ్యవంతమైన కాలుష్యాన్ని నింపి స్వీయ వినాశనాన్ని కొనితెచ్చుకుంటున్నమానవ ఆలోచనల్లో మార్పురావాలి. ప్రస్తుతం ఎనిమిది బిలియన్ల జనాభాకు సరిపడా వనరులను ప్రకృతి నుండి వినియోగించడం వలన వనరుల కొరత ఏర్పడుతుంది. మానవ విజ్ఞానమే ఇందుకు తగిన పరిష్కారం అన్వేషించాలి. ప్రకృతికి హానికలిగించని రీతిలో సైన్స్ పరిశోధనలు సాగాలి. అనవసరమైన,కృత్రిమమైన జీవన పద్ధతులకు స్వస్తి చెప్పాలి. ప్రకృతికి హాని కలిగించని సహజ సిద్ధమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపి, సముద్ర జీవులను రక్షించడంద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. అలాగే మానవాళికి శాపంలా మారిన కాలుష్య భూతాన్ని నిలువరించాలి. మానవ చర్యల వలనే అధిక శాతం కాలుష్యం ఏర్పడుతున్నది. మనం వినియోగించే శిలాజ ఇంధనాల వలన విపరీతమైన కాలుష్యం ఏర్పడుతున్నది.ప్రకృతిలో సహజంగా లభించే గాలి,సూర్యకాంతిని వినియోగించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. పునరుత్పాదక శక్తివనరులు ఎప్పటికీ తరగవు. పునరుత్పాదక శక్తివనరులను వినియోగించి అతి తక్కువఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. పచ్చని ప్రకృతి జీవకోటి మనుగడను, జీవజాతికి నెలవైన ధరిత్రిని పదికాలాలపాటు పదిలంగా కాపాడగలదు. కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న మానవాళిని కాపాడాలంటే విరివిగా మొక్కలను పెంచాలి. అడవులను సంరక్షించాలి.ప్రపంచంలో సుమారు పదిబిలియన్ల ఎకరాల అటవీప్రాంతం ఉంది. భారతదేశ భూభాగంలో సుమారు 25శాతం అటవీ విస్తీర్ణం కలదు. ప్రతిసంవత్సరం ప్రపంచంలో పది మిలియన్ల హెక్టార్లలో అడవులను నరికివేయడం వాటిస్థానంలో సగం అడవులను పెంచడం జరుగుతున్నది. అంటే యేటా సగం అడవులను విధ్వంసం చేస్తున్నాం.ఇలాంటి ప్రకృతి విధ్వంస కార్యకలాపాలను అరికట్టాలి. మనం సైన్స్ అందించిన ఫలితాలను ఆస్వాదిస్తూ, ప్రకృతిలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని తృణీకరిస్తున్నాం. దాని ఫలితమే కృత్రిమ జీవన విధానం. స్వార్థం, సమూహం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసంవినియోగపడితే అలాంటి స్వార్థంఇతర మానవ జాతికిఉపద్రవంగా మారడంఖాయం.ఎన్ని విపత్తులుసంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్యవసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమానవాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి. ●

# ప్రజావాక్కు



## దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

**ఎక్కడైనా,** ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి కొంతకాలంపాటు ఎదురులేకుండా తమ పలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్లమనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాల కోసం రాజకీయవాదులు ఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరి వల్ల దేశానికి కలిగేనష్టం అపారమైనది.ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సృజనాత్మకతను పెంపొందించాలి

**సృజనకూ,** చదువుకూ అవినాభావ సంబంధంఉంది. సృజనను పెంచేదే చదువు.కాబట్టి రెండూ ఏకకాలంలో సాగాలి. పూర్వకాలంలో గురుకుల విద్యా విధానంలో ఈ విధమైన విద్యావ్యవస్థ ఉండగా బ్రిటిష్ వారి కాలంలో వారి అవసరాలకోసం భారతీయులను గుమాస్తాలుగా తయారు చేయడానికి అనువైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కొద్ది మార్పులతో అదే విద్యావిధానం కొనసాగుతుండడం దురదృష్టకరం. ఎల్‌కెజి నుండి ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలే లక్ష్యంగా విద్యాబోధన సాగుతోంది. ఆటపాటలకు, సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలు వంటి సాఫ్ట్ స్కిల్స్‌కు తిలోదకాలిచ్చి ర్యాంకులు, మార్కులు తెచ్చిపెట్టే బట్టీ విద్యావిధానం అమలులో ఉన్నంతవరకు విద్యార్థులకుఎటువంటి ప్రయోజనంకలగదు.పరిశ్రమల్లో నైపుణ్యం కావాలంటున్నారు.ఐఐటి,ఎన్‌ఐటివంటి ఉన్నతవిద్యాసంస్థలో తప్పితే నైపుణ్యం పెంచేచదువులు కానరావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## జాబ్ క్యాలెండర్‌లోనే ఉద్యోగాలు!

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదులసంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు.మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడినుంచి వచ్చాయో ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

## ఆలులేదు చూలు లేదు..

**తెలంగాణ** శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిస్తే, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఇందులో ఏ అనుమానం లేదు. ఒకవేళబిజెపి గెలిస్తేఅధిష్టానంఅందరికి ఆయోగ్యమైనవారిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపికచేస్తుంది. అందుకు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఎదురు చెప్పరు. అయితే ఓ.కె అంటారు. ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకటి గెలిస్తే ఏ గొడవా ఉండదు. అదే కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని నాక్కావాలంటే నాకావాలని పదిమంది పరిగెత్తుకు వస్తారు. వారిలో ఒకరిని ఎంపిక చేయడానికి అధిష్టానానికి ఎంతకాలం పడుతుందో తెలియదు.ఎంపిక చేసిన అభ్యర్థి కొందరికి నచ్చడు. దాంతో అసమ్మితి, అసంతృప్తి విమర్శలు షరా మామూలుగా మొదలవుతాయి. ఈ గొడవలతో పాలన గాడి తప్పుతుంది. రాజకీయసంక్షోభం తలెత్తుతుంది. యేడాది తిరిగేసరికి ముఖ్యమంత్రి మార్పు జరుగుతుంది. కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే ఇంత కథ ఉంటుంది. అయినా ఇప్పుడే ఎందుకు ఈ చర్చ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వర్షాలు.. జాగ్రత్తలు

**కాలానుగుణంగా** దేశవ్యాప్తంగా వర్షాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో అదే రీతిలో ఇబ్బందులూ చూస్తాం.ఏ పని ప్రారంభించాలన్నా అవాంతరాలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రోజూ విద్యుత్ అంతరాయాలుఏర్పడతాయి.ఇక ముఖ్యంగా చెప్పాలంటే విద్యుత్‌స్తంభాలతో ప్రమాదాలు జరుగుతాయి. ఏదో చోట విద్యుద్ఘాతాలు సంభవిస్తుంటాయి.వాన నీటిలో నడుస్తూ వెళ్తున్నప్పుడు కరెంటు స్తంభాలు అనుకోకుండా తాకినప్పుడు, విద్యుత్ తీగల కింద నిల్చున్నప్పుడు తెగిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.ఇందులో జనం నిర్లక్ష్యం,అశ్రద్ధ, చిన్నపిల్లల ఆటలు, తప్పిదాలు, ఇతర కారణాలతో అవి ప్రాణాలు బలి తీసుకునే యమపాశాలవుతున్నాయి. ఈ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

**మన ఊరు** మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడోవంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధన సంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

# కాలేయ వ్యాధి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతి పెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించడంలో, శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం ప్రతి యేటా జులై 28న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.వైరల్ హైపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హైపటైటిస్ నిర్మూలించేలా ప్రపంచ నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హైపటైటిస్‌తో బాధపడుతున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హైపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజు జులై 28 నాడు జరుపబడుతుంది. ప్రతి సంవత్సరం 100కిపైగా దేశాలలో ప్రదర్శనలు,ప్రచారాలు, కచేరీలు, టాక్‌షోలు, ఫ్లాష్‌మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. 2004 అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్,బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హైపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేర్వేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగులసమూహాల సహకారంతో ప్రపంచ హైపటైటిస్ అలయన్స్ సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయవ్యాధి దినోత్సవంగా ప్రకటించింది.కాలేయవ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్‌లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్‌బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజైన జులై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ ప్రతిపాదించాడు. 2010 మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జులై 28న ప్రపంచకాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించబడింది.కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావి తం చూపిస్తుంది. ఈ వ్యాధితీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికిగురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22శాతం మంది 30 ఏళ్ల లోపు వారుంటే 40 యేళ్లలోపు వారు 25.8శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60యేళ్లలోపువారు 21.74 శాతం ఉండడంగమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్‌ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస బరువుతో ఉన్నవారు, ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. ఇలా ప్రతి పది మందిలో ఐదారుగురు ఈసమస్యతో బాధపడుతుండడం ఆందోళన కలిగించే అంశం. కాలేయ మార్పిడి తప్పనిసరైన పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా,వయసు, బ్లడ్ గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు.ఒకవేళ మ్యాచ్ అయినాప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించినస్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వఉంచిన ఆహారపదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ కొవ్వులు, కృత్రిమ చక్కెరలుంటాయి. ఇవి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపించగలవు. ఊబకాయం,అస్తవ్యస్త జీవక్రియలు, జీర్ణాశయ పనితీరు మందగింపు,మూత్రాశయ సంబంధిత సమస్యలు,రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చుమీరడం, రక్తపోటు,హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికికారణం అవుతుంటాయి.ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్నికలిగించి ఫైబ్రోసిస్‌కుదారితీస్తుంది. ముఖ్యంగా డీప్‌ఫ్రైచేసిన నిల్వఉంచి ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధికకొవ్వులు పేర్కొనిపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. నోటిద్వారా తీసుకున్న ఏఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదోఒక రూపంలో చేరుతుంది.కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణధాన్యాలు,ప్రోటీన్లు,పాల పదార్థాలు, పండ్లు,కూరగాయలు,ఆరోగ్యకర కొవ్వుపదార్థాలు తీసుకోవడంతో కాలేయం ఆరోగ్యంగాఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు. ●

# పేదరిక నిర్మూలనకు ఎన్నో సవాళ్లు

డి.జె మోహనరావు

ప్రాచీన కాలంలో ప్రజల పేదరికాన్ని గణించడంలో కేవలం కూడు, గూడు, గుడ్డ అంటే పొట్ట నింపుకోవడానికి తిండి, తలదాచుకోవడానికి ఇల్లు, ఒళ్లు కప్పుకోడానికి బట్ట, ఈ మూడు కారకాలు మాత్రమే ప్రధాన భూమిక పోషించాయి. కాలక్రమేణా మనిషి అవసరాలు పెరగడం వలన ఆధునిక సమాజంలో పేదరికాన్ని అంచనా వేయడంలో మరికొన్ని పరిశీలనలను చేర్చవలసి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పేదరికాన్ని లెక్కించడంలో 2010 సంవత్సరం నుండి యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యు.యన్.డి.పి), ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా బహుమితీయ పేదరిక సూచిక (గ్లోబల్‌మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ -యం.పి.ఐ) నివేదికలను ప్రతీ సంవత్సరం విడుదల చేస్తున్నాయి. 2023 సంవత్సరానికి గాను జులై 11వ తేదీన నివేదికను విడుదల చేశాయి. ఈ నివేదిక ప్రధానంగా ఒక కుటుంబ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఈ మూడింటిలో మరికొన్ని సూచికలు ఉన్నాయి. అవి ఆరోగ్య కొలమానంలో పిల్లల మరణాలు, పోషణ అనే రెండు సూచికలు, విద్యా కొలమానంలో పాఠశాల విద్యాసంవత్సరాలు, పాఠశాల హాజరు అనే రెండు సూచికలు, జీవన ప్రమాణ కొలమానంలో వంటచెరకు,పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్,గృహం, ఆస్తులు అనే ఆరు సూచికలు కలవు. మొత్తం 10సూచికలను ఆధారంగా చేసుకొని కుటుంబ పేదరికాన్ని లెక్కిస్తారు. ఈ పది సూచికాలలో మూడింట ఒక వంతు లేదా అంతకంటే ఎక్కువ కోల్పోయినట్లయితే వారు బహుమితీయంగా పేదవారిగా ఒక సగం లేదా అంతకంటే ఎక్కువ సూచికలను కోల్పోయిన వారు తీవ్ర బహుమితీయ పేదరికంలో జీవిస్తున్నారని లెక్కిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల పేదరిక స్థితిగతులను గణించి నివేదికను విడుదల చేశారు.మొత్తం 6.1 బిలియన్ ప్రజల్లో 1.1 బిలియన్ల (18శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8 శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9 శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు,అరబ్ దేశాల్లో 53 మిలియన్లు, లాటిన్ అమెరికా, కరేబియాన్ దేశాలలో 33 మిలియన్లు,



యూరప్ మధ్య ఆసియా దేశాలలో రెండు మిలియన్ల మంది పేద ప్రజలు ఉన్నారు. ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్పఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566మిలియన్లు మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే! 84 శాతం మది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉంది. భారతదేశంతోసహా 25దేశాలు 15 సంవత్సరాలలో తమ గ్లోబల్ యం.పి.ఐ విలువలను విజయవంతంగా సగానికి తగ్గించాయి. ఈ దేశాల్లో కంబోడియా, చైనా, కాంగో, హోండురాస్, ఇండియా, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం ఉన్నాయి. అయితే కొవిడ్-19 మహమ్మారి కాలంలో సమగ్ర డేటాలేకపోవడం తక్షణ అవకాశాలను అంచనావేయడంలో సవాళ్లను కలిగిస్తుంది. 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-2006లో 44.3శాతం నుండి 2019-2021 లో 11.8శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5 శాతం నుండి 1.5శాతానికి తగ్గాయి. తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు వెనుకబడిన వారిశాతం ఈకాలంలో 16.4 నుండి 2.7కి,విద్యుత్ (29 శాతం నుండి 2.1 శాతానికి), గృహ నిర్మాణ 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు,సామాజిక ఆర్థిక సమూహాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతోసహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర సామాజిక అభివృద్ధి పథకాలు అయిన మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, గ్రామీణ కౌసల్య యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన, మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలనా పథకాలు అమలు చేయడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. ఈ సంవత్సరంలోనే మనదేశ జనాభా చైనాను అధిగమించింది. పేదరికం పెరగకుండా ఉండాలంటే మన ముందు ఎన్నోసవాళ్లు ఉన్నాయి. 2030నాటికి ప్రతిచోటా పేదరికాన్ని అన్నిరకాలుగా అంతంచేయాలని నివేదికలో తెలిపారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




## బెంగళూరు ఉగ్రవాదులను సిసిబికి అప్పగించాలి: ప్రత్యేక కోర్టు ఆదేశాలు

**బెంగళూరు, జులై 27:** బెంగళూరులో ఇటీవల జరిగిన వరుస బాంబు పేలుళ్ల కుట్రలో అరెస్టు అయిన ఐదుగురు అనుమానిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను 10 రోజుల పోలీసు కస్టడీకి తరలించాలని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. జూన్ 19న హెబ్బాళ సమీపంలోని సుల్తాన్ పాళ్యకు చెందిన సయ్యద్ సుహైల్ ఖాన్ ఇంటిపై బెంగళూరు సిసిబి పోలీసులు దాడులు చేశారు. తర్వాత పులకేశి నగర్కు చెందిన సోహైల్, మహ్మద్ ఫైజల్ రబ్బానీ, కొడిగేహళ్లికి చెందిన మహ్మద్ ఉమర్, జహీద్ తబ్రేజ్, ఆర్టీ నగర్కు చెందిన సయ్యద్ ముదసిర్ పాషాలను బెంగళూరు సిసిబి పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం బెంగళూరు సిసిబి అధికారులు అతడిని 7 రోజుల పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఆ కేసులో విచారణ నిమిత్తం జైలులో ఉన్న 2008 బెంగళూరు వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితుడు నసీర్ను అరెస్టు చేసేందుకు బాడీ వారెంట్ జారీచేయాలని కోరుతూ బెంగళూరు సిసిబి పోలీసులు ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం నసీర్ను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది. ఐటీహబ్ బెంగళూరును చాలాకాలం నుంచి ఉగ్రవాదులు టార్గెట్ చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంతకుముందు కూడా బెంగళూరులో వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. ఐటీహబ్ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే మన ఉనికిని చాటుకున్నట్లు అవుతుందని ఉగ్రవాదులు బెంగళూరును టార్గెట్ చేసుకునే అవకాశముందని గతంలో పోలీసు అధికారులు అనుమానం వ్యక్తంచేశారు.



## మణిపూర్ విద్యార్థులకు.. ఢిల్లీ పాఠశాలల్లో అడ్మిషన్లు!

**న్యూఢిల్లీ, జులై 27:** హింసతో మణిపూర్ అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి పిల్లల భవిష్యత్తుపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలోని వివిధ పాఠశాలల్లో మణిపూర్ బాధిత పిల్లలకు తాత్కాలికంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. ప్రవేశాలు సులభతరం చేసేలా విద్యాశాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీచేసింది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఈ అడ్మిషన్లను ఇవ్వనున్నారు. పిల్లలకు ప్రవేశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చింది. అయితే మణిపూర్ ప్రభుత్వం లేదా సిబిఎస్ఇ జారీచేసిన మార్క్ షీట్ల ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. దీంతోపాటు వారికి నివాస రుజువు పొందడానికి సహాయం చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించింది. స్టూడెంట్ ఆర్గనైజేషన్ అడ్మిషన్ కోసం ఎన్సీఈఆర్టీ, డిడిఇలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అడ్మిషన్ డైరెక్టర్ నందిని మహరాజ్ అధ్యక్షతన జులై 5న జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాలలకు అనుగుణంగా విద్యార్థులకు వారి కుటుంబాలకు సలహాదారుగా ఐఐజిల సేవలు అందిస్తుంది. వీరితో పాటు సెకండరీ విద్యార్థులకు కూడా అడ్మిషన్ ఇవ్వనున్నారు. అవసరమైన పత్రాలు లేని విద్యార్థులతో ఫోన్లో సంప్రదించి అడ్మిషన్లు కల్పించాలని డిడిఇ, ఎస్ఏ ఓఎస్లను విద్యాశాఖ ఆదేశించింది. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ ఇంఛార్జ్ ఉంటారు.



## ఎట్టకేలకు ఇడి డైరెక్టర్ పదవీకాలం పెంచిన సుప్రీంకోర్టు

### సెప్టెంబరు 15దాకా కొనసాగనున్న సంజయ్ మిశ్రా

**న్యూఢిల్లీ, జులై 27:** ప్రజలు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇడి) డైరెక్టర్ సంజయ్కుమార్ మిశ్రా పదవీకాలాన్ని సెప్టెంబరు 15 వరకు పొడిగించామని సుప్రీంకోర్టు గురువారం ప్రత్యేక విచారణ సందర్భంగా పేర్కొన్నది. అయితే..ఇడి డెరెక్టర్గా మిశ్రా కొనసాగడం చెల్లదని, అలాగే చట్టవిరుద్ధమని ఈ నెల11న కింది కోర్టు తీర్పు చెప్పింది. అంతేకాకుండా ఈనెల 31వ తేదీన పదవి నుంచి తప్పుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే..సరిగ్గా తుదిగడువుకు నాలుగురోజుల ముందు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అత్యవసర దరఖాస్తును దాఖలు చేసింది. దేశానికి కీలకమైన తరుణంలో ఇడి డైరెక్టరుగా మిశ్రా అవసరం ఎంతగానో ఉందని, ఫైనాన్షియల్ ఆక్షన్ టాస్క్ఫోర్సు (ఎఫ్ఎటిఎఫ్)ను సమర్థవంతంగా కొనసాగించడానికి ఆయన పదవిలో ఉండడంఅవసరమని కేంద్రప్రభుత్వం ఆ దరఖాస్తులో పేర్కొన్నది.ఆయన వచ్చే అక్టోబరు 15వరకు పదవిలో కొనసాగేలా సుప్రీంకోర్టు అనుమతించాలని కోరింది. మిశ్రా ఇప్పటికే మూడోసారి పొడగింపులో ఉండటమేకాక, ఇడి చీఫ్గా ఐదవ యేడాది కొనసాగుతున్నారు. ప్రస్తుతం దేశం అంతర్జాతీయ గౌరవం ప్రమాదంలో పడిందని కేంద్రం సుప్రీంకోర్టులో విజ్ఞప్తి చేసింది. సాధారణ పరిస్థితుల్లోనైతే ఒకసారి కోర్టు మిశ్రా కొనసాగింపు చట్టవిరుద్ధమని ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు స్వీకరించేది కాదన్నారు. కానీ, ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని స్పెషల్ బెంచ్ మిశ్రాను వచ్చే సెప్టెంబరు 15వరకు ఇడి డైరెక్టరుగా కొనసాగేందుకు అనమతి ఇచ్చింది.ఈ బెంచ్లో జస్టిస్లు విక్రమ్నాథ్, సంజయ్ కరోల్ ఉన్నారు. మిశ్రాకు ఇడి డైరెక్టరుగా ఇదే చివరి అవకాశమని, ఇకనుంచి కేంద్రం నుంచి పొడిగింపుపై ఎటువంటి దరఖాస్తులను అనుమతించబోదని సుప్రీంకోర్టు స్పెషల్ బెంచ్ స్పష్టం చేసింది. అంతేకాకుండా వచ్చే సెప్టెంబరు 15-16 అర్ధరాత్రితో మిశ్రా పదవీకాలం ముగుస్తుందని పేర్కొన్నది.

## దేశంలో కరోనా తాజా కేసులు-42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై27:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి.మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,49,95,434కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,067 మంది కోలుకోగా 1452మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,101కి చేరగా,80,21,475మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,095కిచేరింది.అందులో 68,34,137 మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

# శరణార్థులకు ఖలిస్థానీ ముసుగు.. శిక్షణనిస్తున్న యుకె న్యాయవాదులు

**లండన్, జులై 27:** భారత్ నుంచి అక్రమంగా యుకేలోకి ప్రవేశించిన శరణార్థులకు ఆ దేశంలో ఆశ్రయం కల్పించేందుకు స్థానిక న్యాయవాదులు ఖలిస్థానీ ముసుగు తొడుగుతున్నారని డెయిలీ మెయిల్ పత్రిక వెల్లడించింది. శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు రూపొందించిన చట్టాల్లోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ఇందుకోసం డెయిలీ మెయిల్ పత్రిక ప్రత్యేకంగా రహస్య ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. సముద్రమార్గం ద్వారా చిన్న పడవల్లో యుకెకు చేరుకున్న భారతీయులకు స్వదేశంలో ప్రాణహాని ఉందని కోర్టులను నమ్మిస్తున్నట్లు తెలిపింది. 'భారత్ నుంచి యుకెలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి వేర్వేరు కారణాలను సాకుగా చూపి, వారి ప్రాణాలకు భారత్లో ముప్పు ఉందని బ్రిటన్లోని న్యాయస్థానాలను నమ్మిస్తున్నారు. ఇందుకోసం కుల, మతాంతర ప్రేమ వ్యవహారాలు, ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం, స్వలింగ



సంపర్కులు కావడం, ఖలీస్థాన్కు మద్దతు పలకడం, రైతుఆందోళనల్లో పాల్గొనడం వంటి వాటిని కారణాలుగా చూపుతున్నారు. అక్రమంగా వలస వచ్చిన వారిని యుకె న్యాయస్థానంలో ప్రశ్నించినప్పుడు, పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణం చెప్పాలని న్యాయవాదులు సూచిస్తున్నారు' అని సదరు పత్రిక తెలిపింది.

ఇందుకోసం న్యాయవాదులు ఒక్కో శరణార్థి నుంచి 5వేల నుంచి 10వేల పౌండ్లు వసూలు చేస్తున్నారని వెల్లడించింది. యుకెలో ఆశ్రయం పొందాలంటే శరణార్థులు పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణాన్ని న్యాయమూర్తి ఎదుట చెప్పేలా వారికి శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 40కిపైగా న్యాయ సంస్థలపై యుకె అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఈ పత్రిక కథనాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ట్విట్టర్లో షేర్చేశారు. 'లేబర్ పార్టీ, న్యాయవాదులు, క్రిమినల్ గ్యాంగ్లు అన్ని ఒకేవైపు ఉన్నాయి. చట్టవిరుద్ధంగా శరణార్థులను దేశంలోకి తీసుకొచ్చే వ్యవస్థను వారు ప్రోత్సహిస్తున్నారు' అని ట్వీట చేశారు. ఈ ట్వీట్పై బ్రిటన్ బార్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తంచేసింది.'ప్రధాని వ్యాఖ్యలు యుకె న్యాయవాదులు, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. బార్ కౌన్సిల్ పరిధిలోని న్యాయవాదులు ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం' అని బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ శామ్ టౌల్ఎండ్ తెలిపారు.

## 'గృహలక్ష్మి'కి పోటెత్తిన మహిళలు.. 6 రోజుల్లో 60 లక్షల దరఖాస్తులు

**బెంగళూరు, జులై 27:** కర్ణాటక ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. సగటున రోజుకు 10 లక్షల మంది ఈ స్కీమ్కు దరఖాస్తు చేసుకొంటున్నారు. పథకాన్ని ప్రారంభించిన తొలి ఆరు రోజుల్లోనే 60లక్షల మందికి పైగా గృహలక్ష్మికి అప్లికేషన్లు సమర్పించారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. జులై 19న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య గృహలక్ష్మి పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.28 కోట్ల మంది అర్హులైన మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని సిఎం తెలిపారు. అర్హులైన వారికి ప్రతి నెలా రూ.2వేలను ఇవ్వనున్నారు. అంటే యేడాదికి రూ.24వేలను మహిళలకు అందించ నున్నారు. గతవారం ఈ పథకం ప్రారంభం కాగా, తొలి ఆరు రోజుల్లోనే 62 లక్షల మంది దీనికి దరఖాస్తు




చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'ఈ పథకానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ వారాంతానికి 70లక్షల అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకుంటారని భావిస్తున్నాం' అని సీనియర్ అధికారి ఒకరు వెల్లడిచారు. అర్హులైన లబ్ధిదారులకు ఆగస్టు 16 తర్వాత నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ కానుందని సిఎం ఇప్పటికే చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఐదుగ్యారెంటీలు ప్రకటించిన విషయం విదితమే. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 200యూనిట్లు ఉచిత కరెంటు,మహిళలకు నెలకు రూ.2వేలు, బిపిఎల్ కుటుంబానికి ఉచితంగా పదికిలోలబియ్యం, నిరుద్యోగులకు రూ.3 వేలభృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలు కీలకమైనవి.

## రాజస్థాన్ సిఎం అలక.. ఆపై ప్రధానికి అలా ఆహ్వానం

**జైపూర్,జులై 27:** ప్రధాని కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమంలో తన ఆహ్వాన ప్రసంగానికి సమయం ఇవ్వనందున తాను కార్యక్రమానికి హాజరు కావడంలేదని ఈ విధంగా ట్విట్టర్లో మా ఆహ్వానాన్ని అందుకోండంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నరేంద్ర మోడీకి ఆహ్వానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, ఆయన వీలైనంత తొందరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. శిఖర్ వేదికగా కిసాన్ సమ్మాన్ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు రాజస్థాన్ విచ్చేశారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. అంతకు ముందు ఈ కార్యక్రమానికి షెడ్యూలును విడుదల చేసింది ప్రధాని కార్యాలయం. కానీ అందులో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ పేరు లేకపోవడంతో కోపగించి తాను కూడా ప్రధానిని ఆహ్వానించడానికి వెళ్లడం లేదని ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఇదే ట్విట్టర్ వేదికగా ప్రధానికి ఆహ్వానాన్ని తెలుపుతున్నానని అన్నారు.

అశోక్ గెహ్లాట్ తన సందేశంలో ఏమని రాశారంటే, గౌరనీయులైన ప్రధాన మంత్రి గారికి, మీ కార్యాలయం వారు కార్యక్రమానికి ముందుగా ఉండాల్సిన నా 3 నిమిషాల ఆహ్వాన ప్రసంగాన్ని తొలగించిన కారణంగా నేను స్వయంగా వచ్చి మీకు ఆహ్వానం తెలపలేకపోతున్నాను. అందుకే ఈ ట్విట్టర్ మాధ్యమం ద్వారా మీకు ఆహ్వానం తెలుపుతున్నానని, గడచిన ఆరు నెలల్లో ఏడో సారి పర్యటిస్తున్న మీరు అక్కడకు వచ్చి ఆహ్వానించి మీకు కొన్ని డిమాండ్లను తెలపాలని అనుకున్నాను. కానీ అది కుదరకపోవడతో ఈ



మాధ్యమం ద్వారా వాటిని మీ ముందుంచుతున్నానని ఐదు డిమాండ్లను రాశారు. దీనికి బదులుగా ప్రధాని కార్యాలయం స్పందిస్తూ, ప్రోటోకాల్ ప్రకారం మొదట షెడ్యూలులో మీ ఆహ్వాన ప్రసంగం చేర్చడం జరిగింది. కానీ మీ కార్యాలయం నుంచి మీరు కార్యక్రమానికి హాజరుకావడవం లేదని తెలిపారు. ప్రధాని గత పర్యటనల్లో మిమ్మల్ని ఆహ్వానించిన ప్రతిసారి మీకు హాజరయ్యారు. ఈ రోజు కార్యక్రమానికి కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. అభివృద్ధి కార్యక్రమాల ఫలకాల మీద కూడా ఈ మీ పేరును చేర్చడంజరిగింది. మీకు తగిలిన గాయం మిమ్మల్ని ఇబ్బంది పెట్టనంతవరకు మీరు కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానిస్తున్నామని రాసింది.

## మోడీ 'రెడ్ డైరీ' విమర్శలు,'రెడ్ టమాటా' అంటూ కౌంటర్ ఇచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**జైపూర్, జులై 27:** ఇటీవల కాలంలో రాజస్థాన్ రాజకీయాల్లో రెడ్ డైరీ కలకలం సృష్టిస్తోంది. రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ డైరీ ప్రస్తావన తెచ్చారు. అందులోని రహస్యాలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీని నాశనం చేస్తాయని ఆయన విమర్శలు గుప్పించారు. ఆ వ్యాఖ్యలకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని ఓ కల్పిత రెడ్ డైరీని చూడగలుగుతున్నారని, ఎరుపు రంగులో ఉన్న టమాటాలు, సిలిండర్లు మాత్రం ఆయనకు కనిపించడంలేదని గెహ్లాట్ బదులిచ్చారు. రెడ్ డైరీ అనేది ఊహాజనితమైంది. అసలు అలాంటి డైరీ ఏది లేదు. ఆయన రెడ్ డైరీని చూడగలరు. కానీ రెడ్ సిలిండర్లు, రెడ్ టమాటాలను చూడలేరు. ధరల భారంతో ఎర్రగా మారిపోయిన ప్రజల ముఖాలు కనిపించడంలేదు. ఎన్నికల్లో ప్రజలు ఆయన రెడ్ఫ్లాగ్చూపిస్తారు అంటూ స్పందించారు. ఇటీవల కాలంలో టమాటా ధరలు ఆకాన్నంటిన సంగతి తెలిసిందే. దాంతో వాటిని కొనుగోలు చేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్లో అవకతవకలకు సంబంధించి చైర్మన్



ధర్మేంద్ర రాఠోడ్ ఇంట్లో ఇడి, ఆదాయ పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించిన ప్పుడు ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సూచన మేరకు తాను రెడ్ డైరీని జాగ్రత్త పరిచానని రాజేంద్ర గుఢా తెలిపారు. అశోక్ గెహ్లాట్, ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ల సూచనలమేరకు డబ్బును ఎమ్మెల్యేలకు ఇచ్చానని రాఠోడ్ ఆ రెడ్ డైరీలో రాశారని వివరించారు. ఆ డైరీని రాఠోడ్ రాశారని, అందులో ముఖ్యమంత్రి ఆయన కుమారుడి పేర్లున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించిఅసెంబ్లీలో సొంత ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన రాజేంద్రసింగ్ను ఇటీవల గెహ్లాట్ కేబినెట్ నుంచి తొలగించారు.

పేదలపై పన్నిన కుట్రలను దాచిపెట్టేందుకు వారు తమ పేరును యూపిఎ నుంచి ఇండియాకు మార్చుకున్నారు. గతంలో అవక తవకలకు పాల్పడిన కంపెనీలు తమ పేర్లను మార్చినట్లుగా కాంగ్రెస్ దాని భాగస్వాములు పేరు మార్చుకున్నారు. ఉగ్రవాదం ముందు తలవంచుకున్నామనే మరకను తొలగించుకునేందుకు పేరు మార్చుకున్నారు. ఈ దేశ శత్రు వుల మాదిరిగా వారి తీరు ఉంది అని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పరిశోధక నౌకలో సాంకేతిక లోపం, సముద్రంలో చిక్కుకున్న సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు

**పనాజీ, జులై 27:** సముద్ర పరిశోధనల్లో భాగంగా కర్ణాటక తీరం నుంచి బయలుదేరి వెళ్లిన ఓ నౌక సాంకేతిక సమస్యతో మధ్యలో చిక్కుకుపోయింది. అందులో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్కు చెందిన 8 మంది శాస్త్రవేత్తలు సహా మొత్తం 36 మంది ఉన్నారు. విషయం తెలిసిన తక్షణమే రంగంలోకి దిగిన ఇండియన్ కోస్ట్ గార్డ్ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. సిఎస్ఐఆర్కు చెందిన పరిశోధక నౌక ఆర్వి సింధూ సాధన 8 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, 26 మంది సిబ్బందితో పాటు విలువైన పరికరాలు, ఇతర సామగ్రితో కర్ణాటకలోని కార్వార్ తీరం నుంచి పరిశోధన కోసం బయలుదేరింది. సముద్రంలోకి వెళ్లిన అనంతరం నౌక ఇంజిన్ ఫెయిల్ అయినట్లు సిబ్బంది గుర్తించారు. భారీగా ఇంధనం



సముద్రంలో లీక్ అవడంతో నౌక కదిలే పరిస్థితి కనిపించలేదు. దీనిపై సమాచారం అందుకున్న ఇండియన్ కోస్టిగార్డ్ తక్షణమే రంగంలోకి దిగింది. అత్యాధునిక సాంకేతికత కలిగిన నౌక సహాయంతో ఆ పరిశోధక నౌక ఉన్న ప్రాంతానికి చేరుకున్న ఐసిజి సహాయక చర్యలు చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ రెస్క్యూ కొనసాగించింది. పరిశోధక నౌకను గోవా తీరానికి తీసుకువస్తున్నామని అందులో ఉన్నశాస్త్రవేత్తలు, సిబ్బంది సురక్షి తంగా ఉన్నారని ఇండియన్ కోస్టిగార్డ్ డిఐజి కెఎల్ అరుణ్ వెల్లడించారు.

## మణిపూర్ ఘటనలపై ప్రధానిని దుయ్యబట్టిన రాహుల్



**న్యూఢిల్లీ, జులై 27:** ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలుచేశారు. తన భావజాలమే మణిపూర్ను తగులబెడు తోందని ఆయనకు బాగా తెలుసని, అందుకే ఆయన నోరు విప్పడం లేదని ఆరోపించారు. మోడీ కేవలం అతి కొద్దిమందికే ప్రధానమంత్రి అని దుయ్య బట్టారు. ఓ రాష్ట్రం తగుల బడుతూ ఉంటే, దేశ ప్రధానమంత్రి ఏదైనా చెబుతారని భావించి ఉంటారు. ప్రధాని కనీసం ఇంఫాల్ వెళ్లి, ప్రజలతో మాట్లాడతారని భావించిఉంటారు. మణిపూర్ రాష్ట్రానికి ప్రధానమంత్రి ఎందుకు వెళ్లడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదు తెలుసుకుంటే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకంటే నరేంద్రమోడీ కేవలం కొందరికి మాత్రమే, ఆరెస్సెస్కు మాత్రమే ప్రధానమంత్రి. మణిపూర్ గురించి ఆయనకు పట్టదు.ఆయన భావజాలమే మణిపూర్ను తగులబెడుతోందని ఆయనకు తెలు సు అంటూ రాహుల్ వీడియో సందేశంలో ప్రధానిని దుయ్యబట్టారు. తాజాగా బిష్ణుపూర్ సమీపంలోని మొయిరంగ్లో రెండు వర్గాల మధ్యతుపాకులతో ఘర్షణ జరిగింది. కాల్పు ల శబ్దాలు వినిపించాయని స్థానికులుచెప్పారు. ఘర్షణ జరిగిన చోటుకు సమీపంలోని గ్రామస్థులు హుటాహుటిన వేరే చోటికి పరుగులు తీసి, ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు.

## మణిపూర్కేసు సిబిఐకి!: విడియో తీసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, జులై 27:** మణిపూర్ మహిళల నగ్న వీడియో కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐకి అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘనటపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో తీసిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. అతని మొబైల్ ఫోన్ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కేసు విచారణను కూడా మణిపూర్ బయట చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలుస్తోంది. అసోంలోని న్యాయస్థానంలో ఈ కేసు విచారణను చేపట్టాలని కోరనున్నట్లు తెలిపాయి. మరోవైపు మణిపూర్లో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కేంద్ర హోంశాఖ మైతీలు, కుకీలతో సంప్రదింపులు పురోగతిలో ఉన్నట్లుగా తెలుస్తోంది.




## పుతిన్ కలల వంతెనపై దాడి చేసింది మేమే: అంగీకరించిన ఉక్రెయిన్

**కీవ్, జులై 27:** రష్యా-క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై గత యేడాది భారీ పేలుడు జరిగింది. దాంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ కలల వంతెన కొంతభాగం కూలింది. అప్పట్లో దాడి చేసింది తామేనని మొదటిసారి ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ మేరకు ఆ దేశ నిఘా సంస్థ బాధ్యత తీసుకుంది. ఉక్రెయిన్ నిఘా సంస్థ (ఎస్బియూ) చీఫ్ వాసిల్ మాల్యుక్ ఈ దాడి గురించి స్పందించారు. ఆయన మాటలు అక్కడి టివిలో ప్రసారం అయ్యాయి. 'మేం ఎన్నో ఆపరేషన్లు నిర్వహించాం. అందులో కొన్ని ప్రత్యేకమైన ఆపరేషన్లు ఉన్నాయి. వాటిలో మేం విజయం సాధించిన తర్వాత వాటి వివరాలు బహిరంగంగా చెప్పగలం. గత యేడాది అక్టోబర్ 8వ తేదీన క్రిమియా వంతెనపై జరిపిన దాడి అలాంటి వాటిలో ఒకటి. అలాగే మేం ఇతరుల చర్యల గురించి ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడం' అని మాల్యుక్ వెల్లడించారు. గత యేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ 70వ పుట్టిన రోజు చేసుకున్న మరుసటి రోజే క్రిమియా వంతెనపై దాడి జరిగింది. ఆ వంతెనపై ట్రక్కు బాంబు పేలడంతో సమీపంలోని రైలు వంతెనపై చమురు ట్యాంకర్లు మంటల్లో చిక్కుకొన్నాయి. ఆ దాడి తీవ్రతకు వంతెన కొంతభాగం కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు అప్పట్లో అధికారులు వెల్లడించారు.అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన ఈ నల్ల సముద్రంపై ఆధిపత్యంకోసం తీవ్రంగా యత్నిస్తోన్న రష్యా, 2014లో క్రిమియా ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంది.ఆ తర్వాత 2018లో 3బిలియన్ డాలర్లు వెచ్చించి కెర్చ్ జలసంధిపై రోడ్డు, రైలు వంతెనను నిర్మించింది. ఈ వంతెనపై దాడికి తాము కారణం కాదనిఇంతకాలం తోసిపుచ్చిన ఉక్రెయిన్,తాజాగా తొలిసారి బాధ్యతతీసుకుంది.

## క్విట్ 'ఇండియా' అంటూ విపక్ష కూటమిపై ప్రధాని మోడీ ఫైర్


**న్యూఢిల్లీ, జులై 27:** నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లుజివ్ అలయన్స్ పేరిట తమకు వ్యతిరేకంగా కూటమి కట్టిన విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి విరుచుకుపడ్డారు. నాడు మహాత్మా గాంధీ క్విట్ ఇండియా నినాదం చేశారని, ఇప్పుడు అవినీతి, రాజకీయాలను దేశం నుంచి పారదోలేందుకు క్విట్ ఇండియా అనాల్సి వస్తోందని విమర్శించారు. రాజస్థాన్లోని సికార్లో ఏర్పాటు చేసిన ఓ భారీ సభలో మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా అనే ముద్రవేసుకుని గతంలో యుపిఎ హయాంలో తాము చేసిన ఘన కార్యాలను కప్పిపుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వారు నిజంగా భారతదేశంపట్ల శ్రద్ధ ఉన్నవారైతే, మన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని విదేశీయులను కోరతారా? అని ప్రశ్నించారు. క్విట్ ఇండియా అన్నది మహాత్మాగాంధీ నినాదం, అవినీతిపరులు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు, మందీమార్బలంతో రాజకీయాలు చేయాలకునేవారు దేశం విడిచిపోవాలంటే మేం ఇవాళ క్విట్ఇండియా అంటున్నాం. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఇండియా అంటే ఇందిరానే, ఇందిరా అంటే ఇండియానే అని ప్రచారం చేసుకున్నారు. కానీ ప్రజలు ఆమెను ఓడించారు. ఇప్పుడీ అహంకారులు మరోసారి అలాంటి నినాదమేచేస్తున్నారు. కాంగ్రెస్ ఒక దశాదిశ లేని పార్టీ. కుంభకోణాల్లో చిక్కుకున్న కంపెనీలు ఎలా పేర్లు మార్చుకున్నాయో, కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కూడా అలాగే కొత్త పేర్లతో వస్తున్నాయి అంటూ మోడీ ధ్వజమెత్తారు.

## ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది: ఖర్గే



**న్యూఢిల్లీ, జులై 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ మాట్లాడకపోవడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే మరోసారి మండిపడ్డారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రధాని తీరుపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ 85 రోజులుగా హింసతో మండిపోతోంది. పార్లమెంట్లో మణిపూర్ హింసపై ప్రధాని మోడీ మాట్లాడాలని కోరుతున్నా, అందుకు ఆయన సుముఖత చూపడంలేదు. ప్రస్తుతం రాజస్థాన్లో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు. ప్రజలకు ప్రస్తుత రాజకీయాలపై అవగాహన ఉంది. ఈ విధమైన రాజకీయాలపై వారు పోరాటం చేస్తారు. ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని దుయ్యబట్టారు. దేశ చరిత్రలో ఇలాంటి రోజును ఎన్నడూ చూడలేదని ఖర్గే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరు మానవత్వానికి మచ్చగా మారుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని పెదవి విప్పకపోవడం బాధాకరమన్నారు.మణిపూర్ ప్రజలు న్యాయం, గౌరవం, శాంతి పొందేందుకు అర్హులన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన అమానుష ఘటన యావత్ దేశాన్ని తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ అంశంపై ప్రధాని వివరణ ఇవ్వాలని విపక్షాలు నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

## జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు.. పార్లమెంటులో తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** గత కొన్నేళ్లుగా చర్చనీయాంశమైన జమిలి ఎన్నికల నిర్వ హణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జమిలి ఎన్నికల నిర్వహణ కష్టమని పార్లమెంట్లో తేల్చి ప్రస్తుతం దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యంకాదని పేర్కొంది. ఈ మేరకు పార్లమెంట్లో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. జమిలి ఎన్నికలపై పలువురు ఎంపిలు అడిగిన ప్రశ్నకు ఆయన లిఃతపూర్వక సమాధానం ఇచ్చారు. జమిలి ఎన్నికలతో లాభాలు ఉన్నప్పటికీ, ఒకేసారి లోక్సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే పని కాదని మేఘ్వాల్ తెలిపారు. లాభాలున్నప్పటికీ అనేక అవరోధాలు కూడా ఉన్నాయి. జమిలి ఎన్నికలు జరపాలంటే కీలకమైన 5 రాజ్యాంగ సవరణలు అవసరం. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు అందుకు సమ్మతించాలి. పెద్ద ఎత్తున ఇవిఎంలు, వివిప్యాట్ల అవసరం ఉంటుంది. ఒకే సారి అన్ని చోట్ల భద్రతా బలగాల మోహరింపు సాధ్యం కాకపోవచ్చు. జమిలి ఎన్నికలపై న్యాయశాఖ పార్లమెం టరీ స్థాయి సంఘం పరిశీలన చేసింది. సిఇసి సహా భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపింది. తదుపరి విధాన రూపకల్పన జాతీయ లా కమిషన్ పరిశీలనలో ఉంది అని మేఘ్వాల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

# గొర్రెలను చంపిన వీధి కుక్కలు

## - 15 గొర్రెలు మృతి - 20 గొర్రెలకు గాయాలు

చనుబండ(చాట్రాయి), జులై 27, ప్రభాతవార్త : చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో వీధి కుక్కల దాడికి 15 గొర్రెలు మృతి చెందగా 20 గొర్రెలకు గాయాలు అయ్యాయి. వివరాలు ప్రకారం చనుబండ గ్రామంలో మెయిన్ రోడ్ లో మూసి వేయబడిన డ్రీమ్ ఆవరణములో కటకం చెన్నారావు గొర్రెలను గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా స్కూల్ ఆవరణములో నిలుపుదల చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా గొర్రెలపై కుక్కల దాడి చేసి 15 గొర్రెలను చంపివేసి 20 గొర్రెలను గాయపరిచాయి. ఆ గాయపడిన గొర్రెల పరిస్థితి కూడా విషమంగా ఉందని యజమాని తెలిపారు . మృతి చెందిన గొర్రెలు విలువ



సుమారు 1,50,000 వరకు నష్టపోయినట్లు గొర్రెల కాపరి వాపోతున్నాడు. అనుకోని ఈ సంఘటనకు గ్రామం ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటన జరిగిన తర్వాత పిల్లలను ఎవ్వరు స్కూల్ కి పంపించటానికి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నరు. కుక్కల దాటికి మృతి చెందిన గొర్రెలను చూసి కుటుంబ సభ్యులు బోరును వినిపిస్తున్నారు. అధికారులు స్పందించి నష్టపోయిన గొర్రెలకు తగు న్యాయం చేయాలని కుటుంబీకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంతేకాకుండా మండలంలో అన్ని గ్రామాల్లో తిరుగుతున్న వీధి కుక్కల నిర్మూలనకు తగు చర్యలు పలువురు వేడుకొనుచున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వశిష్ట ఉగ్రరూపం

## - కాజ తలుపులు డేంజర్
## - మరమ్మతుకు నోచుకోని స్లూయిస్ తలుపులు

























ప్రభాతవార్త బృందం : భద్రాచలం వద్ద గోదావరి కి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది .మరో లక్ష క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే రెండో ప్రమాద హెచ్చరిక .ఇదే పరిస్థితి విద్యేశ్వరం వద్ద కూడా ఉంది .విజ్జేశ్వరం వద్ద నుండి బియ్యపు తిప్ప వరకు గోదావరి మహోగ్రరూపంతో ప్రవహిస్తుంది. కాజసూయిస్ వద్ద రెండు తలుపులు ప్రమాదకరంగా మారాయి. గోదావరి పరిరక్షణ శాఖ సిబ్బంది గోదావరి పొడవున కుడి గట్టు వైపు భద్రతకు అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధం చేస్తున్నారు. నరసాపురం లాకులు ఇసుక బస్తాలను ముమ్మరంగా రెడీ చేస్తున్నారు . కన్జర్వెన్సీ డియి కూన ప రెడ్డి సుబ్బారావు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పొన్నపల్లి గట్టు వద్ద ఎలాంటి ప్రమాదం లేదని గట్టు 40 శాతం మేర పనులు జరిగాయని తెలిపారు .పోలవరం ఆచంట ఎలమంచిలి నరసాపురం నరసాపురం రూరల్ ప్రాంతాలలో వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# పొర్లుతున్న వాగులు


## రాకపోకలు నిలిపివేసిన పోలీసులు



టి.నర్సాపురం, జూలై-27, ప్రభాతవార్త :కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని పలు రహదారులు నీటితో దిగ్బంధం అయిపోయాయి. దీంతో టి నర్సాపురం పోలీసులు ఆయా రహదారుల పై ప్రయాణికుల రాకపోకలను నిలిపివేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. మండలంలోని మధ్యాహ్నపు వారి గూడెం నుంచి అప్పలరాజు గూడెం పోయే రహదారి మీద యర్రకాలువ వరద ప్రవహిస్తూ ఉంది. అదేవిధంగా అప్పలరాజు గూడెం నుండి మక్కినవారిగూడెం పోయే రోడ్డులో చింతల వాగు పొంగి పొర్ల టంతో ప్రయాణికులకు ఇబ్బంది ఎదురయింది. అదేవిధంగా తిరుమల పేట గ్రామ శివారులో చెరువు సమీపంలో రోడ్డు మీదకు న వరద ప్రవహిస్తూ ఉంది. మండలంలోని పలురోడ్లలో రోడ్లమీదకు వరద కావడంతో రాకపోకలను పోలీస్ లు నిలిపివేశారు. ప్రమాదాలు జరగకుండా అడ్డంగా కొయ్యలు పెట్టి తాత్కాలికంగా ప్రయాణాలను ఆపివేశారు. వాహనదారులను వెనక్కి పంపించి వేస్తున్నారు. ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా ఎస్సై సతీష్ కుమార్ సిబ్బంది తీసుకుంటున్న చర్యల పట్ల ఆయా గ్రామాల ప్రజలు పెద్దలు అభినంది స్తున్నారు.

# తమ్మిలేరుకు పెరుగుతున్న వరద

## - ఇన్ఫ్లో 6,200 క్యూసెక్కులు - నీటిమట్టం 345 అడుగులు



చాట్రాయి, జులై 27, ప్రభాతవార్త : తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వర్షాలు భారీగా పడుతుండటంతో బేతుపల్లి చెరువు పొంగిపొర్లుతుండగా అలుగు నుండి తమ్మిలేరుకు వరద ప్రవాహం వస్తోంది. బుధవారం కేవలం 500 క్యూసెక్కులు మాత్రమే ఇన్ఫ్లో ఉండగా గురువారం ఉదయం నుండి వరద ఉధృతి పెరిగి 6200 క్యూసెక్కులు



నీరు ఇన్ఫ్లో వస్తున్నట్టు టీఆర్పీ ఏ ఈ పరమానందం తెలియజేశారు. గురువారం సాయంత్రానికి 345 అడుగులకు పైన నీరు ఉందని ప్రస్తుతం వరద తీవ్రత నామమాత్రంగా ఉందని చెప్పారు. ఎప్పటికప్పుడు తమ్మిలేరు వద్ద పరిశీలన జరుగుతుందని ఆయన వివరించారు. తమ్మిలేరు వరద నీటి ప్రవాహాన్ని చాట్రాయి తాసిల్దార్ విశ్వనాధరావు పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.


# యర్రకాల్వ ప్రాజెక్ట్ - వరద హెచ్చరిక...



భీమవరం జూలై 27 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలపై అల్పపీడనం ప్రభావం మరో 48 గంటల పాటు కొనసాగుతుందని అంచనామేరకు వర్షపాతం లేదా నీటి విడుదలలో గణనీయమైన పెరుగుదల ఉంటే, యర్రకాలువ వరద గేట్లు తెరవబడతాయని ఏలూరు జిల్లా జలవనరుల శాఖ ఎస్ఇ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటవలో తెలిపారు. సంబంధిత వరద నీరు దిగువ మిగులు కోర్సులోకి వదిలివేయబడుతుందన్నారు. అందువల్ల కొంగువారిగూడెం నుంచి యర్రకాలువ ప్రాజెక్ట్ దిగువ భాగంలోని మండలాలైన జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, నల్లజర్ల, తాడేపల్లిగూడెం, నిడదవోలు మండలాల్లోని రెవిన్యూ, ఇరిగేషన్, ఇతర అధికారులు ఈ వరద హెచ్చరికను దృష్టిలో ఉంచుకొని ముందస్తు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం యర్రకాలువ రిజర్వాయర్ (కొంగువారిగూడెం) 2192.15 మెగా క్యూబిక్ అ ం 80.55 మీటర్లు వద్ద ఉందని, గరిష్ట నీటి మట్టం ం 83.50మీటర్లు 4428.00మెగా క్యూబిక్ అ సామర్థ్యంతో 3183 క్యూసెక్కుల స్థిరమైన ఇన్ఫ్లో ఉందన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 సర్వీసులు

## అమలులో జిల్లాలో రెండవ స్థానంలో నరసాపురం మండలం....



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంద ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. నరసాపురం మండలం సారవ, యల్.బి చర్ల గ్రామ సచివాలయాల వద్ద గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఎల్బీచర్ల సచివాలయంలో ప్రభుత్వ రాయితీపై పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో అందించే గడ్డి విత్తనాలను పాడి రైతులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో సారవ గ్రామ%శీ%లో 6 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, 19 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేయడం జరిగిందని తెలిపారు. మండల తహశీల్దారులతో సర్వే చేయించి ఏ గ్రామంలోనైనా స్మశాన వాటికకు స్థలం లేకపోతే ఆ గ్రామంలో ప్రభుత్వమే స్థలం కొని గ్రామస్తులకు ఇస్తుందన్నారు, నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సారవ గ్రామంలో హిందూ స్మశాన వాటికకు 28 లక్షలు నిధులతో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధికి మంజూరు చేశామన్నారు. స్మశాన వాటికకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామంలో దహన సంస్కారాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసుకుని లక్ష్మణేశ్వరం వయా ఎల్బీ చర్ల మీదుగా పెదమైనవానిలంక వరకు సుందరంగా సీసీ రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 73 వేల కుటుంబాలు ఉండగా 1092 మంది వాలంటీర్లు పారదర్శకంగా సర్వే చేసి సుమారు 68 వేల సర్టిఫికెట్లు ఇంతవరకు విజయవంతంగా జారీ చేశామని ఆయన అన్నారు. రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ పేద కుటుంబాలకు విద్యా, వైద్యం భారం కాకుండా విప్లవాత్మక సంస్కరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కుల,



మతాలకు అతీతంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీ కడలి లక్ష్మీ దుర్గ, సర్పంచులు కైలా లావణ్య సతీష్, వేగేసిన సీతారామరాజు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, మండల స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ అధికారి ఈద అనిల్ కుమారి, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్, ఎంపిడిఓ వై ఎన్ శివప్రసాద్ యాదవ్, కడలి రాంబాబు, మైలబత్తుల శ్రీను, చినిమిల్లి చంద్రశేఖర్, గుబ్బల భాను, సంఘాన్ని బాబురావు, బొడ్డు ఆశిష్ కుమార్, కంచర్ల రామకృష్ణ, మందపాటి ఏసుబాబు, కడలి అబద్ధం, అయినంపూడి బాపిరాజు, కంకటాల పెద్దిరాజు తదితర నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో కొండవీడు రెడ్డి బస్సుయాత్ర ను జయప్రదం చేయండి

పెనుమంట్ర, జులై-27, ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండవీడు రెడ్డి రాజుల వైభోగం సందర్శన బస్సు యాత్రను వర్షాల కారణంగా శుక్రవారం నుండి ఈ నెల 30 వ తేదీ ఆదివారానికి మార్పుచేయడం జరిగింది. ఆదివారం తెల్లవారు జామున బస్సుయాత్ర ఏర్పాటు చేయుట వైనది అని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవా సంఘము సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపున రెడ్డి సోదరులందరూ గమనించి ఆదివారం రోజున తెల్లవారు జామున బస్సు మార్టేరు నుండి 5.00 గంటలకు బయలుదేరుతుందని అన్నారు. ఈ యాత్రకు సిద్ధం కావాలని కోరడమైనది ఇంకా ఎవరైనా వచ్చేటట్లు ఉన్నట్లయితే ముందుగా మన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి (94403 45931)ని మరియు సెక్రటరీ అల్లం భాస్కర్ రెడ్డి(98498 17544) ని, ట్రెజరర్ కొవ్వూరి అచ్చిరెడ్డి(98486 53173)ని సంప్రదించవలసిందిగా కోరుచున్నాము అని తెలిపారు.

## సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి- చాట్రాతి ప్రసాద్



జీలుగుమిల్లి, జులై-27, ప్రభాతవార్త: దేశంలో సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ చాట్రాతి ప్రసాద్ అన్నారు. గురువారం జీలుగుమిల్లిలో సొసైటీ వద్ద ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా వస్తువుల మరియు సేవలను నిజాయితీగా కొనుగోలు చేయడం వల్ల సామాన్యులు ప్రయోజనం పొందుతారని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 1,25,000 కిసాన్ సమృద్ధి కేంద్రాలను గురువారం రాజస్థాన్లో జాతికి అంకితం చేశారని అన్నారు. రైతులకు పిఎం కిసాన్ పథకం ద్వారా 14వ విడత 8 కోట్ల 50 లక్షల రైతులకు 17500 కోట్లు ఇవ్వనున్నారు. ఇఫ్కో, నానో యూరియా మరియు డిఎపి ద్రవ రూపంలో రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. లాభం ఎక్కువ ధర తక్కువ రైతులు ఇవి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ కనకదుర్గ, సొసైటీ కార్యదర్శి పసుపులేటి కృష్ణమోహన్, నాయకులు రేపాక గోపాలరావు రైతులు పాల్గొన్నారు.

## మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలి

### ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



జీలుగుమిల్లి, జులై-27, ప్రభాతవార్త: మణిపూర్ లో శాంతి నెలకొల్పాలంటూ మండల కేంద్రం జీలుగుమిల్లిలో మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. నేడు మణిపూర్ అయితే రేపు మన రాష్ట్రంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు రాజ్యాంగ పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. మణిపూర్ లో మరణించిన గాయపడి, సర్వం కోల్పోయిన వారికి పరిహారం చెల్లించాలని తెలిపారు. అనంతరం మణిపూర్ బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ స్థానిక జగదాంబ కూడలి వద్ద పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తాహ సిల్దార్ కార్యాలయంలో మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్స పోచమ్మ, సర్పంచ్ చిర్రి జగదాంబ, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి ఎజ్రా శాస్త్రి, బరగటి అనిల్, మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, పాస్టర్ సిహెచ్ వినోద్ కుమార్, డి మోజేష్. డి అబ్రహం, టి సురేష్, వీరాభత్తుల ధనంజయ రావు, కొప్పుల సత్యనారాయణ సంఘస్తులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి గ్రామంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం



మొగల్తూరు జూలై 27 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం ముత్యాల గ్రామంలో ఆరోగ్య వర్షిని వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగిడి రాంబాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, దేశానికి ఎన్నో అత్యుత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. ఆయన దేశ ప్రజలందరికీ ఎప్పుడు నిత్య స్ఫూర్తిగా ఉంటారని తెలియజేశారు. ఆయన శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో విప్లవతమైన మార్పులు తీసుకొచ్చి , ఎన్నో ప్రయోగాలను విజయవంతం చేశారన్నారు ఆయన 40 విశ్వవిద్యాలయాల నుండి 7 గౌరవ డాక్టరేట్లను పొందాడు. ఇస్రో, డిఆర్డిఓలతో కలిసి పనిచేసినందుకు, ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981 లో పద్మ భూషణ్ మరియు 1990 లో పద్మ విభూషణ్ తో సత్కరించిందని కాగా భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన మరియు ఆధునీకరణకు చేసిన కృషికి 1997 లో భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారత్ రత్నాను అందుకున్నాడని 2013 లో "అంతరిక్ష సంబంధిత పథకానికి నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించినందుకు అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి వాన్ బ్రాన్ అవార్డును అందుకున్నాడు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజు స్పందన కేఎస్ఎంరాజు స్వర్ణలత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధ్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసమస్యల పరిష్కారమే జేసీఎస్ - ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రు, జులై 27, ప్రభాతవార్త : వంద శాతం అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలనే దే జగనన్న సురక్ష పథకం ముఖ్యోద్దేశ్యమని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం మండలంలోని తోకలపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అందరికీ సమన్యాయం చేయాలనేది సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయమన్నారు, ప్రజాసమస్యల పరిష్కారానికి స్పందన జగనన్నకు చెబుదాం వంటి కార్యక్రమాలను జగనన్న సురక్షలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, సర్పంచ్ గణశల కృష్ణకుమారి, తహసీల్దార్ కార్యాలయ డీటీ కృష్ణస్వామి, ఎంపీడీవో జి.విజయకుమారి, గ్రామ కార్యదర్శి సునంద, రాఘవేంద్రరావు, వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## తణుకు లో జగనన్న సురక్ష కార్యక్రమం



తణుకు, అత్తిలి -జులై 27( ప్రభాత వార్త ):తణుకు పట్టణ పరిధిలో 18,19 వార్డులు,సచివాలయ నెంబరు16 వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయుడు సునీల్ కుమార్ రేషన్ కార్డులను,సర్టిఫికెట్లు అందచేశారు. పట్టణ పరిధిలో 23000కు పైగా సర్టిఫికెట్ ప్రజలకు అందచేశారు. జేసీ ఎస్ కన్వీనర్ ఇందుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ చైర్ పర్సన్ నత్త కృష్ణవేణి , పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగిన సూర్య, చొప్ప బలరామకృష్ణ, టి పి రెడ్డి , కన్వీనర్లు,నాయకులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తో పట్టణ ప్రాంతము నందు గల మొత్తం 27 సచివాలయల నందు సురక్ష కార్యక్రమములు పూర్తి అయిన సందర్భంగా కమిషనర్ ని ,మునిసిపల్ డి ఈ ఈశ్వర్ రెడ్డిని, ఎంఎల్ ఓ యుగంధర్ ను సత్కరించారు. .

## అన్న కాంటీన్ వద్ద అన్నదానం



అత్తిలి జులై 27( ప్రభాత వార్త) :తణుకు మాజీ శాసనసభ్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద నడుస్తున్న అన్నా క్యాంటీన్ 317 వ రోజుకు చేరుకుంది.ఇంటి సీతా మహాలక్ష్మి జ్ఞాపకార్ధం ఆకుల సుబ్బారావు పేదలకు అన్నదానం జరిపారు . ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ, మండల కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినీడి శ్రీనివాసు, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కొరిపల్లి హరి, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు వరి శ్రీను, అత్తిలి మండల టిడిపి నాయకులు బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,కాసగాని హనుమంతరావు, కాసా వీరభద్రుడు, బోడపాటి నరేంద్ర ,దాసరి నాగరాజు, మన్యం దానయ్య ,బడేటి సర్వమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న గోదావరి స్తంభించిన రాక పోకలు

కుక్కునూరు, జూలై-27, ప్రభాతవార్త: భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరిగి ప్రవహించింది గురువారం ఉదయం భద్రాచలం వద్ద 51.50అడుగులు ఉన్న గోదావరి సాయంత్రానికి 48.70అడుగులు చేరింది. గురువారం ఉదయం రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. ఇప్పటికే కొన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మండలంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంతున్నారు.

## జగనన్న విదేశీ విద్యాదీవెన పేదవిద్యార్థులకు భరోసా :కలెక్టర్



భీమవరం జూలై 27-ప్రభాతవార్త : జగనన్న విదేశీ విద్యాదీవెన నిరుపేద విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. గురువారం జగనన్న విదేశీ విద్యా దీవెన అర్హులైన 357 మంది విద్యార్థులకు రూ.45.53 కోట్లను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యేలా ప్రారంభించారు. యస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు ఒక కోటి రూపాయలు వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్మెంటు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యాదీవెన ద్వారా అందజేస్తుంది. గడిచిన 6 నెలల్లో జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ.65.48 కోట్లు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రపంచం లోనే టాప్ యూనివర్సిటీల్లో మన విద్యార్థులు ఉన్నత చదువులకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడటం చరిత్రాత్మక సంఘటన అని ఆమె అన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థిని, విద్యార్థులకు విదేశీ చదువులకు పూర్తి ఆర్థిక సహాయం అందించుట మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విదేశాలలో మంచి విద్యాభ్యాసం అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకుని జిల్లాకు, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. 11 విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు 85.88 లక్షల రూపాయల నమూనా చెక్కును జిల్లా కలెక్టరు శ్రీమతి పి ప్రశాంతి అందజేశారు. ఈ కార్యక్రమంలో డియల్ డిఓ కె.సి.హెచ్ అప్పారావు, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖా అధికారి గణపతి రావు, సాంఘిక సంక్షేమ శాఖా అధికారి శ్రీమతి కె.శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీమతి డి.పుష్ప రాణి, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడిగా మారిన రహదారి - దిగబడిపోతున్న వాహనాలు





నిడమర్రు, జులై 27, ప్రభాతవార్త : నిడమర్రు నుంచి గణపవరం, నారాయణపురం, చేబ్రోలు వెళ్ళే రహదారి చిత్తడిగా మారింది. ఈ రహదారిపై ఏర్పడిన గోతుల్లో ఎర్ర మట్టితో అధికారులు పూడ్చారు. దీంతో ఈ మట్టిలో వాహనాలు దిగబడిపోయే పరిస్థితి నెలకొంది. నిడమర్రు ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగా ఈ పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో నిడమర్రు ఎస్సై ఆర్.శ్రీను జేసీబీ సాయంతో దిగబడిన వాహనాలను బయటకు తీసి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగిస్తున్నారు. అధికారుల తీరు వల్ల ఈ పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా, ఎస్సై శ్రీనును పలువురు అభినందిస్తున్నారు. ఇప్పటికైనా, సంబంధిత అధికారులు స్పందించి గోతులను శాశ్వత ప్రాతిపదికన పూడ్పించే ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నిడదవోలు ఏరియా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



నిడదవోలు జూలై 27 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిడదవోలు ఏరియా ఫోటోగ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వివరాలను అసోసియేషన్ గౌరవ సలహాదారులు కట్టా సుధాకర్ పత్రికలకు తెలియజేశారు. గౌరవాధ్యక్షుడిగా ఎస్ వి వి రమణ అధ్యక్షుడిగా మేడ పూర్ణచంద్రరావు కార్యదర్శిగా షేక్ సిరాజుద్దీన్ (సిరాజ్) ఉపాధ్యక్షుడిగా నిచ్చెన కోళ్ల రాజు ట్రెజరర్ గా ముత్తా వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శిగా అడబాల నరేష్ వీఆర్వో గా ఉప్మా కుల శ్రీను మరియు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

### దువ్వ అక్విడేట్ ను పరిశీలించిన మంత్రి కారుమూరి

తణుకు , అత్తిలి , జులై 27( ప్రభాత వార్త ):తణుకు మండలంలోని దువ్వ అక్విడేట్ ను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పరిశీలించారు. వంతెన నిర్మాణం కొరకు 16కోట్లు ఎస్టిమెషన్ వేశారని, సీఎం జగన్ తో దీనిపై చర్చించి అనుమతులు తీసుకువస్తా నని చెప్పారు. గత ప్రభుత్వాలు దువ్వ వంతెనను పట్టించుకోలేదని మంత్రి కారుమూరి విమర్శించారు. ప్రస్తుతానికి దువ్వ వంతెన వద్ద 8.8అడుగులకు నీరు ఉందని , ఇక్కడ నివాసం ఉండే 60కుటుంబాలను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారని మంత్రి కారుమూరి తెలిపారు.

## గోతులమయమైన రహదారులపై టీడీపీ రాస్తారోకో



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ పరిధిలోని గ్రామాలకు వెళ్ళే రహదారులన్నీ గోతులపడి, చెరువులు తలపించే విధంగా ఉండటంతో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రహదారులపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక జేపీ సెంటర్, పొట్టిశ్రీరాములు సెంటర్లు, బుట్టాయగూడెం రోడ్డు మీదుగా బైపాస్ రోడ్డులోని ఎస్ఆర్ బంకు వరకు పాదయాత్ర నిర్వహించారు. దారిలో చెరువులను తలపించే విధంగా ఉన్న రోడ్డుపై గేలాలు వేసి చేపల్ని పట్టడం, వరినాట్లు నాటి నిరసన తెలిపారు. అనంతరం బైపాస్‌లోని ఎస్సార్ బంకు వద్ద అర్ధగంటకు పైగా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా షేక్ ముస్తఫా మాట్లాడుతూ గ్రామాలకు వెళ్ళే రోడ్లన్నీ కూడా అతిదారుణంగా ఉన్నాయన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల రోడ్లు ఆనవాళ్లు కూడా లేకుండా పాడైపోయాయని తెలిపారు. 2020లో స్థానిక ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభించిన బుట్టాయగూడెం తారు రోడ్డు ఆరు నెలలకే గోతులమయంగా కాగా, స్థానిక మున్సిపల్ గ్రాంటు నుంచి రూ.5లక్షలతో నాణ్యత లేని మరమ్మతులు చేయడం వల్ల తక్కువ కాలానికే గోతులు పడి చెరువులను తలపిస్తున్నాయని విమర్శించారు. దీంతో వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వైసీపీ నాయకులకు గాని, అధికారులకు గాని ఈ గోతులు కనిపించడం లేదా ? అని ప్రశ్నించారు. టీడీపీ కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, తెలగారపు జ్యోతి, సీనియర్ నాయకులు తూటికుంట దుర్గారావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, పొదిలి ఉమాఫణిశర్మ, వందనపు హరికృష్ణ, షేక్ యాకూబ్, ఈర్ని సూరిబాబు, తానిగడప సుమలత, షేక్ నజీర్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తూటికుంట రాము, పాకనాటి కాశి, బొంగు నాగేశ్వరరావు తదితరలుఉ పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ ప్రాజెక్టుకు వరద హెచ్చరిక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాలపై అల్పపీడనం మరో 48 గంటల పాటు కొనసాగుతుందని, అంచనా మేరకు వర్షపాతం లేదా నీటి విడుదలలో గణనీయమైన పెరుగుదల ఉంటే జంగారెడ్డిగూడెం మండలంలోని కొంగువారిగూడెం ఎర్ర కాలువ వరద గేట్లు తెరవడం జరుగుతుందని జల వనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వరద నీరు మిగుల కోర్సులోకి వదలడం జరుగుతుందన్నారు. అందువల్ల కొంగువారిగూడెం నుంచి ఎర్ర కాలువ ప్రాజెక్టు దిగువ భాగంలోని మండలాలైన జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, నల్లజర్ల, తాడేపల్లిగూడెం, నిడదవోలు మండలాల్లోని రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర అధికారులు ఈ వరద హెచ్చరికను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎర్ర కాలువ రిజర్వాయర్ 2912.15 ఎంసీఎఫ్టీ సామర్థ్యంతో 80.55 మీటర్ల వద్ద ఉందని, గరిష్ట నీటిమట్టం 83.50 మీటర్లు కాగా, 4428ఎంసీఎఫ్టీ సామర్థ్యంతో 318 క్యూసెక్కులు స్థిరమైన ఇన్‌ఫ్లో ఉందని ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

## జగనన్న సురక్షతో అందరికీ సంక్షేమ పథకాలు




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికే సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. గురువారం స్థానిక 29వ వార్డు బాలాజీనగర్ కమ్యూనిటీ హాలులో జగనన్న సురక్ష కార్యక్రమం కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఈ సచివాలయం పరిధిలో 108,27,04,678లు సొమ్మును సంక్షేమ పథకాల నిమిత్తం ప్రభుత్వం అందజేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ విధంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే అందిస్తున్నారని కొనియాడారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఉపయోగాలను వివరించారు. కొంతమంది సీఎం జగన్‌పై చేస్తున్న ఆరోపణలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 27వ వార్డు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కాలేజీ సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలించి, కేటాయించాలని తహసీల్దార్ స్లీవ జోజిని కోరారు. 29వ వార్డులో విద్యుత్ సమస్యగ ఉరించి కౌన్సిలర్ మానవత రమణమూర్తి ప్రస్తావించగా, వెంటనే ఆయన విద్యుత్ శాఖ ఏఈని పిలిచారు. ఆమె రాకపోవడంతో ఎమ్మెల్యే తీవ్రంగా ఆగ్రహించారు. వెంటనే ఫోన్‌లో ఈఈతో మాట్లాడారు. ఏఈ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి రావద్దా ? అని ప్రశ్నించారు. వారం రోజుల్లోగా ఈ వార్డులోని విద్యుత్ సమస్యలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 29వ వార్డులో నూతన సచివాలయం ఏర్పాటు తన చేతిలో లేదని, సచివాలయం పరిధిలోని ముగ్గురు కౌన్సిలర్లు, కమీషనర్ కలిసి తన రాతపూర్వకంగా దరఖాస్తు అందిస్తే దానిని తాను జిల్లా కలెక్టర్ పరిశీలనకు పంపిస్తానని తెలిపారు. ఆయన ప్రభుత్వానికి పంపిస్తారని, ప్రభుత్వం నుంచి కొత్త సచివాలయ ఏర్పాటుకు అనుమతి రావలసి ఉందన్నారు. అర్బన్ ఏరియాలో ఇళ్ళస్థలాలున్న వారికి ఇంటి నిర్మాణానికి మూడు వేల ఇళ్లు కావాలని ప్రతిపాదనలు పంపించానని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఇక్కడ కూడా ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. అనంతరం ధృవపత్రాలు అందజేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌ఫర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, విమెన్ అండ్ చైల్డ్ రీజియన్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పదమటి గిరిబాబు, వందనపు వెంకటేశ్వరరావు, బీవీఆర్, చౌదరి, మేడవరపు విద్యాసాగర్, తహసీల్దార్ స్లీవ జోజి, కౌన్సిలర్లు అయినాల రమణమూర్తి, కనుమూరి లావణ్య, నేట్రు సుబ్బలక్ష్మి, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో మల్టీపర్పస్ హాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్స్, మల్టీపర్పస్ హాలు నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధి 29వ వార్డులో ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర& ఎం.పీ ల్యాడ్స్ నుంచి మంజూరు చేసిన గ్రాంట్‌తో నిర్మాణం జరిగిన మల్టీపర్పస్ హాలును గురువారం ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ఈస ందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. 29వ వార్డు కౌన్సిలర్ అయినాల వెంకటరమణమూర్తి మాట్లాడుతూ 29వ వార్డు ప్రజల సౌకర్యార్థం, డ్వాక్రా మహిళల సమావేశాలకు వీలుగా కమ్యూనిటీ మల్టీపర్పస్ హాలును మంజూరు చేయమని కోరగా, ఏలూరు ఎం.పీ శ్రీదర్ తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.18లక్షలు మంజూరు చేశారని, సకాలంలో హాలు నిర్మాణం చేయించామని తెలిపారు. హాలులో సౌకర్యాలు కల్పించడానికి ఎమ్మెల్యే ఎలీజా రూ.2లక్షలు గ్రాంటును మంజూరు చేయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్‌లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రావు, వందనపు సాయిబాలపద్మ, పదమటి గిరిబాబు, బత్తిన చిన్న, పలువురు కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 27 నుండి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



భీమవరం జూలై 26 ప్రభాతవార్త : పాఠశాలలు, కళాశాలలో చేరి చదువుకోవడానికి వీలుకాని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఓపెన్ స్కూల్ విద్యకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం అన్నారు. పాఠశాలలో, కళాశాలలో చేరి చదువుకోవడానికి వీలుపడని 18 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అభ్యసించాలన్నారు. ఇందుకు శాఖల అధికారులు ఆయా వర్గాల ప్రజలలో ఇస్తూ అవగాహన కల్పించడంతోపాటు, ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించలన్నారు. 2022-23 విద్య సంవత్సరంలో పదో తరగతిలో ప్రవేశానికి 755 మంది అడ్మిషన్ తీసుకోగా, ఈ సంవత్సరం 831 అడ్మిషన్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే గత సంవత్సరం ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి 2,119 మంది అడ్మిషన్లు తీసుకోగా, ఈ సంవత్సరం 2,331 అడ్మిషన్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ ప్రవేశాల నోటిఫికేషన్, విడుదల చేయడం జరిగిందన్నారు.

## 30న ఆరుగొలను గురుకులం నూతన భవనాలు ప్రారంభం

### సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున రాక



తాడేపల్లిగూడెం,జూలై27,ప్రభాతవార్త :స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కృషితో 22 కోట్ల 18 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన ఆరుగొలను గురుకుల విద్యాలయం నూతన భవనాల ప్రారంభోత్సవం ఈ నెల 30వ తేదీ ఆదివారం జరగనుంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున ముఖ్య అతిధిగా హాజరై ఈ భవనాలను ప్రారంభించనున్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం బాలుర విద్యాలయం నూతన భవనాల నిర్మాణం పూర్తయింది. పాఠశాల తరగతి గదులతో కూడిన స్కూల్ బిల్డింగ్, విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తూ డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాలు భవనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదద్దారు. అలాగే సిబ్బంది నివసించడానికి అనుకూలంగా క్వార్టర్స్, ప్రిన్సిపల్ క్వార్టర్స్ నిర్మించారు. విశాలమైన ప్రాంగణంలో అత్యంత సర్వాంగ సుందరంగా ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయి. చుట్టూ ప్రహరీ గోడ కూడా నిర్మించారు. లక్షల్లో డొనేషన్‌లు, ఫీజులు వసూలు చేసే పెద్ద పెద్ద కార్పొరేట్ విద్యాసంస్థల భవనాలు కూడా ఈ రీతిన ఉండవు. అంత భారీగా ప్రభుత్వం సుమారు ఇరవైరెండు న్నర కోట్లు రూపాయలు వెచ్చించి పేద విద్యార్థుల కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యాలయం భవనాలను నిర్మించింది. వీటిని ఈ నెల 30వ తేదీ ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున లు ప్రారంభించనున్నారు.

# బీజేపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి



అత్తిలి , జూలై 27( ప్రభాత వార్త ):ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్లో సికార్ లో జరిగిన కిసాన్ సమ్మిద్ధి సభలో దేశంలో ఉన్న 18కోట్ల 25 లక్షల కిసాన్ సమ్మిద్ధి కేంద్రాలను దేశానికి అంకితం చేసినట్టు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల వెంకటరెడ్డి చెప్పారు . 14వ విడత కిసాన్ సమ్మిద్ధి యోజన రైతులకు 2 వేలు రూపాయలు విడుదల చేశారని చెప్పారు. , ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మిద్ధి కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ టీవీలో మోడీ ప్రసంగం అత్తిలి కాలేజీ రోడ్లో ఉన్న గోమార్ సెంటర్ వారుఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులతో కలిసి బిజెపి నాయకులు పాల్గొన్నారు.వెంకటరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం, మోడీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులకు ఎరువులు యూరియా, కాంప్లెక్స్ పురుగు మందుల కొరకు గత 3 సంవత్సరాల్లో 3.6 లక్షల కోట్లు రాయితీ గా ఇచ్చారని ఈ సంవత్సరం కూడా రైతులకు 1 లక్ష కోట్లు పైనే సబ్సిడీ ఇవ్వబోతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా రైతులకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి రామారావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట త్రిమూర్తులు, మల్లిడి కలికిరెడ్డి, పాలూరి శ్రీనివాసరావు, విలియమ్స్, అయ్యప్ప ,సత్యనారాయణ, దాస వెంకటేశ్వరరావు, రంభ రాములు, మురళి, దాసం దానయ్య, సత్యనారాయణ, రాంబాబు, రాజేష్, ప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ఐల్లిపాడు లో............

ఐల్లిపాడు సొసైటీలో రైతులను ఉద్దేశించిప్రధాని మోడీ ప్రసంగం కార్యక్రమం ఏర్పాటు చేసిన కిసాన్ సమ్మిద్ధి సభలో జిల్లా బిజెపి అధ్యక్షులు నారిన్న తాతాజీ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ దేశంలో ఉన్న యూరియా, పురుగుమందుల బ్లాక్ మార్కెట్ ను జరగకుండా నివారించడం, సబ్సిడీపై రైతులకు కావలసిన యూరియా కాంప్లెక్స్ ఎరువులను మార్కెట్లో యూరియా ధర 2700 ఉన్న రైతులకు 266 రూపాయలకి అలాగే కాంప్లెక్స్ ఎరువులు 3700ఉన్న రైతులకు 1500 కి ఇవ్వటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండలం బిజెపి అధ్యక్షులు బాల మహేష్, యువమోర్చ అధ్యక్షులు తులసి ,బిజెపి నాయకులు పెద్దమల్లు అవినాష్ కాంత్, దాసం వెంకటస్వామి ఆదినారాయణ రైతులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి గ్రామంలో ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం

మొగల్తూరు జూలై 27 (ప్రభాతవార్త) : మొగల్తూరు మండలం ముత్యాల గ్రామంలో ఆరోగ్య వర్షిని వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళ్లర్పించారు ఈ సందర్భంగా గౌరవ రాంబాబు మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్త, రాష్ట్రపతిగా, దేశానికి ఎన్నో అత్యుత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. ఆయన దేశ ప్రజలందరికీ ఎప్పుడు నిత్య స్ఫూర్తిగా ఉంటారని తెలియజేశారు.ఆయన శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో విప్లవత్మైన మార్పులు తీసుకొచ్చి , ఎన్నో ప్రయోగాలను విజయవంతం చేశారన్నారు ఆయన 40 విశ్వవిద్యాలయాల నుండి 7 గౌరవ డాక్టరేట్లను పొందారు. ఇస్రో, డీఆర్డీఓలతో కలిసి పనిచేసినందుకు, ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981 లో పద్మ భూషణ్ మరియు 1990 లో పద్మ విభూషణ్ తో సత్కరించిందని కాగా భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన మరియు ఆధునికరణకు చేసిన కృషికి 1997 లో భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారత రత్నాను అందుకున్నారని 2013 లో "అంతరిక్ష సంబంధిత పథకానికి నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించినందుకు అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి వాన్ బ్రాన్ అవార్డును అందుకున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజు స్పందన కేవస్ఎంరాజు స్వర్ణలత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కె గోకవరంలో సచివాలయం ప్రారంభం



లింగపాలెం ప్రభాతవార్త జూలై 27.... సచివాలయాల ద్వారా గ్రామాల్లో ప్రజలు మండల కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచివాలయాల వ్యవస్థ తీసుకురావడం జరిగిందని చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా అన్నారు గురువారం లింగపాలెం మండలం కే గోకవరంలో గ్రామసచివాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు గ్రామ సచివాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు పదేపదే వాలంటీర్లను చులకనగా మాట్లాడటం సరికాదన్నారు వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చెప్పటం ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడం వంటి కార్యక్రమాలు చేస్తుంటే చూసి ఓర్వలేక అభూత కథనం తెలియని వాలంటీర్లపై నిందలు వేయటం ప్రజాస్వామ్యానికి మచ్చా అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మాజీగూడెం సొసైటీ ఛైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్ స్థానిక సర్పంచ్ ఎలమంచి సత్యనారాయణ పచ్చనగరం సర్పంచ్ తమ్మిండ్రు మోహన్రావు ఎంపీటీసీ శివాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్ట సురేష్ మాజీ ఏఎంసీ ఛైర్మన్ మందలపు సాంబాబు సీనియర్ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు మందడపు నరసింహారావు మందడపు వీరభద్రరావు పెద్ద చంటియ్య చిన్న చంటియ్య కటకంనేని రఘురాజు గోకవరం సొసైటీ ఛైర్మన్ పందూరి వెంకటేశ్వరరావు గారి కొండయ్య తాసిల్దార్ మురళీకృష్ణ ఎంపీడీవో ఆళ్వార్ రెడ్డి పి ఆర్ ఏ ఈ జగన్నాథం అగ్రికల్చరల్ అధికారి కోటగిరి మురళీకృష్ణ మండల అధికారులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## వరద నీరు విడుదల పెరిగితే జల్లేరు స్పిల్ వే గేట్లు తెరుస్తాం : ఎస్ఈ శ్రీనివాస్

ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రెండు రాష్ట్రాలపై నెలకొన్న అల్పపీడనం మరో 48 గంటల పాటు కొనసాగుతుందని అంచనా మేరకు వర్షపాతం లేదా వరద విడుదలలో గణనీయమైన పెరుగుదల ఉంటే జల్లేరు రిజర్వాయర్ స్పిల్వే గేట్లను తెరిచి, దిగువ మిగులు కోర్సులోకి వరదను వదిలివేయబడుతుందని జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. అలివేరు నుంచి జల్లేరు రిజర్వాయర్ దిగువకు వరదనీరు విడుదల చేసే సమయంలో బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం మండలాల్లోని రెడ్డిపాడు, పోలేనీ, ఐరెగుంట, తదితర శాఖల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం జల్లేరు రిజర్వాయర్ 382.00 ఎంసీఎఫ్ టీ సామర్థ్యంతో ౦ 215.10 ఎంటీఎస్ వద్ద గరిష్ట నీటి మట్టం ౦ 217.80 ఎంటీఎస్ వద్ద 540.00 ఎంసీఎఫ్ టీ సామర్థ్యంతో 238 క్యూసెక్కుల స్థిరమైన ఇన్ఫ్లో ఉందన్నారు.

-వరద నీరు పెరిగితే తమ్మిలేరు నుండి దిగువకు నీరు విడుదల చేస్తాం :-

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలపై అల్పపీడనం నెలకొనడం వల్ల మరో 48 గంటల పాటు కొనసాగుతుందని అంచనా మేరకు వర్షపాతం లేదా వరదలో గణనీయమైన పెరుగుదల ఉంటే, తమ్మిలేరు వరద గేట్లు తెరిచి, దిగువ మిగులు కోర్సులోకి వరదనీటిని విడుదల చేయడం జరుగుతుందని ఇరిగేషన్ ఏలూరు డివిజన్ ఈఈ గురువారం తెలిపారు. నాగిరెడ్డిగూడెం నుంచి తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు దిగువకు వరదనీరు విడుదల చేసే సమయంలో ప్రాజెక్ట్ దిగువనున్న మండలాలైన చింతలపూడి, లింగపాలెం, పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాల్లోని రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రస్తుతం తమ్మిలేరు రిజర్వాయర్ వద్ద 1392 ఎంసీఎఫ్ టీ సామర్థ్యంతో ౦ 345.49 అడుగుల వద్ద గరిష్ట నీటి మట్టం ౦ 355 అడుగుల సామర్థ్యంతో 3000.00 ఎంసీఎఫ్ టీ సామర్థ్యంతో 3611 క్యూసెక్కుల స్థిరమైన ఇన్ఫ్లో ఉందన్నారు.

# ఘనంగా కలాం వర్ధంతి



కొయ్యలగూడెం, జూలై-27, ప్రభాతవార్త: మండల కేంద్రం కొయ్యలగూడెం గ్రంథాలయంలో మన మాజీ రాష్ట్రపతి భారత క్షిపణి వ్యవస్థాపకుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి ని గ్రంథాలయ పాఠకులు రాముడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించడం జరిగింది. అక్టోబర్-15 -1931 న తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం జిల్లా ధనుష్కోటిలో ఒక సామాన్య కుటుంబంలో అబ్దుల్ కలాం జన్మించారు. 27/07/ 2015లో మరణించారని అన్నారు. ఈ సందర్భంగా కలాం ను స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ మరియు రీడర్స్,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.



ఆగిరిపల్లి జూలై 27 ప్రభాతవార్త : దేశంలో సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆగిరిపల్లి మండలం బిజెపి అధ్యక్షులు కొప్పల బాబూరావు అన్నారు. గురువారం ఆగిరిపల్లి లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మిద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా వస్తువులు సేవలను నిజాయితీగా కొనుగోలు చేయటం వల్ల సామాన్యులు ప్రయోజనం పొందుతారని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి మోడీ 1,25,000 కిసాన్ సమ్మిద్ధి కేంద్రాలను రాజస్థాన్లో జాతికి అంకితం చేశారు. రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా 11వ విడత 8 కోట్ల 50 లక్షల రైతుల ఖాతాల్లో 17500 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు . ఐఫీఎల్ నానో యూరియా డి ఏ పి ద్రవం రూపంలో రైతులకు అందుబాటులో ఉన్నాయని రైతుల అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఓ ఎం రంగారావు మండల ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## ఏపి ఫార్మసీ కౌన్సిల్ సభ్యులుగా దిరిశాల ఎంపిక



ప్రభాతవార్త-ఏలూరు : ఏపి మెడికల్ కౌన్సిల్ కమిటీ సభ్యులు డా. దిరిశాల వరప్రసాదరావును ఏపి ఫార్మసీ కౌన్సిల్ సభ్యులుగా నామినేట్ చేస్తూ ఏపి మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. బి.ఎస్.శివారెడ్డి ఏపి ఫార్మసీ కౌన్సిల్ కు లేఖ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఏపి ఫార్మసీ కౌన్సిల్ సభ్యులుగా నామినేట్ అయిన డా. డి.వర ప్రసాదరావును మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల నాని అభినందనలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో ఫార్మసీ కౌన్సిల్ కు నామినేట్ చేసేందుకు సహకరించిన ఎమ్మెల్యే ఆళ్ల నానికి వరప్రసాద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కలిగించండి : ఎస్పీ ప్రశాంతి సూచన

## -ఏలూరులో ట్రాఫిక్ పిఎస్ ను ఆకస్మిక తనిఖీ



ప్రభాతవార్త-ఏలూరు : ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఖచ్చితమైన అవగాహన కలిగించాలని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి చెప్పారు. గురువారం ఏలూరులోని పోలీస్ లైన్ లో గల ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. అదేవిధంగా అనవసరమైనటువంటి వస్తువులను పోలీస్ స్టేషన్లో ఉంచరాదని అధికారులను ఆదేశించారు. అనంతరం ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించుట కోసం ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్లు వద్ద ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించే విధంగా అవగాహనను కలిగించాలని చెప్పారు. అలాగే కారులో ప్రయాణించే ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ డ్రైవింగ్ ను అరికట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను నిరోధించి, త్రిబుల్ రైడ్ ను చేసే వారి పట్ల ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రకారం జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఏలూరు పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ ను ట్రాఫిక్ సిబ్బంది నిర్వహించి ట్రాఫిక్ నియమ నిబంధన ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ ప్రశాంతి చెప్పారు.

# దశల వారీగా ఆందోళన

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తమ సమస్యలను పరిష్కారం కోసం దశల వారీగా ఆందోళన కార్యక్రమం చేపడతామని విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి తెలిపింది. జంగారెడ్డిగూడెంలో డివిజనల్& విద్యుత్ కార్యాలయం వద్ద గురువారం భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉధృతంగా పెరుగుతున్న గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

## 12.63 లక్షల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి విడుదల



నిడదవోలు జూలై 27 (ప్రభాతవార్త) :గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న ఉపనదులతో ఆఖండ గోదావరి లోకి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తున్నది .గత నాలుగు రోజులు క్రితం పెరుగుతూ తగ్గిన గోదావరి గత రెండు రోజులుగా క్రమేపి గంట గంటకు వరద గోదావరి పెరుగుతూ ఉన్నది. ధవళేశ్వరం వద్ద గురువారం ఉదయం 9 గంటలకు 12.50 అడుగులకు వరద నీటిమట్టం అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ధవళేశ్వరం వద్ద 13.60 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు సమీపంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. గోదావరిలోకి ఎగువ నుండి వస్తున్న వరద నీరు ఇన్ ఫ్లో 12.63.605 లక్షల క్యూసెక్కులు నీరు కాగా 4 అనకట్ట నుండి 175 గేట్లు ఎత్తివేసి అధికారులు 12.63 లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

కంసాల పాలెం బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న వరదనీరు

నిడదవోలు మండలం కంసాల పాలెం మాధవరం మధ్య ఉన్న ఎర్ర కాలవ వంతెన పైనుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అంతంతమాత్రంగా ఉన్న రాకపోకలను అధికారులు పూర్తిగా నిషేధించారు

## పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరం : జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త-ఏలూరు : పిల్లలకి ఎదుగుదలలో పౌష్టిక ఆహారం అందించడం ఎంత అవసరమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గత కొన్ని రోజులు క్రితం దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరితో కలిసి పద్మశ్రీ సత్యవోలు గ్రామంలో పర్యటిస్తుండగా పాలవలస రమేష్ కుమారుడు ఆరోగ్య పరిస్థితి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి వివరించగా మానవత దృక్పధంతో వెంటనే స్పందించి పెద్ద తిరుపతిలోని పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలోని డాక్టర్ తో మాట్లాడి బాబు ఆపరేషన్ కి ఏర్పాట్లు చేశారు. వారం రోజులు క్రితం సుమారు రూ.6 లక్షల ఖర్చుతో బాబుకి ఆపరేషన్ జరిగి సత్యవోలు గ్రామానికి విచ్చేసిన బాలుడిని, ఈ రోజు జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాటు దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అప్పన ప్రసాద్, మండల పరిషత్ అధ్యక్షుల బత్తుల రత్న కుమారి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, స్థానిక వైసిపి నాయకులు పెంకి శ్రీనివాసరావు, సొంగ ఉమా మహేశ్వర రావు, వైకుంటపు ధనుంజయ, ఘంట రామ్ మోహన్ రావు, కునుకు జగ్గారావు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణానికి మౌలిక సదుపాయాలు కల్పించండి



తణుకు, అత్తిలి , జూలై 27( ప్రభాత వార్త ):జగనన్న కాలని నిర్మాణాలు కోసం ప్రజలకు కావాల్సిన రోడ్లు, మంచినీరు వంటి సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పీవీ. ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతాప్ మాట్లాడుతూ జగనన్న ఇళ్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేయడానికి రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిర్మాణాలు కోసం తెచ్చుకున్న సామాగ్రి పట్టుకొని వెళ్లడానికి ముప్పు తిప్పలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇళ్ళు నిర్మాణం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం అంటే ఆదేనా అని విమర్శించారు. ఇప్పటికి ఇళ్లకు కరెంటు, మంచినీరు, డ్రైనేజీ వంటి ఇబ్బందులు ఉ న్నాయన్నారు.ఇంటి నిర్మాణం బిల్లు కూడా సకాలంలో రాకపోవడం వలన నిర్మాణాలు ఆలస్యం అవుతుందన్నారు.ఇప్పటి కైనా మౌలి సదుపాయాలు కల్పించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని ప్రతాప్ హెచ్చరించారు.

# 31న కైకలూరులో విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో కైకలూరు విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 31వ తేదీ సోమవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం ఇందుకు సంబంధించిన కరపత్రికను కలెక్టర్ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఏ పథక సంచాలకులు ఆర్.విజయరాజు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీ రావు, జేడీ ఎం.పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సుమారు 15 కంపెనీలతో ఈ నెల 31వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో 1200 ఉద్యోగ అవకాశాల కొరకు రూ.10 వేల నుండి 40 వేల వరకు జీతంతో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, కాజెంట్ ఈ సర్వీసెస్, డిక్సన్ టెక్నాలజీస్, డి-మార్ట్, టెక్నోట్రాన్స్ బిజినెస్ సొల్యూషన్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, సంగీత మొబైల్స్, బైజూస్, ముత్తూట్ ఫైనాన్స్, వై.ఎస్.కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, బిపిసిఎల్, కియా ఇండియా వంటి కంపెనీల నందు ఇంటర్న్%--%సాఫ్ట్ వేర్ డెవలపర్ (బి.ఎస్, హెల్త్ యిండియా), సిఎస్ఎస్/జావా (ఫ్రెషర్స్), ఆడిట్, అకౌంట్స్, ఇన్వెంటరీ, హెచ్ ఆర్ %ఇ% అడ్మినిస్ట్రేషన్, సూపర్వైజర్లు, కస్టమర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ ఆపరేటర్, సేల్స్ అసోసియేట్స్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్, వీవింగ్ ఆపరేటర్, స్పిన్నింగ్ ఆపరేటర్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, మెషినింగ్, ఫౌండ్రీ, ప్రమోటర్, బిడిఈ, బ్రాంచ్ ప్రమోటర్, స్టోర్ మేనేజర్, సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కస్టమర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, ఐటీ రిక్రూటర్, టెక్నీషియన్-యం ఐ జి%ఇ%ఏఆర్సి వెల్డర్ గ్యాస్ కట్టర్ %ఇ% ఫ్యాబ్రికేటర్, ట్రైనీ, జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆఫీసర్ %ఇ% ట్రైనీస్, మెయింటెనెన్స్ డిపార్ట్మెంట్ వంటి వివిధ రకాల కొలువులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారని తెలియజేశారు. ఆసక్తి గల యువత తమ బయోడేటాతో హాజరుకావాలని ఇతర వివరాలకు వరప్రసాద్ 9701357315, శ్యామ్ 8978524022 ను సంప్రదించాలని సూచించారు.

## దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ పథకాలు.. ఎమ్మెల్యే ఎలిజా..



లింగపాలెం ప్రభాతవార్త జూలై 27...దేశంలోఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి వివిధ రకాల ధ్రువపత్రాలు లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా అన్నారు లింగపాలెం మండలం వేములపల్లి గ్రామంలో జగనన్న సురక్ష గ్రామసభ గురువారం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం సచివాలయం ఆవరణలోమొక్కలు నాటారు ఉన్న మట్ల ఎలిజా చేతుల మీదుగా వివిధ ధ్రువపత్రాలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి గంగాధర్ రావు తాసిల్దార్ మురళీకృష్ణ మాజీ ఏఎంసీ ఛైర్మన్ మందలపు సాంబాబు ధర్మాజీగూడెం సొసైటీ చైర్పర్సన్ ఉప్పలపాటి ప్రసాద్ సీనియర్ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్ట సురేష్ మండల పరిషత్ రెండవ ఉ పాధ్యక్షులు కర్ణాటి ఝాన్సీ ఆనంద్ వైసిపి నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు మందడపు నరసింహారావు గారి కొండయ్య మువ్వ సాంబాబు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు వాలంటీర్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మణిపూర్ ఘటన ప్రతి ఒక్కరు ఖండించాలి



ఉండి. జులై 27.ప్రభాత వార్త : మణిపూర్ లో మహిళల నగ్న ప్రదర్శన దుశ్చర్యను ప్రతి ఒక్కరూ తీయుడు ఖండించాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపురం పార్లమెంట్ ఇన్ఛార్జ్ ముదునూరు గోపాలకృష్ణ రాజు గురువారం పిలుపునిచ్చారు. స్థానిక పెద్దపేట సెంటర్లు లో మణిపూర్ ఘటనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ముదునూరు గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా మణిపూర్ ఘటన ఉందన్నారు .మహిళలను నగ్నంగా ఊరేగింపు నగన ప్రదర్శన చేయటం సిగ్గుచేటు అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రమైన మణిపూర్ ఘటనను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాలని పిలుపునిచ్చారు . బిజెపి మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శించారు.మణిపూర్ ఘటనపై దేశ ప్రధానికాలంలో స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. మణిపూర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అఖిలభారత మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పర్యటించి బాధిత కుటుంబాల వారిని ఓదార్చి పరామర్శించిన దృశ్యాలను ప్రసారమాధ్యమాలలో రానీయకుండా సాటిలైట్లలో నిలుపుదలచేటు సిగ్గుచేటు అన్నారు .బిజెపి దేశంలో అధికారం ప్రగ్గాలు చేపట్టిన తర్వాత మహిళలపై హత్య లు, అత్యాచారాలు,పెరిగిపోయాయని విమర్శించారు ,మణిపూర్ ఘటనపై యావత్ భారతదేశం స్పందించిన ప్రధానికాలంలో స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు .మణిపూర్ లో కలవిక్త నిప్పరు కప్పి నివప్పుల ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడబాల గంగయ్య ,జ్రెక్ శ్రీను ,చింత ఆదిశేషు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## మహిళల పక్షపాతిగా నిలిచిన సీఎం జగన్ : జెడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త-ఏలూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలంలోని కలపర్రులో స్థానిక సర్పంచ్ వట్రపు విష్ణుకుమార్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు మరింతగా సంక్షేమ పథకాలు చేరువ చేసేందుకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు క్యాలెండర్ ప్రకారం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో అనేక పథకాలతో పాటు ఇళ్ల స్థలాలు కూడా మహిళల పేరిట అందిస్తున్నారని అన్నారు. దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అప్పన ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాతలకు అండగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందించి పండిన పంటను ప్రభుత్వమే కొను గోలు చేస్తోందన్నారు. అర్హులైన వారికి పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బత్తుల రత్న కుమారి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, ఎంపీటీసీ నాగరాజు, స్థానిక వైసిపి నాయకులు వట్రపు కోటిరెడ్డి, బొడదరపు వెంకటేశ్వరరెడ్డి, చిన్నం బుజ్జి, గోవిందరెడ్డి, తాసిల్దార్ విజయ్ కుమార్ రాజు, ఎంపీడీవో నిర్మల జ్యోతి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబును లోకేష్ ను విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదు



కొయ్యలగూడెం, జూలై-27, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను విమర్శించే స్థాయి జోగి రమేష్ కు లేదని తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి ఒక ప్రకటనలో మంత్రి జోగు రమేష్ ను హెచ్చరించారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు జరుగుతుంటే జగన్ ప్రభుత్వం నోరు మెదపడం లేదని మేగల దేవి మండిపడ్డారు. ప్రతిపక్ష నేతలను విమర్శించే పదవులు సంపాదించుకోవడం అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఇంటి మీదకు వెళ్లినందుకు తనకు వైసిపి ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చిందని ఆ విషయాన్ని మర్చిపోవద్దని ఆమె గుర్తు చేశారు. మరల చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత విమర్శలు చేసి సీటు సంపాదించుకోవాలని తనకే సాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధిలో విఫలం చెందిందని, రాష్ట్రంలో ఎటువైపు వెళ్లాలన్న రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని నిరుపేదలకు ఇల్లు ఇస్తానని చెప్పి పుంత దారులు, స్మశానాల దగ్గర,చెరువుల వద్ద, కాలువల వద్ద ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిని పూర్తి చేయకుండానే రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవానికి ఇల్లు ఇస్తామని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావుల్లో చంద్రబాబు నాయుడు ఒకరిని జోగి రమేష్ మర్చిపోయినట్టు ఉన్నారని గుర్తు చేశారు.రానున్న 2024 ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మహిళలందరూ కలిసి చంద్రబాబు నాయుడుని మరల ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె అన్నారు. సంక్షేమ పథకాలు పేరుతో ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లు రద్దు చేశారని గుర్తు చేశారు.

# వానాకాలం వ్యాధులు.. నివారణ చర్యలు



**అతిసారం/ ద్రవ విరేచనాలు/ బేదులు/ దస్తులు**

- ఆకుకూరలు వండేముందు వాటిని ఉప్పు నీళ్లలో నానబెట్టి శుభ్రంగా కడిగి, వాడాలి. ఎందుచేతనంటే వాటిల్లో పురుగులు, సూక్ష్మమైన బాక్టీరియా, ఎమీబా కలుషితం ఉండవచ్చు.
- వండేటప్పుడు బాగా ఉడకబెట్టాలి ఎందుకంటే ఒకవేళ ఈ బాక్టీరియా కలుషితం ఉన్నప్పుడు అవి దగ్ధమై పోయేలా.
- వంటచేసేవారి పరిశుభ్రత ముఖ్యం. కలుషితాహారం పెట్టకుండా ఉంచకూడదు.
- . చేతిగోళ్ళు కత్తిరించుకోవాలి: గోటి/గోరు అడుగున నల్లటిమట్టి క్రిమిపూరితం.
- ఆహార పదార్థాలమీద దగ్గవద్దు, తుమ్మవద్దు, చెమట బిందువులు పడకూడదు.
- జుట్టు శుభ్రత పాటించాలి. తగు నివారణ చర్య టోపీధరించడం.
- ధూమపానం, మద్యపానం నిషేధం ఈగలు, దోమలు రోగవాహకాలు. కాబట్టి పరిసరశుభ్రత అవసరం.

**శ్వాస సంబంధమైన వ్యాదులు ...**

జలుబు/రొంప/పడిసెం : తీవ్రజలుబు, రైనోవైరస్ వల్ల సంభవిస్తుంది. జలుబు చేసినవారు దగ్గటం, తుమ్మటం ద్వారా వైరస్‌లు పరిసరం లోనికి విసర్జింపబడుతాయి. ఆరోగ్యవంతుడు ఈ వైరస్ కలుషిత గాలి పీలిస్తే జలుబుకు గురిఅవుతాడు. అంతర్గత కాలం అనగా వైరస్ శరీరంలో చేరి లక్షణాలు కలుగజేసే వ్యవధి కొన్ని గంటల నుండి 1 లేదా 2 రోజులు.

**లక్షణాలు :** ఒళ్లు సలపరింత, దగ్గు, ముసముసలాడుతూ ఉండటం, తల, మెడ ఒళ్ళు నొప్పి, కళ్ళల్లోంచి ముక్కులోనుంచి నీరుకారడం, తుమ్ములు, ముక్కుదిబ్బెడ, గ్రసనిశోథం, గొంతు బొంగురుపోవడం.

వేడి నీళ్లతో ఆవిరి పీల్చడం తులసి, ఆకు నమలటం, కరక్కాయ+సైంధవ లవణం పొడి నోట్లో వేసుకోవడం

**ఇన్‌ఫ్లూయన్‌జా, విషపడిసం :** హెచ్ఐఎన్ఐ వైరస్ శోధం : అంతర్గత కాలం: 1 నుండి 3 రోజులు లక్షణాలు: అకస్మాత్తుగా చలి, వణుకు, జ్వరం దగ్గు, అమిత శక్తిపాతం, ఒళ్ళు నొప్పులు, దయనేచ్ఛ, వాంతులు, అవసాదం, కండరాల తీపు మహామారిగా సంభవిస్తుంది.

పక్షలకు సంబంధించిన ఇన్‌ఫ్లూయాన్‌జా, హెచ్5 ఎన్1 వైరస్ వలన మనిషికి గూడ సంభవిస్తుంది.

వరాహ విషపడిసెం/సూకర విషపడిసెం ఎ(హెచ్ఐఎన్ఐ) వైరస్ ద్వారా సంక్రమిస్తుంది.

**న్యుమోనియా :** ఊపిరితిత్తుల శోథం ఊపిరితిత్తుల ప్రదాహం/శోథం

**ఎ. బాక్టీరియా వలన, బి. వైరస్ వలన**

**ఆయత్తపరచే అంశాలు :** • చలిగాలి, తంబాకునమలుట, గుట్కా, పాన్‌మసాలా, చుట్ట, బిడి, సిగరెట్ వాడుక, నశ్యం పనీల్చుట, హుక్కా పీల్చుట, మద్యపానం, హెచ్ఐవి సంపర్గం, వాతావరణ కాలుష్యం.

**డిఫ్తీరియా:** కంఠవాతం, విషగొంతునొప్పి, పిల్లల్లో బహు తీవ్రమైన అంటువ్యాధి, చలికాలంలో ఎక్కువగా ప్రబలుతుంది.


**లక్షణాలు:** టాన్సిల్స్ మీద, గొంతులో బూడిదరంగు అకుపచ్చపొర కనబడుతుంది.

**దుష్పరిణామములు :** 1. హృదయ కుడ్యశోథం.

**నివారణ :..** •. శరీరం చలికి బలికాకుండా వెచ్చటి దుస్తులు ధరించడం.

- పిల్లలకు డిపిటి టీకాలు ఇప్పించడం.
- రోగిని వివిక్తతలో ఉంచటం, ఇతరులను రోగిదగ్గరకు రానీయకుండా జాగ్రత్త తీసుకోవడం.

**చర్మ శోథం...** శీతల ప్రదేశాల్లో బురద, రొచ్చు ఉన్నచోట పనిచేసే కారణంగా శరీర భాగాలు తడికి చలికి గురయ్యై, ముఖ్యంగా పాదాలు పాసిపోతాయి.



వలన విరేచనాలు, జ్వరం బాధలు చూస్తుంటాం.

**చీముర‌క్త విరేచనాలు :** పెద్దపేగులో శోథం కారణంగా పొట్టలో నొప్పివేడి మంట వాపుతో కూడిన అస్వస్థత. బాక్టీరియా వలన సంభవించేది కాబట్టి బాసిలరీ అస్వస్థత అంటారు.

**టైఫాయిడ్ జ్వరం :** కలుషిత ఆహారం, ఫోర్కులు, చేతివేళ్ల, ఈగల, పురీష కలుషితం ద్వారా సంపర్కం వ్యాపనం అవుతుంది. ప్రేగులలో వ్రణములు తేలి, సన్నిపాతం కల్గించే విషజ్వరం. రోగి నాలుకమీద నీరుకావి వర్ణముగల పాకుడు కనిపిస్తుంది. శిరస్సు ఛేదించే నొప్పి ఉంటుంది. గుండె మాంద్యం అనగా నాడివేగం తగ్గడం ఉంటుంది. ప్రేగుల్లో వ్రణములు బద్దలయితే ప్రమాదం-ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. టైఫాయిడ్ సూక్ష్మక్రిములు పురీషంలో ఉంటాయి. దీన్ని వాహకపు దశ అంటారు.

**శోథంతో కూడిన పేగువాపు :** ఎక్కువ కారం, మసాలా, ఉదాహరణ బిరియానీ, పాసిపోయిన ఆహారం తిన్నందువలన సంభవిస్తుంది. 'మితిహాయి అతిహాని' సూత్రం ప్రకారం మితభోజీగా ఉండాలి. శుచిభోజీ ఆరోగ్యప్రదం.

**కలరా (విషూచి మహామారి):** ప్రాణహాని కలిగించు అతిసారం. బియ్యం కడిగిన నీళ్లవలె పురీషం పెక్కుసార్లు వస్తుంది. వాంతులు నిర్జలీకరణం,కండరములు సాగిలబడుట దీని లక్షణాలు. ఒకకాలంలో పెక్కుమందిని పీడించే మారి.



**చికిత్స :** ద్రవాలు సిరద్వారా శరీరంలోకి ఎక్కించుట. ఒఆర్ఎస్ నాటిద్వారా ఇచ్చుట.

**నిత్యజీవితంలో పాటించవలసిన జాగ్రతలు :**

- బయట నుంచి ఇంట్లోకి రాగానే కాళ్ళు, పాదాలు కడుక్కోవాలి.
- చేతులమీద ఎన్నో క్రిములుంటాయి. ప్రతిచర్య ఆచరించేముందు, ఆచరించిన తరవాత చేతులు సబ్బునీళ్లతో శుభ్రంగా కడుగుకొనవలెను.
- పానీపూరి, జివ్వాచాపల్యం: అమ్మేవాడు చేతులు కడుక్కోడు, తినేవాడూ చేతులు కడుక్కోడు.
- పండువలచి తినే విధానం అందరూ చేసేది ఏమిటంటే :
- అరటితొక్కవలచి, అదే చేత్తో పండుతుంపి ఇస్తారు.
- కమలాఫలం తోలు వలచి, అదే చేతులతో తొనలు తీసి ఇస్తారు. పండ్ల తొక్క, తోలు మీద ఈగలు ముసిరి ఉంటాయి, అందువలన క్రిముల సోకుడు సంభవించి ఉంటుంది. కాబట్టి తొక్క, తోలు వలచిన తర్వాత చేతులు కడుక్కుని పండుభాగం, తొనలు ముట్టుకొని తినాలి లేదా ఇంకొకరికి ఇవ్వాలి. అరటిపండు తొక్కను పక్కనే పడేయకూడదు: దాని మీద పాదం పడితే జారుడు ప్రమాదం కాబట్టి చెత్తకుండీలో పడేయ్యాలి.
- త్రాగేనీటిని, తినేతిండిని మూతపెట్టి ఉంచాలి. ఫ్రిజ్‌లో కూడా మూత



**డా. ఒ.ఎ.శర్మ**

# రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయురాలు..

**శ్రావ్యమైన సంగీతానికి రాళ్లైనా కరుగుత యంటారు. పాటలు మనసుకు ఆహ్లాదాన్ని పంచడమే కాదు..పలు అంశాలపై అందరిలో అవగాహనా పెంచుతాయి. అలాంటి ఓ చక్కటి సందేశాత్మక పాటకు కర్త, కర్మ, క్రియ, అన్నీ తానై ప్రధాని మోదీ మన్నన లందుకున్నారు. ఇండియన్ -అమెరికన్ గాయని ఫల్గుణీ షా. ఈ ఏడాదిని ఐక్యరాజ్యసమి 'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో..**

ప్రధాని కోరిక మేరకు ఆమె తన భర్త గౌరవ్ షాతో కలిసి మిల్లెట్స్‌పై ఓ పాట రాసి పాడారు. ఈ పాటలో మెదీజీ కూడా గీత రచనతోపాటు గాత్ర సహకారాన్నీ అందించడం విశేషం. చిన్నారుల్లో స్ఫూర్తి నింపే పాటలు రాస్తూ, పాడుతూ.. ఇప్పటికే రెండు గ్రామీ పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకున్న ఫల్గుణి.. భారతీయ సంగీత శైలికి ఆధునిక శైలిని జత చేస్తూ ఆల్బమ్స్ రూపొందించడంలో దిట్ట. మరి తాను ప్రధానితో కలిసి రాసి, పాడిన మిల్లెట్స్ పాట తాజాగా విడుదలైన నేపథ్యంలో ఈ పాటల పూదోట సంగీత ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

**మిల్లెట్స్‌పాట.. ఆలోచన అలా ! ....** వివిధ అంశాలపై సందేశాత్మక పాటలు రాస్తూ, చిన్నారుల్లో స్ఫూర్తి నింపేలా పాటలు పాడుతూ.. సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు ఫల్గుణి. గతేడాది రెండో గ్రామీ అవార్డును అందుకొని.. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్రకెక్కిన ఆమె. తాజాగా మరో సందేశాత్మక పాటతో మన ముందుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆకలి సమస్యను నిర్మూలించేందుకు.. ఐక్యరాజ్య సమితి ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన సంగతి తెలిసిందే? ఈ నేపథ్యంలోనే చిరుధాన్యాల ప్రాముఖ్యం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను బాణీలుగా సమకూర్చుకొని ఓ చక్కటి పాట రాశారు ఫల్గుణి. ఇందులో తన భర్త గౌరవ్‌షాతో పాటు ప్రధాని మోదీ సహకారం కూడా ఉందంటున్నారామె.

గ్రామీ అవార్డు గెలుచుకున్నాక కొన్నాళ్లకు ముంబయి వచ్చాను. అదే సమయంలో ఢిల్లీకి వెళ్లి మోదీజీని కలిశా. అప్పుడు మిల్లెట్స్‌పై ఓ పాట రాయమని ఆయన సూచించారు. ఈ క్రమంలో ఆయన్నీ సహకరించాల్సిందిగా కోరాను. అందుకు మోడిజీ ఒప్పుకోవడంతో నేను మావారు, మెదీజీ ముగ్గర కలిసి ఈ పాటను రాశాం. ఈ క్రమంలో కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా.అయితే తాజాగా విడుదలైన ఈ పాట కోసం మోదీజీ తన గాత్రాన్ని కూడా అరువిచ్చారు. పాట మధ్యలో ఆయన బాణీలు, గాత్రాన్ని, మీరు వినచ్చు. ప్రస్తుతం హిందీ,ఇంగ్లిష్, ఈ రెండు భాషల్లోనే అందుబాటులో ఉన్న ఈ పాటను త్వరలోనే ఇతర ప్రాంతీయ భాషల్లోకీ అనువదించి.. ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాల ప్రాముఖ్యాన్ని తెలియజేయాలనుకుంటున్నా. అంటూ చెప్పుకొచ్చారు ఫల్గుణి.. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు మోదీ.. ఫల్గుణి దంపతులతో కలిసి ఈ పాటను ఆవిష్కరించారు. ఫల్గుణి సొంతూరు ముంబయి. ఆమె కుటుంబంలో అందరూ సంగీతంలో ప్రవేశం ఉన్న వారే! తన తల్లి, బామ్మ.. ఇద్దరూ సంగీత కళాకారులు కావడం, సోదరుడు తబలా వాయిద్యకారుడు కావడంతో.. వాళ్ల స్ఫూర్తితో ఫల్గుణి కూడా పాటపై ప్రేమ పెంచుకుంది. ఇలా మూడేళ్ల వయసు నుంచే సంగీతంలో ఓనమాలు నేర్చుకోవడం ప్రారంభించిందామె. ఈ క్రమంగానే జైపూర్ ఘరానా సంగీత సంప్రదాయాన్ని ఒంటబట్టించుకుంది. ఇందులో భాగంగానే రోజుకు 16 గంటలు సాధన చేసేది. ఆపై దిగ్గజ సారంగి విద్వాంసుడు ఉస్తాద్ సుల్తాన్ ఖాన్ దగ్గర శిక్షణ తీసుకుంది. బనారసీ స్టైల్ ఠుమ్రి అనే భారతీయ సంగీత స్వరశైలిలో ఆమె దిట్ట. ఇలా స్వదేశంలో సంగీతాన్ని అవపోసన పట్టిన ఫల్గణి 2000లో అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడింది.

**పిల్లల కోసంప్రత్యేక ఆల్బమ్స్ ...** 2007లో ఆగ్నేయాసియా జానపదాలతో పాశ్చాత్య సంగీతాన్ని మేళవించి.. తన సొంత పేరుతో సోలో ఆల్బమ్‌ను రూపొందించారు ఫల్గుణి. ఇది అంతర్జాతీయంగా ఆమెకు బోలెంత పేరు తీసుకొచ్చింది. తన సంగీతంతో ఎక్కువగా పిల్లల్లో స్ఫూర్తి నింపేలా ఆల్బమ్స్



రూపొందిస్తుంటారామె. పిల్లలు పాటల రూపంలో చాలా విషయాలు నేర్చుకుంటారు. భాష, జంతువులు, ఆహార పదార్థాలు, వంటకాలు, వివిధ దేశాల సంస్కృతులు-సంప్రదాయాలు, ట్రాఫిక్ సిగ్నల్స్.. ఇవన్నీ వాళ్లకు సరళంగా



అర్థం కావాలంటే అందుకు పాటే వారిధి. దీంతో వాళ్లు అటు సంగీతాన్ని ఎంజాయ్ చేస్తూనే ఇటు వివిధ విషయాల్ని ఒంటబట్టించుకుంటారు. అంటారు ఫల్గుణి. ఆల్బమ్స్‌తో పాటు పలు సంగీత ప్రాజెక్టులు, లైవ్ షోలలో భాగమవుతూ బిజీగా గడిపే ఆమె. 2009లో అప్పటి యూఎస్ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతుల సమక్షంలో ఎఆర్ రెహమాన్‌తో కలిసి సంగీత ప్రదర్శన ఇచ్చారు. రెహమాన్‌ని తన స్ఫూర్తిగా భావించే ఆమె. ఆయనతోనే కలిసి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడం జీవితంలోనే మర్చిపోలేని అనుభూతి అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

**రెండుసార్లు దక్కిన 'గ్రామీ' !...** అంతర్జాతీయంగా సంగీత ప్రతిభకు పట్టం కట్టే ప్రతిష్టాత్మక గ్రామీ పురస్కారం గెలుచుకోవడం సంగీత కళాకారులకు ఓ స్వప్నం లాంటిది. తన అద్భుతమైన గాత్రం, ప్రతిభతో అలాంటి అరుదైన ఘనతను ఒకటి కాదు. రెండుసార్లు సాధించారు. ఫల్గుణి. 2018లో ఫాలూస్ బజార్ పేరుతో ఆమె రూపొందించిన ఆల్బమ్ గ్రామీలో మొదటిసారి పోటీపడింది. తన నాలుగేళ్ల కొడుకు నిషాద్ స్ఫూర్తితో భారతీయ సంప్రదాయాలు, ఇండియన్ నేటివిటీ రంగరించి.. 12 పాటలతో హిందీ, ఇంగ్లిష్, గుజరాతీ భాషల్లో విడుదల చేసిన ఈ ఆల్బమ్ 2019లో తొలి గ్రామీ పురస్కారం దక్కింది. ఇక గతేడాది. 'ఎ కలర్‌ఫుల్ వరల్డ్' పేరుతో ఆమె రూపొందించిన పిల్లల ఆల్బమ్‌కి గాను (ఉత్తమ పిల్లల మ్యూజిక్ ఆల్బమ్' విభాగంలో రెండో గ్రామీ గెలుచుకున్నారు ఫల్గుణి. ఇలా రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయరాలిగా చరిత్రకెక్కారీ ముంబయి సింగర్. ❑

# చిట్కాలు పిల్లలకూ చెప్పండి..

**టీనేజీ అమ్మాయిలు సౌందర్య పోషణ మీద ఎక్కువగా దృష్టి పెడతారు. చిన్నవాటినే భూతద్దంలో చూస్తుంటారు. ఒత్తిడికి గురవుతారు. ఇలాంటి సమయంలో తల్లి తన అనుభవాలు పంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదురర్కొంది, ఏ పరిష్కార మార్గాలను అనుసరించిందీ వివరిస్తే పిల్లలకు సాంత్వన కలుగుతుందంటున్నారు.**



- ఈ వయసులో అమ్మాయిలు ఎక్కువగా మొటిమలు, మెడ వెనుక భాగం నల్లగా మారడం, అవాంఛిత రోమాలు, జుట్టురాలడం వంటి సమస్యలతో బాధ పడుతుంటారు. వాటిని చూసి భయపడుతుంటారు. ఏవేవో క్రీములను, నూనెలు ప్రయత్ని స్తూంటారు. సఫలమైతే పర్లేదు, విఫలమైతే తమలో ఏదో లోపం ఉందని భావిస్తుంటారు. అలాంటి సమయాల్లో తల్లి తనకూ ఇలానే జరిగిందని కొన్ని ఉదాహరణలు చెప్తే వారి మనసు కాస్త కుదుటపడుతుంది.
- వాటిలో కొన్ని వారసత్వంగా, కొన్ని హార్మోన్ల మార్పుల వల్ల వస్తాయని వివరించండి. కొద్ది రోజుల తర్వాత వాటంతటఅవే పోతాయని తెలపండి.
- వయసులో ఉన్నప్పుడు మీరు పాటించిన చిట్కాలను వారికీ చెప్పండి. విశ్వాసం కలుగుతుంది.
- పక్కనున్న పిల్లలతో పోల్చుకుంటూ తాము అలా లేమని బాధ పడుతుంటారు. బరువు, ఎత్తు, శరీరాకృతి విషయాల్లో వారికి వారే బాడీ షేమింగ్ చేసుకోకుండా జాగ్రత్త పడండి.
- ఆరోగ్యమైన జీవనశైలిని పరిచయం చేయండి. నీళ్లు, ఆహారం, వ్యాయామం వంటి విషయాల్లో మంచి అలవాట్లు చేయండి. దీనివల్ల మీ బంధం కూడా బలపడుతుంది. సమస్య మరీ తీవ్రంగా ఉంటే నిపుణుల సాయం తీసుకోండి. ❑

## చెలిచిట్కా



క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది.

# వెన్న మురుకులు

**కావలసినవి :** బియ్యప్పిండి- అరకేజీ, శనగపిండి- పావు కేజి, వెన్న -పావు కేజి ఉప్పు- 2 టీస్పూన్‌లు లేదా రుచికి తగినంత , జీలకర్రపొడి- టీస్పూన్, వేడినీరు- అరలీటరు, నూనె-అరకేజీ.

**తయారీ :**

- బియ్య పిండి, శనగపిండిని కలిపి జల్లించాలి.
- ఇందులో వెన్న వేసి సమంగా కలిసే వరకు వేళ్లతో మర్దన చేస్తూ కలపాలి.
- ఇప్పుడు ఉప్పు, జీలకర్ర పొడి, ఇందువ వేసి మరోసారి కలపాలి.
- . ఇందులో వేడినీటిని పోసి ముద్దగా కలుపుకోవాలి.
- మురుకుల గొట్టంలో వేసి ఒకసారి వత్తుకుని చూసుకోవాలి.
- .తీగసరిగ్గా పడకుండా మధ్యలో విరిగిపోతుంటే పిండి మీది కొద్దిగా నీటిని చిలకరించి కలుపుకోవాలి.
- . బాణలిలో నూనె వేడి చేసి పిండిని మురుకుల గొట్టంలో వేసుకుని నూనెలోకి వత్తుకోవాలి.
- దోరగా కాలిన తరవాత చిల్లు గరిటెతో తీసుకోవాలి. పిండినంతటినీ ఇలాగే చేసుకోవాలి.
- ఈ మురుకులు రెండు వారాల వరకు తాజాగా ఉంటాయి. ❑



# బ్యాగు మన్నికలో జాగ్రత్తలు

బ్యాగు బాగుండటం అంటే. అందంగానో, ఫ్యాషన్‌గానో ఉండటం కాదు అది మన్నికగా, సౌకర్యంగా ఉండాలి. అందుకోసమే ఈ జాగ్రత్తలు.

- హ్యాండ్‌బ్యాగుల్లో కనిపించిన వస్తువులన్నీ పెట్టి నింపేస్తుంటాం. అవసరమైనప్పుడు చిల్లరో, ఐడి కార్డో చేతికి చిక్కాలంటే బోలెడు కష్టపడాలి. అలాకాకుండా ఉండాలంటే వస్తువులకు ఆర్గనైజర్లు ఉన్నట్లే దీనికి కావాలి. ఇందుకోసం జిప్‌లాక్ కవర్లూ, ట్రాన్స్‌పరెంట్ బ్యాగులూ, చిన్న చిన్న పర్సులు వంటి వాటిని వాడుకో వచ్చు.
- బ్యాగుల్ని ఎన్నిరోజుకోసారి శుభ్రం చేస్తారు. గుర్తొచిన ప్పుడు మాత్రం అని సమాధానం చెప్పకండి. కచ్చితంగా వారానికోసారి సామాన్లన్నింటినీ బయటకు తీసి గాలికి ఆరనివ్వండి. ఒకవేళ మేకప్ సామగ్రి, ఇతరత్రా వస్తువుల తాలూకు మరకలేవైనా పడితే మాత్రం అరకప్పు నీళ్లల్లో చెంచా చొప్పున వంటసోడా, వెనిగర్‌లు తీసుకుని అందులో ముంచిన దూదితో శుభ్రం చేయండి. అప్పుడు క్రిములు చేరవు. దుర్వాసనా రాదు.
- ఒకటికి మించి బ్యాగలున్నప్పుడు కొందరికి వాటిని రోజూ వాడే అవసరం ఉండకపోవచ్చు. ఇలాంటప్పుడు వాటిని అలానే వదిలేయొద్దు. న్యూస్‌పేపర్‌ని ఉండలుగా చుట్టి..అందులో నింపి భద్రపరచండి. అలాకాకుండా ఎక్కువ రోజులు వాడం అన్నప్పుడు ఇలా పెట్టిన బ్యాగుని ఓ కవర్‌లో పెట్టి దాయండి. ❑



# పెదాలు మెరవాలంటే..

చర్మం తేమను కోల్పవడం వల్ల ఆ ప్రభావం పెదాలపై కూడా పడుతుంది. తద్వారా పెదాలు పొడి బారిపోయి నిర్జీవమైపోతాయి. అలాంటప్పుడు ఈ న్యాచురల్ లిప్ స్క్రబ్స్‌ని ఉపయోగిస్తే పెదాలు తిరిగి మెరుపు సంతరించుకుంటాయి.



- అర టీస్పూన్ చొప్పున దాల్చిన చెక్క పొడి,తేనె, ఆలివ్ నూనె తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై రాసి మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకొని లిప్ బామ్ రాసుకుంటే సరిపోతుంది.
- రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున కమలాఫలం తొక్కల పొడి, బ్రౌన్ షుగర్ తీసుకొని అందులో కొన్ని చుక్కల బాదం నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో 30 సెకన్లపాటు పెదాలపై మర్దన చేసుకొని కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది.
- తేనె, బ్రౌన్ షుగర్, వీటిని టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల లావెండర్ నూనె కలిపి పెదాలపై రాసుకోవాలి. రెండు నిమిషాల పాటు నెమ్మదిగా మర్దన చేసి ఆపై కడిగేసుకుంటే పెదాలు మృదువుగా మారతాయి.
- జరకగా ఉన్న కాఫీ పొడి, తేనె.. ఈ రెండింటినీ టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై నెమ్మదిగా మర్దన చేసుకొని రెండు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే పొడి బారిన పెదాలు మెరుపును సంతరించుకుంటా. కొన్ని గులాబీ రేకల్లో కొన్ని పచ్చిపాలు పోస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. పెదాలపై కాసేపు మృదువుగా రుద్దుకొని కడిగేసుకుంటే ఇటు పెదాలు తేమను తిరిగి పొందడంతోపాటు అటు మంచి రంగులోకి వస్తాయి. ❑




# వివేకవంతుల విధ్యుక్త ధర్మం

**ఆధ్యాత్మికం**

రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలు చదువుతున్నప్పుడు ఆ గ్రంథాలను రచించిన మహర్షులు కొండల్లో, గుట్టల్లో, గుహల్లో వేల ఏండ్లు తపస్సు చేసి, గడ్డాలు, మీసాలు పెంచి రచించిన వారిని, వారు సర్వజ్ఞులని, మనం వారు చెప్పిన దాన్నంతా గుడ్డిగా నమ్మాలని అనుకోరాదు. భగవంతుడు మనకు ప్రసాదించిన వివేకాన్ని వినియోగించాలి వారికంటే మనం అల్పజ్ఞులమని ఆత్మ న్యూనతా భావానికి లోనుకారాదు. అత్యంత జాగ్రత్తగా ప్రతి వాక్యాన్నీ పరిశీలించి, చాలా మంది, మేము మంచిని గ్రహించి చెడుని విస్మరిస్తాం అని అంటుంటారు. అది కేవలం వారి స్వార్థాన్ని వారు చూసుకోవటమే అవుతుంది. వివేకవంతులు, విద్యా వంతులు అంతటితో తృప్తి పడరాదు. ఎంతో కృషి చేసి వారు గ్రహించిన మంచిని మంచిగా, చెడును చెడుగా, సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా స్పష్టంగా తమ స్వజనులకు, బంధు మిత్రులకు ఎత్తి చూపివారిలో ఆలోచనలను రగుల్కొల్పి వివేకజ్యోతిని వెలిగించాలి. అలా చేయటం ప్రతి విద్యావంతుని, వివేక వంతుని విధ్యుక్త ధర్మం అలా చేస్తేనే సంఘంలోని మూఢనమ్మకాలు, మూర్ఖ ఆచారాలు రూపుమాసిపోయేది మామట్టుకు మేం మంచిని గ్రహించి మా జీవితాలను బాగుచేసుకొంటాం, ఇతరులు ఏమైతే మాకేమి? ఇతరుల తలనొప్పి తమకు ఎందుకు? అని మహర్షి దయానందసరస్వతి, వివేకానంద స్వామి లాంటి మహనీయులు అనుకొని ఉండింటే ఈ సమాజం ఎంత హీనస్థితిలో ఉండేదో ఊహించలేము. ఈ మహనీయులు నిస్వార్థత, ప్రేమ, జ్ఞానం, పరోపకార గుణాలు కల్గి ఉండటంలో ఏ పురాతన మహర్షికన్నా తక్కువవారు కారు. వారు అన్ని ముఖ్య గ్రంథాలను విశ్లేషించి అందలి మంచి చెడులను నిర్భయంగా నిర్మొహమాటంగా చాటిచెప్పి అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న జాతిని జాగృత పరిచారు. మనకర్తవ్యమూ అదే. ఆ సత్కార్యాన్ని సక్రమంగా నెరవేర్చుటకు భగవంతుడు మనకు ధైర్యాన్ని జ్ఞానాన్ని పుష్కలంగా ఇచ్చుగాక, ఆయన ఆశీస్సులు సదా మనపై ఉందుగాక.

**- రాచమడుగు శ్రీనివాసులు**



## సిక్స్‌ప్యాక్‌లో అర్జున్ టెండూల్కర్, నెట్టింట వైరల్

**ముంబయి:** సెలబ్రిటీ పిల్లలంటే అందరికీ ఆసక్తే. వాళ్లకు సంబంధించిన చిన్న విషయం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్. ఈ క్రమంలో ఇటీవల ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నెట్టింట వైరల్‌గా మారాడు. ముంబయి ఇండియన్స్ తరఫున ఆడాడు. ఈ 23 యేళ్ల పేసర్ దేవధర్ ట్రోఫీలో సౌత్ జోన్ జట్టు తరఫున ఆడుతున్నాడు. తన ఆటను మెరుగుపరుచుకుంటూనే అర్జున్ ఫిట్‌నెస్‌పైనా దృష్టిపెట్టాడు. దీనికోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుతం అర్జున్ చొక్కా లేకుండా సిక్స్ ప్యాక్ ఫొటోను మిర్రర్ సెల్ఫీగా ఇన్‌స్టాలో పంచుకున్నాడు. దీంతో ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, శుభ్‌మన్‌గిల్ కూడా సిక్స్‌ప్యాక్ సంబంధించిన ఫొటోలు గతంలో పంచుకున్నారు. ఇప్పుడు అర్జున్ కూడా వారి అడుగుజాడల్లో సిక్స్‌ప్యాక్‌తో అనుసరిస్తున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

## జొకోవిచ్ తండ్రి సంచలన వ్యాఖ్యలు

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ:** సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ ఈ యేడాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ యేడాది జనవరిలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన జకోవిచ్ 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో మెరిశాడు. అయితే ఇటీవలే వింబుల్డన్ ఫైనల్లో అల్కారాజ్ చేతిలో అనూహ్యంగా ఓడినప్పటికీ మరిన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ కొట్టే సత్తా జొకోవిచ్‌కు ఇంకా ఉంది. ఇప్పటికే 23 టైటిల్స్‌తో పురుషుల టెన్నిస్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ఆటగాడిగా జకోవిచ్ చరిత్రకెక్కాడు. ఆగస్టులో యూఎస్ ఓపెన్ జరగనున్న నేపథ్యంలో జకోవిచ్ దానికి సంబంధించిన ప్రిపరేషన్‌ను ఇప్పటికే మొదలు పెట్టాడు. తాజాగా జకోవిచ్ తండ్రి స్ర్డజన్ జకోవిచ్ అతని కొడుకు రిటైర్మెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వచ్చే యేడాది జకోవిచ్ టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పే అవకాశముందని తెలిపాడు. టెన్నిస్ ఆట అనేది శారీరకంగా, మానసికంగా ఎంతో సవాల్‌తో కూడినది. అందుకోసం చాలా కష్టపడాల్సి ఉంటుంది. దాంతో, జీవితంలో ఇతర పనులు చేసేందుకు అతడికి సమయం ఉండడం లేదు. టెన్నిస్ అనేది జకోవిచ్ జీవితంలో ఓ భాగం. అంతేకానీ అదే జీవితం కాదు అని పేర్కొన్నాడు. జకోవిచ్ ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడనే వార్తతో అతడి అభిమానుల్లో ఒకింత ఆందోళన మొదలైంది.

# కోహ్లి డాన్స్ మూమెంట్స్

### షాక్ తిన్న హార్దిక్ పాండ్యా

**ముంబయి:** టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ఇటీవలే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. విండీస్‌తో జరిగిన రెండో టెస్టు ద్వారా 500వ మ్యాచ్ మైలురాయిని అందుకున్న కోహ్లి సెంచరీతో మెరిసి మ్యాచ్‌ను మధురానుభూతిగా మలుచుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 76వ శతకం సాధించి మరో రికార్డు నెలకొల్పాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. దాంతో, టిమిండియా టెస్టు సిరీస్‌ను 1,0తో చేజిక్కించుకుంది. అలా టెస్టు సిరీస్ ముగియగానే వన్డే సిరీస్‌కు టీమిండియా సన్నాహకాలు మొదలుపెట్టింది. గురువారం తొలి వన్డే ప్రారంభానికి ముందు నెట్ ప్రాక్టీస్‌లో కోహ్లి చేసిన పనికి నవ్వులు పూయించింది. విషయంలోకి వెళితే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సాధన చేసిన కోహ్లి ఒక బంతికి చక్కటి షాట్ ఆడి తనదైన శైలిలో సంబురాలు చేసుకున్నాడు. మంచి బంతి వేస్తే ఇలా కొట్టాడేంటి? అన్నట్లు పాండ్యా చూస్తుంటే కోహ్లి మాత్రం ఈ బంతి బౌండ్రీ దాటడం పక్కా అన్నట్లు డ్యాన్స్ చేశాడు. సాధారణంగా ఫీల్డ్ అంపైర్లు ఫోర్ సిగ్నల్ ఇస్తున్నట్లు తనదైన డ్యాన్సింగ్ స్టైల్లో చేతులు ఊపుతూ విచిత్ర హావభావాలు పలికించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## తొలి వన్డేలో సంజూ శాంసన్‌కు దక్కని చోటు



**బ్రిడ్జ్‌టౌన్:** టీమిండియా సీనియర్ వికెట్‌కీపర్ సంజూ శాంసన్‌కు మరోసారి అన్యాయమే జరిగింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ కేరళ ఆటగాడికి చోటు దక్కలేదు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్‌కే అవకాశం ఇచ్చింది. దాంతో చాలా రోజుల తర్వాత టీమిం డియా పిలుపును అందు కున్న సంజూశాంసన్‌కు మరోసారి మొండిచెయ్యే ఎదురైంది.

మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు టీమిండియా వికెట్ కీపర్‌గా తొలి ఆప్షన్ సంజూశాంసన్‌కే దక్కుతుందని, అంతా భావించారు. టాపార్డర్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో రాణించలేదని, సంజూ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ టిమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం టాప్ 5 బ్యాటర్లలో లెఫ్టాండర్ లోటు ఉంటుందని ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించింది. అలాగే టి20 నెంబర్ వన్ బ్యాటర్ అయిన సూర్య కుమార్ యాదవ్ కోసం సంజూ శాంసన్‌పై వేటు వేసింది. ఈ నిర్ణయంపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ కావాలనుకున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టి సంజూను ఆడించాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ముంబై క్రికెటర్ల లాబియింగ్‌తో సంజూ శాంసన్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల కోసం శాంసన్ కెరీర్‌ను నాశనం చేస్తున్నాడని మండిపడుతున్నారు. ఇంత మాత్రానికి అతన్ని జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ అతన్నిజట్టులోకి తీసుకుఇన ఇలానే బెంచ్‌పై కూర్చోబెట్టారని, ఏదో ఒక మ్యాచ్‌లో ఆడించి పక్కన పెట్టారని గుర్తు చేస్తున్నారు. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని మండిపడుతున్నారు. నెంబర్ 4లో సీనియర్ బ్యాటర్‌గా సంజుశాంసన్ సరిపోయేవాడని, వరల్డ్ కప్‌కు కూడా పకోస్తాడని సూచిస్తున్నారు. ఈ మ్యాచ్‌తో ముకేష్‌కుమార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా ఉమ్రాన్ మాలిక్ రీఎంట్రీ ఇచ్చాడు. మూడో పేసర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టులోకి రాగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.



## ఒడిఐ డబ్ల్యుసి 2023 : వారిద్దరిపైనే

## భారత్ ఆధారపడదు

### -శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్

**న్యూఢిల్లీ:** స్వదేశం వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫేవరేట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికిదే చివరి వన్డే ప్రపంచకప్ అనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో వారి నుంచి అత్యుత్తమ ఆటతీరు రావడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో ఉంది. వీరిద్దరే కీలకమవుతారని అంతా భావిస్తున్న తరుణంలో శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్ కప్‌లో ఫేవరేట్ జట్లలో టీమిండియా ముందుంటుంది. కేవలం విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉన్నారని అలా చెప్పడం లేదు. వారు కీలక ఆటగాళ్లని తెలుసు. అయితే భారత్ మాత్రం వీరిద్దరిపైనే ఆధారపడి ఉండదని భావిస్తున్నా. ఆ జట్టులో కీలకమైన ఆటగాళ్ల జాబితా పెద్దదే. అందులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్, యశస్వి జైస్వాల్, గిల్ వంటి స్టార్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ మ్యాచ్ విజేతలే. బ్యాటింగ్ విషయానికొస్తే రోహిత్, విరాట్ మీదనే ఆధారపడదు. వీరిద్దరూ రాణిస్తే మాత్రం భారత్ సునాయాసంగా విజయం సాధిస్తుంది. విఫలమైనప్పటికీ యువకులు ఆదుకోగలరు. ఇక గాయం నుంచి కోలుకుని బుమ్రా వరల్డ్ కప్‌లో ఆడటం అంత సులవేం కాదు. అయితే బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ బౌలర్. నిలకడగా రాణించగల ఆటగాడు. అతడు లేకుండానే భారత్ ఏడాదిపాటు ఆడేసింది. ఈసారి మాత్రం బుమ్రాను బరిలోకి దింపాలని యోచిస్తోంది. గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఫిట్‌నెస్ సాధించడానికి ట్రైన్, టీమ్ ఫిజియో విపరీతంగా కష్టపడాలి. అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధిస్తే వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు భారీగా ప్రయోజనం కలుగుతుంది అని చమిందా వ్యాఖ్యానించాడు.




## మెరిసిన ఇషాన్ కిషన్

### తొలి వన్డేలో టీమిండియాదే విజయం

**బ్రిడ్జిటౌన్:** బ్రిడ్జిటౌన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియానే విజయం సాధించింది. తొలుత వెస్టిండీస్‌ను 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా ఆ తర్వాత 22.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేధించింది. కెన్సింగ్ టన్ ఓవల్ మైదానంలో టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అర్ధసెంచరీతో మెరిశాడు. కిషన్ 46 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 52 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ విఫలమయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ 19 పరుగులుచేశాడు. హార్దిక్‌పాండ్యా 5 పరుగులు చేసి రనౌట్ కాగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క పరుగుకే అవుటయ్యారు. రవీంద్రజడేజా , కెప్టెన్ రోహిత్ శర్మ లాంఛనాన్ని పూర్తి చేశారు. రోహిత్ శర్మ రొటీన్‌కు బిన్నంగా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. రోహిత్ ఇన్నింగ్స్ షాట్‌గా ఫోర్ కొట్టడంతో మ్యాచ్‌పూర్తయింది. విండీస్ బౌలర్లలో గుడాకేశ్ మోతీ 2 వికెట్లు, జేడేన్ సీల్స్1, యానిక్ కరియా 1 వికెట్ తీశారు. ఈ విజయంతో టీమిండియా మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య రెండో వన్డే జులై 29నబ్రిడ్జ్‌టౌన్‌లోనే జరగనుంది.

## స్విగ్గీ షేర్లు బైబ్యాక్

**ముంబై, జులై 27:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చొప్పించడం ద్వారా ఫుడ్ డెలివరీ బిజినెస్‌ను మరింత వృద్ధిలోకి తీసుకురావాలని స్విగ్గీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నిధుల కొరతతో ఇండియన్ స్టార్టప్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో స్విగ్గీ తీసుకుంటున్న నిర్ణయం ఆసక్తిగా మారింది. తన అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా షేర్లు బైబ్యాక్ చేయాలని స్విగ్గీ భావిస్తోంది. ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఇఎస్‌ఒపి) కింది జారీచేసిన షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని చూస్తోంది. వీటి విలువ 50 మిలియన్ డాలర్లు ఉంటుందని తెలుస్తోంది. కంపెనీ ఇలా చేయడం ఇది ఐదోసారి కావడం విశేషం. కంపెనీ లిక్విడేషన్ ప్రాక్టీస్‌లో భాగంగా స్విగ్గీ ఇప్పటి వరకు 4 సార్లు ఇఎస్‌ఒపిలను బై చేసింది. 2018లో స్విగ్గీ తన ఉద్యోగుల నుంచి 4 మిలియన్



డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసింది. 2020లో 9 మిలియన్ డాలర్లు, 2022లో 23 మిలియన్ డాలర్లను ఇఎస్‌ఒపిల తిరిగి కొనుగోలు కోసం ఖర్చుచేసింది. ఇక ఎఐ ప్రణాళిక విషయానికి వస్తే న్యూరల్ సెర్చ్ ద్వారా వినియోగదారులకు మరింత చేరువకావడానికి స్విగ్గీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలతో నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ప్లాట్‌ఫారమ్‌లో సిఫార్సులు చేసేలా మార్పులు చేయనుంది. తద్వారా యూజర్స్ వెతుకుతున్న ఐటమ్స్ పొందడం సులభతరం చేయడమే తమ లక్ష్యమని కంపెనీ సిటిఒ తెలిపారు.

# బియ్యం ఎగుమతుల్లో భారత్ నంబర్ వన్

**న్యూఢిల్లీ, జులై 27:** నాన్ బాస్మతీ బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా కలకలానికి దారితీసింది. అంతర్జాతీయంగా ఆహార ధరలు పెరుగుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిషేధం గురించి తెలిసిన వెంటనే విదేశాల్లో అనేక మంది బియ్యం బస్తాలను భారీ స్థాయిలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కలకలం రేపుతున్నాయి. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు ఇందులో సగానికిపైగా నాన్



బాస్మతీ బియ్యమే. ఇక 2022లో భారత్ 22.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతిచేసింది. భారత్ తర్వాతి స్థానాల్లో వరుసగా థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికాలున్నాయి. గతేడాది థాయ్‌లాండ్ 8.5 మిలియన్ టన్నులు బియ్యం ఎగుమతి చేయగా, వియత్నాం 7.5 మిలియన్ టన్నులు, పాకిస్థాన్ 3.6 మిలియన్ టన్నులు, అమెరికా 2.1 మిలియన్ టన్నుల మేర బియ్యాన్ని ఎగుమతిచేశాయి. మిలిగిన దేశాలన్నీ కలిపి మరో 11.5 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశాయి. గతేడాది భారత్ ఎగుమతుల్లో నాన్ బాస్మతీ తెల్ల బియ్యం వాటా 45శాతం. బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటూ ఆఫ్రికా దేశాలు భారత్ నుంచి అత్యధికంగా బాస్మతీయేతర బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి బాస్మతీ బియ్యాన్ని అధికమొత్తంలో దిగుమతి చేసుకున్నాయి. దేశంలో రైరుతి తీరుతెన్నులతో ఆధారణ పరిస్థితులు నెలకొన్నాయని భారత్ పేర్కొంది. నైరుతి రాకలో ఆలస్యం కారణంగా దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలతో తొలుత ధరలకు రెక్కలొచ్చాయి. ఆ తర్వాత కురుస్తున్న భారీ వర్షాలతో అనేక రాష్ట్రాల్లో వరి పంటకు నష్టం వాటిల్లుతోంది.

## నెట్‌వెబ్ టెక్నాలజీ ఐపిఒ భేష్

**ముంబై, జులై 27:** నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా ఐపిఒ గురువారం స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ సమయంలో దూసుకెళ్లింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. బిఎస్‌ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్లు రూ.942.50 వద్ద లిస్ట్ చేయబడ్డాయి. ఎన్‌ఎస్‌ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్ రూ.947 ధర వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 88.50శాతం ప్రీమియంతో లిస్ట్‌అయ్యాయి. ఐపిఒలో డబ్బు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.442.50 లాభాన్ని పొందారు. విజయవంతంగా లిస్ట్ అయిన ఐపిఒను పరిశీలిస్తే, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఐపిఒ 90.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్



ఇన్వెస్టర్ల కోటా 19.48రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టి ట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 220.69 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒలో నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 83.,21 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోటా 55.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఒ ప్రారంభం నాటి నుంచే గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లకు బలమైన స్పందన లభించింది. లిస్టింగ్ ముందురోజు గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లు రూ.400 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. కంపెనీ ఐపిఒ జులై 17న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. జులై 19న ఐపిఒ ముగిసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారంతో ముగియనున్న జులై సిరీస్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్ కాంట్రాక్టుల గడువు ముగింపు ఇందుకు కారణం. అనుకున్నట్లుగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్‌ను ఆరంభించాయి. దేశీయ సూచీలు అందుకు అనుగుణంగా లాభాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. చివరికి సెన్సెక్స్ 440.38 పాయింట్లు క్షీణించి 66,266.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 118.40 పాయింట్లు క్షీణించి 19,659.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.81.93గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి.



## వరుసగా 11వ యేడాది పార్లేకు అరుదైన ఘనత



**న్యూఢిల్లీ, జులై 27:** దేశీయ ఎఫ్‌ఎంసిజి రంగంలో బిస్కెట్ల తయారీ సంస్థ పార్లే ఇండియా 'అత్యంత ఎక్కువ ఇష్టపడే' ఇన్‌హోమ్ బ్రాండ్‌గా నిలిచిందని ఓ నివేదిక వెల్లడించింది. వరుసగా 11వ యేడాది పార్లే ఈ ఘనతను సాధించడం విశేషం. 2023 యేడాదికి సంబంధించిన నివేదిక ప్రకారం బ్రిటానియా, అమూల్, క్లినిక్ ప్లస్, టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అలాగే నందిని, కోల్‌గేట్, సర్ఫ్‌ఎక్సెల్, ఆవిన్, సన్‌ఫీస్ట్ బ్రాండ్లు దేశవ్యాప్తంగా ఎక్కువమంది ఎంచుకున్న బ్రాండ్ల జాబితాలో ఉన్నాయి. వినియోగదారులు చేసిన వాస్తవ కొనుగోలు, కేలండర్ యేడాదిలో కొనుగోళ్లు చేసిన ఫ్రీక్వెన్సీని బట్టి జాబితాను రూపొందించారు. గత 5 సంవత్సరాలలో ఈ జాబితాలో చేరిన బ్రాండ్‌ల సంఖ్య 16 నుంచి 28కి పెరిగింది. ఫుడ్ అండ్ బేవరేజెస్ విభాగంలో ఎక్కువ బ్రాండ్లు ఉండగా, డైరీ బ్రాండ్‌లు తక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

## అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల పెంపు

**వాషింగ్టన్, జులై 27:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న ఫెడరల్ ఫండ్స్ రేటు 5.50 శాతానికి చేరింది. 2001 నుంచి అంటే గత 22 యేళ్లలో వడ్డీరేటు ఈ స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు 2022 నుంచి అమెరికా ఫెడ్ చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 2022 మార్చి నుంచి ఇప్పటి వరకు రేట్లను 11వ సారి పెంచింది. ఇక ఈ యేడాది వడ్డీరేట్లను మరోసారి కూడా పెంచాల్సి రావొచ్చని ఫెడ్ రిజర్వ్ అధికారులు అంచనా వేస్తున్నారు. కన్ని నెలలుగా ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతుండడం అమెరికా వ్యాపార వర్గాలను, వినియోగదారులను ప్రోత్సహించేలా ఉంది. మరోవైపు ఫెడ్



రిజర్వ్ మాత్రం మరో అంచనాతో ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోందని, అందుకే మరోసారి వడ్డీరేట్ల పెంపు తప్పదని ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

# వాణిజ్యం

## రిలయన్స్ రిటైల్‌లో ఖతార్ పెట్టుబడులు!

**ముంబై, జులై 27:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఖతార్‌కు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ముందుకొచ్చింది. కంపెనీలో చిన్న వాటాను కొనుగోలు చేసేందుకు ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఇప్పటికే చర్చలు జరుపుతోన్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ రిటైల్ ఆదాయం 20శాతం పెరిగి రూ.69,948 కోట్లకు చేరుకున్న విషయం విదితమే. దేశవ్యాప్తంగా 555 స్టోర్లు ప్రారంభించి ఇది రిలయన్స్ సామ్రాజ్యాన్ని పనితీరుతో కాపాడింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ రిటైల్‌లో




ముఖేష్ అంబానీ షేర్ల విక్రయం పెట్టుబడులను ఆకర్షిస్తుందా అనేది ప్రధాన ప్రశ్న. రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ (ఒ2సి) సెగ్మెంట్ పేలవ పనితీరు కనబరుస్తున్న తరుణంలో ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పెట్టుబడిని ఒ2సికి మళ్లించాలని ముఖేష్ అంబానీ యోచిస్తున్నారు. ఇదే క్రమంలో సౌదీ అరామ్‌కో భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. దీనికి తోడు ఇటీవల రిలయన్స్ తన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వ్యాపారాన్ని డీమెర్జ్ చేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో సుమారు ఒక బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టవచ్చని తెలుస్తోంది. దీంతో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు పెరగనుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది కిరాణా, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్‌లో రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ కింద అజియో, జియోమార్ట్ మాత్రమే కాకుండా వివిధ దుస్తుల బ్రాండ్లు, సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్లు కూడా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.